


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**ఎన్ని కాన్పులకైనా ప్రసూతి సెలవులిస్తా**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన సీఎం కానుక

5

# మహిళలే.. మహారాణులు!



- అంతర్జాతీయ మహిళా దినోత్సవాన సీఎం భారీ వరాలు
- సాధికారతే సంకల్పంగా పథకాలు, కార్యక్రమాలు
- మహిళా సంక్షేమం, భద్రతకు సర్కారు పెద్దపీట
- భారీగా రుణాలు, రాయితీలతో ఆర్థిక వెసులుబాటు
- 'శక్తి టీమ్స్'ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- 1.5 లక్షలమందికి ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ
- డ్వాక్రా ఉత్పత్తుల అమ్మకాలతో గిన్నిస్ రికార్డు
- నైపుణ్యం, ఉపాధికి వివిధ సంస్థలతో ఎంవోయూలు
- మహిళల కోసం... రోడ్డెక్కనున్న మహిళా రైడర్లు
- అంగన్‌వాడీలు, ఆశాలకు గ్రాట్యుటీ ప్రకటించిన సర్కారు

2

*అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం, సాధికారత, భద్రత కోసం బృహత్తర కార్యక్రమాలు నిర్వహించింది. మార్కాపురంలో రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో వివిధ సంస్థలతో ప్రభుత్వం ఎంవోయులు కుదుర్చుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు నాయుడు మహిళల కోసం పలు పథకాలు ప్రకటించారు. మహిళా సాధికారతకు ఊతమిచ్చే అనేక కార్యక్రమాలు ప్రారంభించారు.*

సంక్షేమం అందరికీ..

## పనులు మాత్రం క్యాడర్‌కే!



- ఆస్తులు పోయినా, ఊపిరి ఆగినా.. పార్టీ జెండా వదల్లేదు
- నాయకులు మారినా కార్యకర్తలు ఉక్కు సంకల్పం చూపారు
- తెదేపా శ్రేణులను వైసీపీ ప్రభుత్వం వేధించిన విషయం మరువద్దు
- ప్రాణాలకు తెగించిన కార్యకర్తల పోరాటాన్ని విస్మరించలేం
- అభివృద్ధికి పునాదులవుతున్న క్యాడర్ని కాదని వైసీపీకి పనులు చేయాలా?
- సంక్షేమ పథకాలను అందరికీ అందిస్తా..
- పనులు, గౌరవం మాత్రం కార్యకర్తలకే ఇస్తాం
- ధనానికో, కులానికో లొంగితే.. వాళ్ల మనోభావాలు దెబ్బతింటాయి
- మార్కాపురాన్ని జిల్లా చేస్తా.. వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తా
- అభివృద్ధి చేసి చూపిస్తే.. శాశ్వతంగా ఎందుకు గెలవకూడదు?
- కార్యకర్తల సమీక్షా సమావేశంలో జాతీయాధ్యక్షుడు చంద్రబాబు పిలుపు

7



అభివృద్ధిలో భాగం కాకుంటే...

## అలుసైపోతారు!

- నా తపనంతా సంపూర్ణ మహిళా సాధికారత కోసమే..
- ఇప్పుడు దక్కుతున్న గౌరవానికి నాంది గత పాదుపు ఉద్యమమే
- మహిళలను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాలన్నదే నా సంకల్పం
- అందుకు మీ సంపూర్ణ సహకారం అవసరం
- ఊళ్లో కూర్చునే డబ్బు సంపాదించే విధానాలు తీసుకొస్తా
- మహిళా దినోత్సవాన సీఎం చంద్రబాబు భరోసా

6

## ఆర్థిక స్వావలంబనవైపే అడుగులు

- ఎన్డీఏ ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉంది
- ఏడాదిలో లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం
- వ్యాపారాల్లో రాణించేందుకు 24 సంస్థలతో ఒప్పందాలు..
- మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం
- ఆడబిడ్డలకు పెట్టుబడిలో 45శాతం రాయితీలిస్తాం...
- మహిళల గౌరవాన్ని మరింత ఇనుమడింపచేస్తా..
- మహిళలు, బాలికల రక్షణకు 'శక్తి యాప్' తెచ్చాం
- ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం అమలు
- ఇకపై ప్రభుత్వోద్యోగులకు ఎన్ని కాన్పులైనా ప్రసూతి సెలవులు



వివరాలు 3,4,5లో...

- అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- మార్కాపురంలో మహిళలతో ముఖ్యమంత్రి ముఖాముఖి




## బాబే మా బ్రాండ్!

- పక్క రాష్ట్రాలకు బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాలుంటే ఏపీకి చంద్రబాబు ఉన్నారు
- ఆయన పేరే రాష్ట్రానికి అడ్వాంటేజ్
- యువగళం పాదయాత్ర ద్వారా చాలా నేర్చుకున్నా
- విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు ఖాయం
- ఆధునిక ప్రపంచంలో బహుళ భాషలు నేర్చుకోవడం అవసరం
- వైసీపీ హయాంలో చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు
- జగన్ రెడ్డి వైసీపీకి మాత్రమే నాయకుడు, చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష హోదా ఇవ్వలేం
- ఇండియా టుడే కాంక్లేవ్‌లో మంత్రి నారా లోకేష్

9

### సాక్షి కథనం.. సత్యదూరం

8

కుట్టు స్కీమ్..గుట్టుగా స్కామ్- శీర్షికతో మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇవ్వకుండా నిధులు దుర్వినియోగం చేసేందుకు కూటమి ప్రభుత్వం తెరలేపిందంటూ సాక్షి దిన పత్రికలో శనివారం ప్రచురితమైన కథనం పూర్తిగా నిరాధారం, సత్యదూరం. అభూత కల్పనలతో దురుద్దేశపూర్వకంగా ప్రచురించిన కథనం మాత్రమే.

మహిళా పారిశ్రామికవేత్తలు..

## అందరికీ స్ఫూర్తిదాయకంగా ఎదగాలి



- సుస్థిరాభివృద్ధిలో టెక్నాలజీ పాత్ర కీలకం
- అదే సమయంలో సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
- లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను ప్రోత్సహించడంలో అలీప్ పాత్ర ప్రశంసనీయం
- అలీప్ అంతర్జాతీయ సదస్సులో నారా భువనేశ్వరి

10

# మహిళలే.. మహారాణులు!

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన సీఎం భారీ వరాలు

- సాధికారతే సంకల్పంగా పథకాలు, కార్యక్రమాలు
- మహిళా సంక్షేమం, భద్రతకు సర్కారు పెద్దపీట
- భారీగా రుణాలు, రాయితీలతో ఆర్థిక వెసులుబాటు
- 'శక్తి టీమ్స్'ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- 1.5 లక్షలమందికి ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ
- డ్వాక్రా ఉత్పత్తుల అమ్మకాలతో గిన్నిస్ రికార్డు
- నైపుణ్యం, ఉపాధికి వివిధ సంస్థలతో ఎంవోయూలు
- మహిళల కోసం... రోడ్డెక్కనున్న మహిళా రైడర్లు
- అంగన్‌వాడీలు, ఆశాలకు గ్రాట్యుటీ ప్రకటించిన సర్కారు



మార్కాపురం (చైతన్య రథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం, సాధికారత, భద్రత కోసం బృహత్తర కార్యక్రమాలు నిర్వహించింది. మార్కాపురంలో రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో వివిధ సంస్థలతో ప్రభుత్వం ఎంవోయులు కుదుర్చుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సీఎం చంద్రబాబు నాయుడు మహిళల కోసం పలు పథకాలు ప్రకటించారు. మహిళా సాధికారతకు ఊతమిచ్చే అనేక కార్యక్రమాలు ప్రారంభించారు.

1. సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈలో స్వయంఉపాధి, ఆర్థిక వెసులుబాటు కల్పించి లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. మెప్మాలో 30 వేలు, రాపిడోలో 10వేలు, స్వయం ఉపాధి పథకాల్లో 4వేలు, కేంద్ర ప్రాయోజిత అనుబంధ రంగాల్లో 4వేలు, పర్యాటక అనుబంధ రంగాల్లో 4వేలు, తృప్తి హోటల్స్ స్థాపనలో 4వేలు, స్మార్ట్ స్ట్రీట్ వెండార్ జోన్‌లో వేలు, టిడ్కో జీవనాధార కేంద్రాల ఏర్పాటుతో 2వేలమంది మహిళలకు వ్యాపార, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. అందుకు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేస్తూ.. వ్యవసాయాధిరిత, మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్, సర్వీస్ సెక్టార్, వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసినట్టు ప్రకటించింది. ఎంఎస్ఎంఈ రంగంలో 10 వేలమందికి జీవనోపాధి కల్పించేందుకు 2025-26 సంవత్సరానికి యాక్షన్ ప్లాన్‌ను ప్రభుత్వం ఈ సందర్భంగా విడుదల చేసింది.
2. మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా ఏర్పాటు చేసిన 'శక్తి టీమ్స్'ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులను అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి మహిళలు, బాలికలకు రక్షణ కవచంగా 'శక్తి టీమ్స్' బాధ్యతలు నిర్వర్తిస్తాయి.
3. మహిళా దినోత్సవంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేనేత రథాలను ప్రారంభించారు. చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేందుకు చేనేత రథాలు పనిచేస్తాయి. ప్రతి జిల్లాకు ఒక్కో వ్యానును రూ.60 లక్షలు ఖరీదుదో అందిస్తున్నారు. దాని ద్వారా చేనేత ఉత్పత్తుల విక్రయం మరింత సులభమవుతుంది. ఈ సందర్భంగా ఒక్కో చేనేత మహిళకు 36 చీరలు నేసే నూలును సైతం ఉచితంగా పంపిణీ చేశారు.
4. 1.5 లక్షలమంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ, మిషన్లు పంపిణీ చేయనున్నారు.
5. "మహిళల కోసం.. మహిళలకు.. మహిళల చేత" కార్యక్రమంలో భాగంగా ఎన్డీసీ వేదికగా వావ్ జీని యాప్‌ని ఇదివరకే నెలకొల్పారు. ఈ యాప్ ద్వారా రికార్డు స్థాయిలో రూ.5.13కోట్లమేర లక్షకుపైగా డ్వాక్రా ఉత్పత్తులు విక్రయించారు. ఇదొక గిన్నిస్ రికార్డు. అలా సాధించిన గిన్నిస్ రికార్డును సీఎం చంద్రబాబుకు అందచేశారు.
6. 7,471మంది పట్టణ పేద మహిళలకు 645.52 కోట్ల బ్యాంకు రుణాలను పంపిణీ చేశారు. ఒక్కో మహిళకు సుమారు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల దాకా రుణం అందుతుంది.
7. 1.43 లక్షలమంది గ్రామీణ మహిళలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా ఉత్పాదక రుణాల పథకం కింద రూ.1,826.43 కోట్లు, స్త్రీనిధి సంస్థ కింద రూ.1,000 కోట్లు మంజూరుకు సంబంధించి లబ్ధిదారులకు చెక్కులను అందించారు.
8. డ్వాక్రా సంఘాల ఉత్పత్తుల విక్రయాలకు ఫ్లిప్‌కార్ట్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తులపై డ్వాక్రా మహిళలకు వ్యాపార శిక్షణ అందించడంపై క్యాటలిస్టు మేనేజ్‌మెంట్ సర్వీసెస్‌తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది.
9. ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా.. వ్యవసాయాధారిత ఉత్పత్తులకు వ్యాల్యూ చైన్ అందించనుంది. అదేవిధంగా డ్వాక్రా సంఘాలకు సంబంధించిన సేంద్రీయ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు సెంటర్ ఫర్ కలెక్టివ్ డవల్మెంట్‌తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది.
10. చిన్నతరహా హోటల్ వ్యాపారంలో డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించడానికి గాటోస్ కేఫ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా గ్రామీణ మహిళల ఉపాధి కల్పన సాధ్యమవుతుంది.
11. సర్వీస్ ప్రొవైడర్ల జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి హోమ్ ట్రయాంగిల్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీనిద్వారా రాష్ట్రవ్యాప్తంగా 18,515 సర్వీస్ ప్రొవైడర్లకు ప్రయోజనం చేకూరుతుంది. నెలకు రూ.15,000 నుంచి రూ.35,000 నికర ఆదాయం రానుంది. సర్వీస్ ప్రొవైడర్లలో ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, కార్పెంటర్లు, బ్యూటీషియన్లు, గృహోపకరణ మరమ్మతులువంటి వాటిల్లో శిక్షణ కల్పిస్తారు.
12. రాపిడోతో కుదుర్చుకున్న ఒప్పందంతో ఆన్‌బోర్డింగ్ ఛార్జీలు, నెలవారీ చార్జీలను మూడు నెలల పాటు మాఫీ చేస్తుంది. దీని ద్వారా ర్యాపిడోలో ఉన్న మహిళలకు సుమారు రూ.30 వేల వరకు లబ్ధిపొందుతారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం 1,000 ఎలక్ట్రిక్ వాహనాలను మహిళా రైడర్లకు అందించారు. ఇందులో 760 ఈ-బైక్‌లు, 240 ఈ-ఆటోలు ఉన్నాయి.
13. నేచర్ అరకు కాఫీతో ఒప్పందం చేసుకున్నారు. గ్లోబల్ మార్కెట్‌లో అరకు కాఫీ ఉత్పత్తులు పెంచేందుకు, గ్రామీణ ప్రాంతాలకు అరకు కాఫీ విస్తరించేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తారు. తొలి విడతలో 100 అరకు కాఫీ అవుట్‌లెట్లు ఏర్పాటు చేస్తారు. తద్వారా డ్వాక్రా మహిళలకు ఉపాధి లభిస్తుంది.
14. రాష్ట్రంలోని 55,607 మంది అంగన్వాడీ వర్కర్లకు, 48,909 మంది హెల్పర్లకు మేలు చేకూర్చేలా మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి గ్రాట్యూటీ అమలును ప్రకటించారు. దీనిద్వారా ఒక్కో అంగన్వాడీ వర్కర్ రూ.1.79 లక్షల నుంచి రూ.2.32 లక్షల వరకు, హెల్పర్లకు రూ.1.09 లక్షల నుంచి రూ.1.41 లక్షల వరకు లబ్ధికలుగుతుంది. దీని అమలుకు ప్రభుత్వంపై ఏటా రూ.17.73 కోట్ల భారం పడుతుంది.
15. ఆశా వర్కర్లు ఎప్పటినుంచో కోరుతున్న గ్రాట్యూటీని సీఎం ఈ సందర్భంగా అమలు చేశారు. 2024 జూన్ నుంచి ఇప్పటి వరకు రిటైరైన, మరణించిన ఆశా వర్కర్లకు గ్రాట్యూటీ అమలవుతుంది. గతేడాది జూన్‌నుంచి అమలు చేసే గ్రాట్యూటీకిగాను రూ.1.90 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.
16. పీఎం -విశ్వకర్మ పథకం ద్వారా 1000మంది మహిళలకు ప్రభుత్వం రూ.లక్ష వరకు రుణం మంజూరు చేసింది.










చైతన్యరథం

# ఆర్థిక స్వావలంబనవైపే అడుగులు

- ఎన్డీఏ ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉంది
- ఏడాదిలో లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం
- వ్యాపారాల్లో రాణించేందుకు 24 సంస్థలతో ఒప్పందాలు..
- మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం
- ఆడబిడ్డలకు పెట్టుబడిలో 45శాతం రాయితీలిస్తాం...
- మహిళల గౌరవాన్ని మరింత ఇనుమడింపచేస్తా..
- మహిళలు, బాలికల రక్షణకు 'శక్తి యాప్' తెచ్చాం
- ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం అమలు
- ఇకపై ప్రభుత్వోద్యోగులకు ఎన్ని కాన్పులైనా ప్రసూతి సెలవులు
- అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- మార్కాపురంలో మహిళలతో ముఖ్యమంత్రి ముఖాముఖి



మార్కాపురం (చైతన్య రథం): ఏడాదిలో లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామని, పెట్టుబడుల్లో ఆడబిడ్డలకు 45శాతం రాయితీలు కల్పిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని, మహిళల రక్షణ కోసమే 'శక్తి యాప్' తీసుకొచ్చామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో మహిళలు అడిగిన ప్రశ్నలకు సీఎం చంద్రబాబు సమాధానమిచ్చారు. కార్యక్రమానికి అనుసంధానకర్త, వ్యాఖ్యాతగా భార్గవి వ్యవహరించారు.

**యాంకర్: లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయాలన్న మీ విజన్‌ను వివరించండి.**

**సీఎం చంద్రబాబు:** ముందుగా ఆడబిడ్డలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. 25ఏళ్ల క్రితం నేను డ్వాక్రా, మెప్మా వ్యవస్థలకు శ్రీకారం చుట్టాను. రెండూ సవాళ్లను ఎదుర్కొని నిలబడ్డాయి. ఈ ఏడాది డ్వాక్రా, మెప్మా సంఘాలు బ్యాంకులనుంచి రూ.35 వేల కోట్ల రుణాలు తీసుకున్నాయి. ఓఎన్డీసీ ప్లాట్‌ఫాంమీద 4 గిన్నీస్ అవార్డులు వచ్చాయి. 10 రోజుల్లో రూ.5 కోట్ల టర్నోవర్ చేశారు. అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. సరైన ఫ్లాట్‌ఫామ్ చూసుకుని మీరు తయారుచేసే వస్తువులను అమ్మగలిగితే మంచి లాభాలు ఆర్జించవచ్చు. టెక్నాలజీ సాయంతో అద్భుతాలు సృష్టించవచ్చు. ఇక్కడ సెల్ ఫోన్లులేని ఆడబిడ్డలు లేరు.

**యాంకర్: మిమ్మల్ని జీవితంలో ప్రభావితం చేసిన మహిళలు ఎవరు?**

**సీఎం చంద్రబాబు:** మహిళలు స్ఫూర్తి ప్రదాతలు. మొదట్లో నా భార్యకు వ్యాపారం చేయడం తెలీదు. పైగా ఆవిడ ఎన్టీఆర్ కుమార్తె కావడంతో తనకు ఆ అవసరం రాలేదు. నేను 1994లో కుటుంబం కోసం చిన్న బిజినెస్ మొదలుపెట్టాను. రాజకీయాల్లో బిజీ అవుతుండటంతో నా భార్యను వ్యాపారం చూసుకోమంటే తను మొదట్లో తిరస్కరించింది. తర్వాత ఒప్పుకుంది. సాధారణ మహిళ హెరిటేజ్ వ్యవహారాలు చూసుకుంటూ మరోవైపు లోకేష్‌ను చదివించింది. అక్కడితో ఆగలేదు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఆమె అంతగా ఎదుగుతుందని నేను ఊహించలేదు. నా అవసరాలకు డబ్బు ఇచ్చే స్థాయికి ఎదిగిన నా భార్య భువనేశ్వరిని ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

**యాంకర్: మీ తల్లిగారి విషయంలో మిమ్మల్ని బాగా ప్రభావితం చేసిన సంఘటన ఈ సందర్భంగా పంచుకోగలరా?**

**సీఎం చంద్రబాబు:** మాది వ్యవసాయ కుటుంబం. మా తల్లి కుటుంబం కోసం ఎంతో కష్టపడింది. చంద్రగిరిలో చదువుకోసం నేను 6 కిలోమీటర్లు నడిచి వెళ్లేవాణ్ణి. తెల్లవారుజామునే లేచి వంట చేసేది. ఉదయం ఆరున్నరకల్లా మాకు క్యారేజీ కట్టేసేది. బయట పొయ్యిమీద వంట చేయడంతో ఆ పొగకు తల్లి ఇబ్బంది పడటం, ఆమెకంట కన్నీళ్లు రావడం నాకు ఇంకా గుర్తే. నా తల్లిపడిన కష్టం ఏ తల్లీ పడకూడదని దీపం పథకం తెచ్చాను. ఉచితంగా వంట గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. దేశంలో ఎవరికీ ఈ ఆలోచన రాలేదు. దీపం -2 కింద మళ్లీ మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాను.

**సుమతి, బసవన్నపాలెం: ఉమ్మడి రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన ఆడపిల్లలు కూడా చదువుకోవాలని సైకిళ్లు ఇచ్చారు. మీ ఆశయం నెరవేరిందని అనుకుంటున్నారా?**

**సీఎం చంద్రబాబు:** ఆడబిడ్డలంటే బలహీనులనే అభిప్రాయం మన సమాజంలో ఉంది. అంతెందుకు పొలంలో కూలి పనులకు వెళ్లినప్పుడు ఆడవారికంటే మగవాళ్లకే ఎక్కువ డబ్బులిస్తారు. ఒకప్పుడు ఆడవాళ్లు సైకిల్ తొక్కలేరని ఇచ్చేవారు కూడా కాదు. మహిళలు తమ శక్తి చూపించాలని, చదువు కొనసాగించాలని 8, 9, 10 చదివే ఆడపిల్లలకు ఉచితంగా సైకిళ్లు ఇచ్చాం. దానివల్ల వారు చదువుకున్నారు. ఎవరైనా సరే ఆడబిడ్డలను తక్కువ అంచనావేసి.. వారి జోలికొస్తే అదే వారికి చివరి రోజవుతుంది.

**మెహరున్నీసా, పొదిలి: డ్వాక్రా స్థాపన వెనక లక్ష్యమేంటి? లక్షల గ్రూపులు అవుతాయని ఆనాడే ఎలా ఊహించారు?**

**సీఎం చంద్రబాబు:** డ్వాక్రా ఏర్పాటుతో మహిళల జీవితంలో వెలుగులు తీసుకొచ్చినందుకు, వారి ఆర్థిక ప్రగతికి బాటలు వేసినందుకు నాకు సంతోషంగా ఉంది. సమాజంలో 50శాతం ఉండే పురుషులు మాత్రమే పనిచేస్తే అభివృద్ధి అసాధ్యం. అలాగే వారు సంపాదించి మీరు ఇంట్లో కూర్చుంటే చులకనగా చూస్తారు. సమాజం పైకిరావాలన్న, మహిళల గౌరవం పెరగాలన్నా ఒక వేదిక ఉండాలనిపించింది. అదే డ్వాక్రా. అప్పట్లో కొందరు మహిళలు తన భర్త కొడుతున్నాడు, అత్తమామలు వేధిస్తున్నారని నా దగ్గర బాధపడేవారు. వారిని ఎలా డీల్ చేయాలో నేను చిట్కాలు చెబుతూ ఉండేవాణ్ణి. నేడు డ్వాక్రా మహిళల ఆదాయంపైనే కుటుంబం ఆధారపడే పరిస్థితి వచ్చింది. మహిళలను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్తా. గత ఐదేళ్లూ ఏం జరిగింది? మిమ్మల్ని బలవంతంగా బస్సుల్లో సభలకు తరలించారు. మధ్యలో వెళ్లిపోకుండా చుట్టూ గుంతలు తవ్వారు. ఇంత స్వేచ్ఛగా మీరు గడిచిన ఐదేళ్లలో మాట్లాడారా చెప్పండి. మీ శక్తిమేరకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పిస్తానని హామీ ఇస్తున్నాను.

**మీనమ్మ, సంతనూతలపాడు: మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ అంటున్నారు. గ్రామీణ ప్రజలకు వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల ఆదాయం ఎలా వస్తుంది? అవకాశాలు ఎలా వస్తాయి?**

**సీఎం చంద్రబాబు:** ప్రపంచంలో పనివేళల్లో మార్పులొచ్చాయి. ఏ పని కావాలన్నా రోజుకింత, గంటకింత అన్నట్టుగా ఉంది. కరోనా తర్వాత ఇంటినుంచి పనిచేయడం అలవాటయింది. గ్రామాలనుంచే పనిచేసే విధానానికి కంపెనీలు శ్రీకారం చుట్టారు. ఇళ్లలో ఉండే మహిళలు ఖాళీ సమయాల్లో పనిచేయడం ద్వారా డబ్బులు సంపాదించుకునే అవకాశం కల్పించడం కోసం వర్క్ ఫ్రమ్ హోమ్‌కు శ్రీకారం చుట్టాం. గ్రామాల్లో కూడా వర్క్ స్టేషన్లు పెడతాం. అక్కడ కూడా పనిచేసుకోవచ్చు. నెలలో ఒక పది రోజులు దగ్గరలోని

- (మిగతా వివరాలు 4లో)





# ఆర్థిక స్వావలంబనవైపే అడుగులు

(3వ పేజీ తరువాయి)



పట్టణాలకు వెళ్లి ఉపాధి శిక్షణ పొందేలా ఏర్పాట్లు చేస్తాం. కంపెనీలు తీసుకొచ్చే బాధ్యత నాది. ఫిజికల్‌గా వెళ్లి పనిచేయాలంటే ఖర్చవుతుంది. అదే మన ఊరిలో పనిచేస్తే ఖర్చు తగ్గుతుంది. వర్క్ ఫ్రమ్ హోంవల్ల తల్లిదండ్రులను చూసుకుంటూ వ్యవసాయం కూడా చేసుకోవచ్చు.

**యాంకర్: ఎక్కువమంది పిల్లలను కనమని మీరు ఈమధ్య పిలుపునిస్తున్నారు. ఈ మెసేజ్ వెనుక కారణమేంటి?**

సీఎం చంద్రబాబు: జనాభా తగ్గుదల ఆందోళన కలిగించే అంశం. ఐటీలో పనిచేసే భార్యాభర్తలు... నో కిడ్స్, ఓన్లీ ఎంజాయ్ అంటున్నారు. చైనాలో జనాభా తగ్గిపోతోంది. జపాన్‌లోనూ అదే పరిస్థితి. యూరప్‌లోనూ తగ్గుతున్నారు. అక్కడ వృద్ధులు ఎక్కువయ్యారు. వారి సంపాదన అనుభవించేందుకు కనీసం వారసులు కూడా లేరు. మన దేశంలో ప్రస్తుతానికి జనాభా బాగానే ఉన్నప్పటికీ 20 ఏళ్ల తర్వాత ఇంకా తగ్గుతుంది. నార్త్‌లో జనాభా బాగుంది. మన సౌత్‌లో ఒక్కరినే కని సరిపెడుతున్నారు. ఒక్కరినే కనమని ఒకప్పుడు నేనూ పిలుపునిచ్చాను. కానీ నేడు ఇద్దరు, ముగ్గురిని కనమంటున్నాను. దేశ, సమాజ మనుగడ కోసమే ఇలా చెప్తున్నాను. ఒకప్పుడు ఇద్దరు పిల్లలకంటే ఎక్కువ ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అర్హత లేదని చట్టం చేశాం. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే తక్కువ ఉంటే పోటీకి అనర్హులు అని చట్టం తేవాలి. అందుకే తల్లికి వందనం తెచ్చాం. ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇస్తాము. ఇప్పటివరకూ ప్రభుత్వ ఉద్యోగులకు ఇద్దరి వరకే ప్రసూతి సెలవులు ఉండేవి. ఇకపై ఐదారుమందిని కన్నా కూడా ఆరునెలలు ప్రసూతి సెలవులు, ఇతర ప్రయోజనాలు ఇస్తాము. మహిళలు లేకపోతే సృష్టి లేదు. మిమ్మల్ని కోరేది ఒకటే. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రదేశంగా తయారవుతుంది. ప్రతి ఏడాది తలసరి ఆదాయం కూడా పెరుగుతుంది. నేనేమీ ఆకాశంలో అరుంధతి నక్షత్రం చూపించండం లేదు. జరిగేపనులే చెప్తున్నాను.

**పరిమళ సుహాసిని, నాగులుప్పలపాడు: ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తను ఎలా తయారు చేస్తారు?**

సీఎం చంద్రబాబు: సంకల్పముంటే ఏదైనా సాధ్యమే. ఏ వ్యక్తీ పుట్టుకతోనే గొప్పవాడు కాలేదు. నేను చదువుకునే రోజుల్లో ఎమ్మెల్యేని కావాలనుకున్నాను. కష్టపడ్డాను. రెండేళ్లలో మంత్రినయ్యాను. ఎన్టీఆర్‌ని కలవడం నా జీవితంలో మలుపు. ఆయన కుమార్తెతో పెళ్లి జరిగింది. రతన్ టాటా అంచెలంచెలుగా ఎదిగి తన కంపెనీని ఏస్థాయికి తీసుకెళ్లారో మనం చూశాం. రెడ్డీస్ ల్యాబ్ అంజిరెడ్డి, అపోలో ప్రతాప్‌రెడ్డి ఇలా ఎందరో స్ఫూర్తి ప్రదాతలు ఉన్నారు. రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్స్ తెస్తున్నాం. ఏఐని ప్రోత్సహిస్తున్నాం. పెట్టుబడుల్లో మహిళలకు 45 శాతం రాయితీలిస్తాం. ఇంట్లో కూర్చునే డిగ్రీలు చేసే అవకాశం కల్పిస్తాం. పెళ్లి తర్వాత కూడా నాలుగైదు డిగ్రీలు చేసిన ఆడపిల్లలను చూశాను. వాట్సాప్ గవర్నెన్స్ తెచ్చాను. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటినుంచే ప్రభుత్వ సేవలు పొందే వెసులుబాటు కల్పించాము.

**పూర్ణిమ, ఒంగోలు: టెక్నాలజీ గురించి మీరు చెబుతూ ఉంటారు. మహిళలు డబ్బు సంపాదించడంలో టెక్నాలజీ ఎలా ఉపయోగపడుతుంది?**

సీఎం చంద్రబాబు: ఒకప్పుడు నేను సెల్ ఫోన్ అంటే అందరూ నన్ను ఎగతాళి చేశారు. నేడు సెల్ ఫోన్ లేనివారు ఎక్కడా కనిపించరు. సెల్‌ఫోన్ నిత్యావసర వస్తువయ్యింది. అయితే ఫోన్‌ను సద్వినియోగం చేసుకోవాలి. యూట్యూబ్‌లు చూస్తే చెడు అలవాట్లు వస్తాయి. నాలెడ్జ్ ఎకానమీలో టెక్నాలజీ భాగమైంది. ఒకప్పుడు వ్యవసాయంలో తెగుళ్లు వస్తే పురుగులమందు కొట్టేవాళ్లం. కానీ నేడు డ్రోన్ ద్వారా ఎక్కడ తెగులుంటే అక్కడే మందు కొడుతున్నాం. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రంలో వరి, గోధుమలు పండించేవారు. ఎరువులు ఎక్కువ వేసి పండించడంతో అక్కడి ప్రజలు క్యాన్సర్ బారిన పడ్డారు. పంజాబ్‌నుంచి క్యాన్సర్ రోగులతో ప్రతి రోజు ఒక రైలు ఢిల్లీకి వస్తుందంటే పరిస్థితి ఎంత ప్రమాదంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అందుకే మనం తినే తిండిపై శ్రద్ధ పెట్టాలి.

**యాంకర్: మీ సతీమణి భువనేశ్వరి హెరిటేజ్, ఎన్టీఆర్ ట్రస్ట్ వ్యవహారాలు చూస్తున్నారు. ఆవిడకు మీరు ఎన్ని మార్కులు వేస్తారు?**

సీఎం చంద్రబాబు: భువనేశ్వరిని చూస్తే నాకు గర్వంగా అనిపిస్తుంది. హెరిటేజ్ ద్వారా ఎందరికో ఉద్యోగ, ఉపాధి కల్పిస్తున్నారు. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఆవిడ దగ్గర సేవలు పొందే వారే మార్కులు వేస్తారు.

**సుజాత, పెదారకట్ల: నేను 50 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాను. మా పశ్చిమ ప్రకాశంలో తాగు, సాగు నీటి కోసం ఎంతో కష్టపడుతున్నాం. పశువులకు కూడా నీరు అందించలేకపోతున్నాం. వెలిగొండ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుంది?**

సీఎం చంద్రబాబు: వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేశానని, జాతికి అంకితం చేశానని గత ముఖ్యమంత్రి చెప్పాడు కదమ్మా. 1996లో వెలిగొండ ప్రాజెక్టుకు ఫౌండేషన్ నేనే వేశా. వాళ్లలా డ్రామాల నీళ్లు కాదు... ప్రాజెక్టు పూర్తిచేసి అత్యంత వెనుకబడిన ఈ ప్రాంతానికి నీరు అందిస్తాను.

నీరు ఒక భద్రత. గోదావరిలో మిగులు జలాలు సముద్రంలోకి పోతున్నాయి. పోలవరం–బనకచర్ల అనుసంధానంతో రాష్ట్రంలో కరువు లేకుండా చేస్తాను. గోదావరి నీరు వెలిగొండ ద్వారా మీకు ఇస్తాను. కృష్ణా నీరు కూడా అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాను. ప్రాజెక్టు కోసం భూములు పోగొట్టుకున్న వారినీ ఆదుకుంటాను. ప్రజలను మభ్య పెట్టడం, మోసం చేయడం కరెక్ట్ కాదు. అలాగే, ఏది వాస్తవం, ఏది అవాస్తవమో ప్రజలు కూడా అర్థం చేసుకోవాలి.

**యశస్వి, ఎంబీఏ విద్యార్థిని: గతంలో టీవీల్లో బూతులు వినబడేవి. మీరు ముఖ్యమంత్రి అయ్యాక బూతులు, తిట్లు తగ్గాయి. మహిళల రక్షణకు మీరు ఎలాంటి భరోసా ఇస్తారు సార్?**

సీఎం చంద్రబాబు: ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక బూతులు కంట్రోల్ చేశాము. టీవీల్లో, అసెంబ్లీల్లో, సోషల్ మీడియాలో బూతులు లేవు. ఎవరైనా బూతులు మాట్లాడితే చట్టపరంగా చర్యలు తప్పవు. సమాజంలో సభ్యత ఉండాలి. మన పిల్లలకు సంస్కారం నేర్పించాలి. బూతులు తిట్టుకుంటే భావితరాలు నాశనమవుతాయి. గత ఐదేళ్లలో గంజాయి రాష్ట్రంలో ఒక పంట అయిపోయింది. ఎక్కడికక్కడ గంజాయి తయారుచేసి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసేవారు. గంజాయి, డ్రగ్స్‌కి ఎందరో బానిసలయ్యారు. ఈగల్ వ్యవస్థ ద్వారా గంజాయిని అరికట్టగలుగుతున్నాం. డ్రోన్‌ల ద్వారా గంజాయి పండించే ప్రాంతాలను గుర్తించి కట్టడి చేస్తున్నాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరిరోజు. ఆడబిడ్డల రక్షణ కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శక్తి యాప్ తీసుకొచ్చాం. మీరు ఒక్క మెసేజ్ ఇస్తే 7 నిమిషాల్లో పోలీసులు వస్తారు.

**సరళి, మెడికో: ముఖ్యమంత్రిగా మీకు ఎన్నో ఒత్తిళ్లు ఉంటాయి. కానీ మీ ముఖం ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటుంది. మీ ఆరోగ్య రహస్యం ఏంటి సార్?**

సీఎం చంద్రబాబు: నేను నిద్రలేచినప్పటి నుంచి పడుకునే వరకూ పనిచేస్తాను. యువతకంటే ఎక్కువ దూరదృష్టితో ఆలోచిస్తాను. నేను చేసే పనులతో తెలుగుజాతి బాగుపడాలని తపిస్తాను. మంచి పేరు తెచ్చుకోవాలన్నది నా స్వార్థం. మన ఆలోచనలు సరిగా ఉంటే ఆరోగ్యం సరిగా ఉంటుంది. తప్పుడు ఆలోచనలుంటే తప్పుడు పనులు చేస్తారు. దీనివల్ల టెన్షన్ వస్తుంది. నేను పడుకున్న రెండు నిమిషాల్లో నిద్రపోతాను. అలారం మోగేదాకా నిద్రలేవను. నన్ను అరెస్ట్ చేసినప్పుడు 53 రోజులూ 70 దేశాల్లో తెలుగువారు శాంతియుతంగా నిరసన తెలిపారు. వారు చూపిన అభిమానాన్ని నా జీవితంలో మర్చిపోలేను. ఇక ఆరోగ్యం విషయానికి వస్తే నాలుకను కంట్రోల్ చేసుకోకపోతే రోజూ ఆస్పత్రికి వెళ్లాల్సిందే. మందులకు అలవాటైతే బాడీలో తేడాలు వస్తాయి. శరీరానికి కావాల్సింత మాత్రమే తినాలి. స్వీట్స్ తింటే బాగుంటుంది. కానీ షుగర్ వస్తుంది. మన ఆరోగ్యం మన చేతిలోనే ఉంటుంది. క్రమం తప్పుకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. సమయానికి భోజనం చేయడం కూడా మన ఆరోగ్యాన్ని కాపాడుతుంది. నిద్ర, తిండి, ఆలోచన, పని ఇవి ముఖ్యం. రోజూ నడక అలవాటు చేసుకోవాలి. నేను ఒక రింగ్ పెట్టుకుంటాను. నా బాడీ ఎలా ఉంది, ఎలా నిద్ర పట్టింది, ఎనర్జీ ఉందా లేదా అన్నీ చెబుతుంది. నేను మంచినీళ్లు తాగుతుంటే కొందరు ఎగతాళి చేస్తారు. నా ఆరోగ్యం బాగోక ఇంట్లో రెండు రోజులు పడుకుంటే

- (మిగతా వివరాలు 5లో)








చైతన్యరథం

# ఆర్థిక స్వావలంబనవైపే అడుగులు

(4వ పేజీ తరువాయి)






ఈ రాష్ట్రానికే నష్టం. నాకు ఆరోగ్యం సరిగాలేక సెలవులు తీసుకోవడం ఇంతవరకూ ఎవరూ చూసుండరు. మన తలసరి ఆదాయం రూ.2 లక్షల 68 వేలు. దీన్ని 58 లక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. ప్రతి ఏడాది ప్రజల ఆదాయం 15 శాతం పెరిగితే అది సాధ్యమే. సంపద, ఆరోగ్యం, ఆనందం మన సిద్ధాంతాలు. నిజం చెప్పాలంటే మీతో మాట్లాడాక నా ఎనర్జీ డబులైంది.

**రిషిత, బిఎస్సీ విద్యార్థిని: మార్కాపురంలో పీజీ సెంటర్ ఏర్పాటు చేయండి. డిగ్రీ అయ్యాక పెద్ద చదువులకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇక్కడే పెడితే మా తల్లిదండ్రులకు కూడా ధైర్యంగా ఉంటుంది. అలాగే మార్కాపురాన్ని జిల్లా చేయండి.**

**సీఎం చంద్రబాబు:** తల్లీ... నీకు ఓటు హక్కు లేకపోయినా డిమాండ్ చేస్తున్నావు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే మార్కాపురాన్ని జిల్లా చేస్తాను. పీజీ సెంటర్ కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాను.

**శైలజ, మెప్మా సభ్యురాలు: మాకు రూ.8 వేలు జీతం వస్తుంది. 25 గ్రూపులకు ప్రతినిధులుగా పనిచేస్తున్నాం. మాకు వేతనాలు పెంపు, ఉద్యోగ భద్రత కల్పించాలి. పశ్చిమ ప్రకాశం జిల్లాను ఆదుకోవాలి.**

**సీఎం చంద్రబాబు:** గత పాలకులు వెళ్తూ వెళ్తూ రూ.10 లక్షల కోట్లు అప్పు అప్పగించి వెళ్లారు. ఆ అప్పు, వడ్డీ రెండూకట్టాలి. ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి. ఇన్ని ఇబ్బందులున్నా, మీ అందరికీ న్యాయం చేస్తాను.

**హెల్త్ ప్రొవైడర్: గత ప్రభుత్వంలో మాకు జీతాలు సరిగా వేయలేదు. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా మేము ఎంపికయ్యాము. మమ్మల్ని ఆదుకోండి సార్.**

**సీఎం చంద్రబాబు:** నేను అందరి సమస్యలు పరిష్కరిస్తాను. కొంచెం టైమ్ పడుతుంది. యువత ఆలోచన చేయాలి. రాష్ట్రంపై అప్పుల భారం ఉంది. సంపద పెంచాలి. అవతలివాళ్లలా నేను అబద్ధాలు చెబుతూ బుకాయించడం లేదు. తప్పుకుండా అందరికీ న్యాయం చేస్తాను.

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో నిష్టాతులైన, సేవలు అందిస్తున్న మహిళలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు సన్మానించారు.





## ఎన్ని కాన్పులకైనా ప్రసూతి సెలవులిస్తా

### అంతర్జాతీయ మహిళా దినోత్సవాన సీఎం కానుక

మార్కాపురం (చైతన్య రథం): జనాభా సమతుల్యత గురించి ముఖ్యమంత్రి కొంతకాలంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రానున్న రోజుల్లో దేశం వృద్ధాప్య సమస్యను ఎదుర్కోకుండా ఉండాలంటే... యువశక్తితో భారత్ ముందుకు వెళ్లాలంటే కుటుంబ నియంత్రణకు దూరంగా ఉండాలని సీఎం చెపుతున్నారు. ఎక్కువమంది పిల్లలను కనండి అని ఆయన అనేక సందర్భాల్లో ప్రజలకు పిలుపునిచ్చారు. పిల్లల్ని కనకపోవడంవల్ల, మితిమీరిన జనాభా నియంత్రణవల్ల పాశ్చాత్య దేశాల్లో ఎదురుతున్న సమస్యలను ఆయన పదేపదే గుర్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలుంటే స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి అనర్హులు అనే నిబంధనను తొలగించారు. ఈమేరకు చట్టంలో మార్పులు చేశారు. పిల్లల్ని కనిపెంచే విధానాలను ప్రోత్సహించాలని ఈరోజు మరో కీలక నిర్ణయం ప్రకటించారు. సాధారణంగా ప్రతి మహిళా ప్రభుత్వోద్యోగినికి రెండు కాన్పులకు ప్రభుత్వం ప్రసూతి సెలవులు ఇస్తుంది. ఆరు నెలల చొప్పున జీతంతో కూడిన సెలవులు వారికి ఉంటాయి. అయితే ఎక్కువమంది పిల్లల్ని కనండి అని చెపుతున్న ముఖ్యమంత్రి.... దాన్ని ప్రోత్సహించేందుకు ఇకపై ఎంతమంది పిల్లల్ని కన్నా.. అన్ని కాన్పులకూ ప్రసూతి సెలవులు ఇస్తామని ప్రకటించారు. ఇది అమల్లోకి వస్తే.... ఎన్ని కాన్పులు జరిగినా అన్నింటికీ ఆ ఉద్యోగినికి ప్రసూతి సెలవులు లభిస్తాయి. ఉమెన్స్ డే రోజు సీఎం వారికి ఉపయోగకరమైన నిర్ణయాన్ని వారి కోరిక మేరకు ప్రకటించారు.



## అభివృద్ధిలో భాగం కాకుంటే...

# అలుసైపోతారు!

- నా తపనంతా సంపూర్ణ మహిళా సాధికారత కోసమే..
- ఇప్పుడు దక్కుతున్న గౌరవానికి నాంది గత పొదుపు ఉద్యమమే
- మహిళలను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాలన్నదే నా సంకల్పం
- అందుకు మీ సంపూర్ణ సహకారం అవసరం
- ఊళ్లో కూర్చునే డబ్బు సంపాదించే విధానాలు తీసుకొస్తా
- మహిళా దినోత్సవాన ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా





ప్రకాశం (చైతన్య రథం): 'ఆడబిడ్డలు అభివృద్ధిలో భాగస్వామ్యం కాకుంటే చులకనగా చూసే ప్రమాదముంటుంది. అందుకే ఆర్థికంగా సమాజంలో పైకి తెచ్చేందుకు, ఆడబిడ్డల గౌరవాన్ని ఇనుమడింప చేసేందుకు డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మహిళా సాధికారత సాధనను పొదుపు ఉద్యమంతో ప్రారంభించాననని గుర్తు చేశారు. గతంలో ఎన్నో సమావేశాలు నిర్వహించి మహిళలతో మాట్లాడేవాడినని గుర్తు చేసుకున్నారు. ఆనాడు మొదలుపెట్టిన పొదుపు ఉద్యమం ఎన్నో ఫలితాలిచ్చిందని, మహిళలు తమ పిల్లలను చదివించుకుంటున్నారని, చిన్న వ్యాపారాలు పెట్టుకుంటున్నారని అన్నారు. అలా సమాజంలో మహిళల గౌరవం పెరిగిందన్నారు. ఇళ్లలో మహిళలను గౌరవిస్తున్నారంటే ఆనాడు తాను ఆలోచించిన విధానమే కారణమన్నారు. మహిళలను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్తానని భరోసానిస్తూ.. మహిళలు తమ ఊళ్లలోనే కూర్చుని డబ్బులు సంపాదించే విధానానికి శ్రీకారం చుడతానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

డ్వాక్రా సంఘాలు, మెప్మా సంఘాల వారికి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేలా కృషి చేస్తానన్నారు. అందుకు మహిళలు సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఆడబిడ్డల కష్టం తీర్చేందుకు దీపం పథకం తెచ్చామన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తులుగా తయారు చేస్తామన్నారు. తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి 15000 ఇస్తామన్నారు. ఐదుగురు పిల్లలున్నా.. 60వేలు ఇస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వోద్యోగులకు కూడా ఎన్నిసార్లు అయినా మెటర్నిటీ సెలవులు పెట్టుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని హామీ ఇచ్చారు. పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత తనదని హామీనిస్తూ.. వైసీపీ హయాంలో అభివృద్ధి కుంటుపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

### ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్దార్

'నా కుటుంబంతోపాటు వ్యాపారంలో భువనేశ్వరి పాత్ర కీలకం. హెరిటేజ్ సంస్థని భువనేశ్వరి డెవలప్ చేశారు. నా తల్లి పడిన ఇబ్బందులు మహిళలు పడకూడదనే దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశా. ఆడబిడ్డల భద్రత కోసం ప్రత్యేకంగా యాప్ తీసుకువచ్చాం. ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్దార్. అదే మీకు చివరి రోజు అవుతుంది. గంజాయి, డ్రగ్స్ మత్తులో ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టం. గత ఐదేళ్లు మహిళలు స్వేచ్ఛగా మాట్లాడిన పరిస్థితి లేదు. మహిళలను బలవంతంగా మీటింగ్‌కు తీసుకువచ్చి బయటకు వెళ్ళకుండా చుట్టూ గుంతలు తీసిన దృశ్యాలు చూశాం. మహిళలు ఇంటినుంచి పని చేసేందుకు గ్రామాల్లో వర్క్ స్టేషన్లు పెడతాం. కంపెనీలు తీసుకువచ్చే బాధ్యత నాది... పని చేసే విధానం మీది' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### అప్పుడు వద్దన్నాను.. ఇప్పుడు కనండి..

చైనా, జపాన్‌లో జనం సంఖ్య తగ్గిపోతోందని.. సంపాదించింది అనుభవించడానికి కూడా వారసులు లేకుండా పోతున్నారన్నారని వివరించారు. గతంలో ఒక్కరినే కనమని చెప్పానని.. ఇప్పుడు వీలైనంత ఎక్కువ మందిని కనమని చెబుతున్నానని అన్నారు. గతంలో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అవకాశం లేకుండా చట్టం చేశామని.. ఇప్పుడు ఇద్దరికంటే తక్కువ ఉంటే పోటీ చేసే అవకాశం లేకుండా చట్టం తీసుకురావాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. విజన్ 2020 ఇచ్చి హైదరాబాద్ డెవలప్ చేశామని గుర్తు చేస్తూ.. 2047కు ప్రపంచంలో అగ్ర దేశంగా భారతదేశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెడుతున్నామని చెప్పారు. ప్రతి ఇంట్లో ఒక ఎంట్రప్రెన్యూర్ ఉండాలన్నారు. మహిళల కోసం 45శాతం పెట్టుబడి రాయితీ ఇస్తున్నామని చెప్పారు. ప్రజల కోసం వాట్సాప్ గవర్నెన్స్ తీసుకువచ్చామని చెబుతూ.. ఏ ప్రభుత్వ సేవనైనా వాట్సాప్ గవర్నెన్స్‌లో పొందవచ్చన్నారు. వాట్సాప్ ద్వారా 200 సర్వీసులు ఆన్‌లైన్‌లో పెట్టామని... రాబోయే రోజుల్లో వెయ్యి సర్వీసులకు విస్తరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా మార్కాపురంలో 14,705 స్వయం సహాయక సంఘాలకు రూ.1,826.43 కోట్ల రుణాలను సీఎం పంపిణీ చేశారు. స్త్రీనిధి రుణాలు పంపిణీ కోసం వెయ్యి కోట్ల చెక్కు అందజేశారు. ఆపై 100మంది మహిళల విజయ గాథ పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. మహిళలకు ఎలక్ట్రిక్ ఆటోలు పంపిణీ చేశారు. మహిళల కోసం పోలీస్ శాఖ రూపొందించిన శక్తి యాప్‌ను ప్రారంభించారు. చేనేత రథం, ఈ–వ్యాపారి పోర్టల్ డెలివరీని మొదలుపెట్టారు. మార్కాపురంలో మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పరిశీలించారు.















# సంక్షేమం అందరికీ..

# పనులు మాత్రం క్యాడర్‌కే!

మార్కాపురం (చైతన్య రథం): ఆస్తులుపోయినా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ జెండాను 43ఏళ్లుగా భుజాన మోస్తున్నారని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. నాయకులు మారినా కార్యకర్తలు ఉక్కు సంకల్పంతో పార్టీతోనే ఉన్నారని అభినందించారు. ఇబ్బందిపెడితే చెల్లాచెదురవుతామని మొన్నటి ఎన్నికల్లో ప్రత్యర్థులు చాలా ప్రయత్నాలు చేశారని, అయినా ధైర్యంగా నిలబడి చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా 57శాతం ఓట్లతో 93శాతం స్ట్రైక్ రేట్‌తో పార్టీని అధికారంలోకి తెచ్చారని ప్రశంసించారు. పార్టీ విజయం వెనక కార్యకర్తల కష్టం ఉందన్నారు. మార్కాపురంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం చంద్రబాబు, అనంతరం నియోజకవర్గ కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.

## వెలుగొండను పూర్తి చేస్తా... మార్కాపురాన్ని జిల్లా చేస్తా

మార్కాపురం నియోజకర్గం టీడీపీకి ఏకపక్షంగా గెలిచే నియోజకవర్గం కాదు. ఒకసారి గెలుస్తున్నాం. మరోసారి ఓడిపోతున్నాం. అలాకాకుండా ప్రతిసారీ గెలుచుకునేలా నియోజకవర్గాన్ని మలచుకునే అవకాశం మీ చేతుల్లో, ఎమ్మెల్యే చేతుల్లోనే ఉంది. మార్కాపురాన్ని జిల్లా చేస్తా. వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తా. ఆ అవకాశం నాకు భగవంతుడు కల్పించాడు. పోలవరం నుంచి నీళ్లు బనకచర్లకు తీసుకొస్తాం. కృష్ణా నీళ్లు, గోదావరి నీళ్లు తీసుకునే అవకాశం ఒక్క వెలుగొండకే ఉంది. ఇన్ని మంచిపనులు చేసినప్పుడు మార్కాపురంలో శాశ్వతంగా ఎందుకు గెలవకూడదు? ఎందుకు గెలవలేం' అని పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి రాజకీయాల్లోకి రావాలి

'పర్యటనలకు వెళ్లిన సమయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశమవ్వాలని నిర్ణయించుకున్నాను. మొన్న జీడీ నెల్లూరులో ఇప్పుడు మీతో సమావేశయ్యాను. అందరికీ పార్టీనే సుప్రీం. పార్టీ చేసిన నిర్ణయాన్ని రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి నాయకత్వం వరకు పాటించాలి. గతంలో ఎన్నోపార్టీలు వచ్చాయి, కనుమరుగయ్యాయి. కానీ 43 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని టీడీపీ నిలబడింది. ఇలాంటి గౌరవం ఏ పార్టీకీ దక్కదు. కేంద్రంలో మూడుసార్లు ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించాం. ఒక ప్రాంతీయ పార్టీకి అధినేతగా ఉండి ఎన్టీఆర్ దేశ రాజకీయాలను శాసించారు. రాజకీయాల్లోకి తిట్టుకోవడానికి, దూషించుకోవడానికి రాకూడదు.



- ఆస్తులు పోయినా, ఊపిరి ఆగినా.. పార్టీ జెండా వదల్లేదు
- నాయకులు మారినా కార్యకర్తలు ఉక్కు సంకల్పం చూపారు
- తెదేపా శ్రేణులను వైసీపీ ప్రభుత్వం వేధించిన విషయం మరువద్దు
- ప్రాణాలకు తెగించిన కార్యకర్తల పోరాటాన్ని విస్మరించలేం
- అభివృద్ధికి పునాదులవుతున్న క్యాడర్ని కాదని వైసీపీకి పనులు చేయాలా?
- సంక్షేమ పథకాలను అందరికీ అందిస్తా..
- పనులు, గౌరవం మాత్రం కార్యకర్తలకే ఇస్తాం
- ధనానికో, కులానికో లొంగితే.. వాళ్ల మనోభావాలు దెబ్బతింటాయి
- మార్కాపురాన్ని జిల్లా చేస్తా.. వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తా
- అభివృద్ధి చేసి చూపిస్తే.. శాశ్వతంగా ఎందుకు గెలవకూడదు?
- కార్యకర్తల సమీక్షా సమావేశంలో జాతీయాధ్యక్షుడు చంద్రబాబు పిలుపు

పాలనలో పోటీపడి ప్రజా సమస్యలు పరిష్కరించి జీవనప్రమాణాలు పెంచడానికి పని చేయాలి. పార్టీ శ్రేణులను గత ప్రభుత్వం శత్రువుల మాదిరి వేధించింది. ఎవరు తప్పు చేసిన ప్రజాకోర్టులో దోషులుగా నిలబడతారనేదానికి మొన్నటి ఎన్నికలే నిదర్శనం' అని చంద్రబాబు ఉద్బోధించారు.

## ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన అవసరం

2024 ఎన్నికల సమయంలో నేను వేసిన ప్రతి అడుగూ పార్టీ సునాయాసంగా గెలవాడానికి పని చేసింది. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రం కష్టాలనుంచి అధిగమించాలంటే కేంద్రం మద్దతు ఉండాలని నిర్ణయించుకున్నాం. నేను, పవన్‌కళ్యాణ్ వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని కేంద్రం సాయంతో ఊపిరి తీసుకునేలా చేశాం. ఇంకా పూర్తిగా కోలుకోలేదు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పు, రూ.1.15 లక్షల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లింది. అప్పులు తీర్చాలి. వాటికి వడ్డీలు చెల్లించాలి. 9 నెలలుగా రేయింబవళ్లు కష్టపడితే నెలకు జీతాలు, పెన్షన్లు ఇవ్వగలుగుతున్నాం. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై శ్రేణులు అవగాహన పెంచుకోవాలి. ఎన్నికలు వస్తూనే ఉంటాయి. ఏ ఎన్నికలో గెలవకపోయినా పరపతి తగ్గిపోయిందని ఎదుటివాళ్ల అసత్య ప్రచారం చేస్తారు. పట్టభద్రుల ఎన్నికల్లో ఎప్పుడూ పోటీ చేయలేదు. 2023లో పోటీ చేసిన 3 స్థానాల్లో విజయం సాధించాం. ఆ ప్రభావం 2024 ఎన్నికల్లో బలంగా చూపించింది. మొన్నటి ఎన్నికల్లో మేం వేసిన ప్రతి అడుగూ కలిసొచ్చింది' అని చంద్రబాబు కార్యకర్తకు వివరించారు.

## నాయకులు పార్టీ మారినా కార్యకర్తలు సంకల్పంతో ఉన్నారు

'2004, 2019లో గెలిచి ఉంటే రాష్ట్ర స్థితిగతులు మరోలా ఉండేవి. ఆ రెండు ఎన్నికల్లో అతి విశ్వాసంతోనే ఓడిపోయాం. మీ శరీరంలో ప్రతి రక్తంబొట్టు పసుపురంగుగానే ఉంటుంది. నరనరాల్లో పార్టీపై గౌరవం, సిద్ధాంతాలు జీర్ణించుకుపోయాయి. నాయకులు పార్టీమారినా నా కార్యకర్తలు మాత్రం అడుగు కదపకుండా ఉక్కు సంకల్పంతో ఉంటారు. ప్రజలు మన గురించి ఏం ఆలోచిస్తున్నారో అంచనా వేసుకోవాలి. బీజేపీపాలిత రాష్ట్రాల్లో 2029 ఎన్నికల గురించి ఇప్పటి నుంచే ఆలోచిస్తారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అనివార్యం. ప్రజలు మనతో ఉంటే ఏమైనా చేయొచ్చు. లేదంటే ఇబ్బందులు పడతాం. ప్రజల సమస్యలు పరిష్కారంలో నాయకులు అప్రమత్తంగా ఉండాలి. అప్పజెప్పిన పనులు సమర్థవంతంగా చేసేవారిని పైకి తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటాను.' అని చంద్రబాబు ప్రకటించారు.

## నా చుట్టూ తిరిగితే పదవులు రావు

పార్టీపై విశ్వాసంతో కోటిమంది సభ్యులయ్యారు. టెలీకాన్ఫరెన్స్ ద్వారా కూడా మీతో మాట్లాడొచ్చు. కానీ ఆ ఆప్యాయత, అనుబంధం కనబడదు. మిమ్మల్ని ఎదురుగా చూస్తూ మాట్లాడుతుంటే నాకు సంతోషంగా ఉంటుంది. బీసీలు, మాదిగలు, బలహీన వర్గాలకు ప్రాధాన్యతనిచ్చి పైకి తీసుకొచ్చింది టీడీపీనే. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలి. నా చుట్టూ తిరిగితే పదవులు రావు. మొహమాటం లేకుండా చెప్తున్నా. క్షేత్రస్థాయిలో పనిచేసి ఫలితాలు సాధించే వారిని నేరుగా గుర్తు పెట్టుకుంటా. త్వరలో వాట్సాప్ విధానం తీసుకొస్తాం. అందులో ఎమ్మెల్యే, ఎంపీకాకుండా నేరుగా పార్టీకి పనిచేసిన వారు కూడా మీ ప్రొఫైల్ గురించి చెప్పుకోవచ్చు. నిర్ణయం మాత్రం పార్టీ అధ్యక్షుడిగా, కుటుంబ పెద్దగా నాదే ఉంటుంది. నాయకులు మీ కుటుంబం, బంధువులను చూసుకుంటే నిజమైన కార్యకర్తలను ఎవరు చూసుకుంటారు?' అని చంద్రబాబు ప్రశ్నించారు.

## కార్యకర్తల మనోభావాలు దెబ్బతీయొద్దు

'వైసీపీ నేతలతో లాలూచీ పడితే ఊరుకునేది లేదని ఇటీవలే చెప్పాను. దీనికి వైసీపీ వాళ్లు గింజుకుంటున్నారు. మీ పార్టీతో మా పార్టీ నేతలు లాలూచీ పడాలా? ప్రాణాలు పోగొట్టుకున్న మా కార్యకర్తలకు కాకుండా మీకు పనులు చేయాలా? లాలూచీ పడేవారిని సహించను. ధనానికో, కులానికో లొంగి వైసీపీకి పనిచేస్తే నిజమైన కార్యకర్త మనోభావాలు దెబ్బతింటాయి. ఎన్డీయే కార్యకర్తలకు పనులు చేయండి. మూడు పార్టీలు కలిసుండాలి. టీడీపీ, జనసేన, బీజేపీ శాశ్వతంగా కలిసుండి రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా తయారు చేస్తుంది. ఎమ్మెల్యే, ఎంపీ నాయకత్వంపై అభిప్రాయం ఏమిటో నివేదిక తెప్పించుకుంటాను. వన్‌టైం ఎమ్మెల్యేగా ఉండాలనుకుంటే ఒకసారి చెప్తా. మారకపోతే నిర్ణయాలు తీసుకుంటాను' అని పార్టీ జాతీయాధ్యక్షు చంద్రబాబు పార్టీ నేతలను హెచ్చరించారు.

# సాక్షి దిన పత్రికలో ది. 08-03-2025 న

# “కుట్టు స్కీమ్ గుట్టుగా స్కామ్” ప్రచురణపై ఖండన మరియు వివరణ

ఈ రోజు సాక్షి దిన పత్రికలో మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇవ్వకుండా నిధులు దుర్వినియోగం చేసేందుకు కూటమి ప్రభుత్వం తెరలేపిందని వచ్చిన వార్త పూర్తిగా నిరాధారం మరియు సత్యదూరం, అని తెలియజేస్తూ, మరియు ఆరోపణలపై తగు వివరణలు గురించి:

| ఆరోపణ | వివరణ |
|---|---|
| శిక్షణ పూర్తి అయినట్లు, రూ.60 లక్షల నిధులు విడుదల | ఇది పూర్తిగా అవాస్తవం. ఈ పథకము క్రింద ఇప్పటివరకు ఏ సంస్థకు గానీ, ఏ వ్యక్తికీ గాని ఒక్క రూపాయి కూడా చెల్లింపులు జరుపలేదు. కాబట్టి ఈ ఆరోపణ పూర్తిగా సత్యదూరం. |
| మిషన్లు కొనుగోళ్ల కొరకు రూ. 224 కోట్లు ఖర్చు - 100 కోట్ల మేర గోల్మాల్. | ఒప్పందం ప్రకారం ప్రతీ కుట్టు మిషను కేవలం రూ? 6199/మాత్రమే. ఆ ప్రకారం, మిషన్లు కొనుగోళ్లకు నిర్దేశించిన మొత్తం ఖర్చు రూ? 63.74 కోట్లు మాత్రమే. కానీ మిషన్ల కొనుగోళ్లకు రూ? 224 కోట్ల ఖర్చుగా పేర్కొన్న అంశం పూర్తిగా అవాస్తవం.<br>బి.సి. కార్పొరేషన్తో స్కిల్ ట్రైనింగ్ పార్టనర్స్ (ఎస్.టి.పి) ఒప్పందం ప్రకారం, ప్రతి మహిళకు 90 రోజుల పాటూ శిక్షణ ఇచ్చినందుకు గానూ భారత ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్.ఎస్.డి.సి) వారి నిబంధనల మేరకు ఆమోదించిన రేట్ల రూ?17640/- కంటే తక్కువగా ఒక వ్యక్తికి రూ? 15.599/- లు మాత్రమే చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది.<br>కావున, 100 కోట్ల రూపాయల మేర గోల్మాల్ జరిగిందనే ఆరోపణ పూర్తి నిరాధారం మరియు సత్య దూరం. దీనిని పూర్తిగా ఖండించుటమైనది. |
| ముందస్తు ఒప్పంద ప్రకారమే టెండరు ఖరారు. | - లక్షమంది మహిళలకు శిక్షణ అనేది చాలా ఎక్కువ శ్రమ భారంతో కూడుకున్న పని. కాబట్టి, ప్రభుత్వ ఆదేశాల ప్రకారము శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఎక్కువ మంది ట్రైనింగ్ పార్టనర్లు ఉండాలనే సదుద్దేశ్యంతో, ఒకే టెండర్ విధానం కాకుండా ఎంప్యానల్మెంట్ పద్ధతిలో “ఎల్-1” రేటుకే, టెక్నికల్ బిడ్లో అర్హులైన మరో 2 సంస్థలకు కూడా అదే రేటుతో ఒప్పందం జరిగింది.<br>ఇది ముగ్గురు ట్రైనింగ్ పార్టనర్ (ఎస్.టి.పి) ల పరస్పర అంగీకారంతోనే పూర్తిగా, అత్యంత పారదర్శకంగా ఉన్నత స్థాయి అధికారులతో ఏర్పాటైన రాష్ట్ర స్థాయి టెండర్ కమిటీ ప్రస్తుతం అమలులో ఉన్న నియమ, నిబంధనల మేరకు ఈ ఒప్పందాన్ని ఖరారు చేయడం జరిగింది. కాబట్టి, ముందస్తు ఒప్పంద ప్రకారమే టెండరు ఖరారు చేసారనే ఆరోపణ పూర్తిగా అర్ధ రహితం. |
| శిక్షణ పూర్తి అయినట్లు, 60 లక్షల నిధులు విడుదల గురించి | ఈ పథకము క్రింద, బి.సి. ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి ఇప్పటి వరకూ ఏ సంస్థకు గాని, ఏ వ్యక్తికి గాని ఒక్క రూపాయి కూడా చెల్లింపులు జరగలేదు. అదేవిధంగా మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇవ్వటం గురించి ఇప్పటి వరకు ఎటువంటి ఆదేశాలు గానీ, చెల్లింపులు గాని జరుపలేదు. కాబట్టి ఈ ఆరోపణ పూర్తిగా అవాస్తవం. |
| 1) కుట్టు స్కీమ్ - గుట్టుగా స్కామ్ | 1) ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ఈ కార్యక్రమాన్ని గత 3 నెలలుగా కసరత్తు చేసి తగు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, అన్ని జిల్లాల నుండి కార్య నిర్వాహక సంచాలకులు (ఇడి) మొదలైన వారి అభిప్రాయాలు, సూచనల మేరకు మార్గ దర్శక సూత్రాలను రూపొందించి, ఆన్లైన్ టెండర్ ప్రక్రియ ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేయుటకు చర్యలు తీసుకోవడమయినది. ఇందులో ఎటువంటి గుట్టుకు కానీ, స్కామ్లకు గాని ఆస్కారం లేదని వివరించడమైనది. |
| 2) ఎమ్.ఎస్.ఎమ్.ఇ. సంస్థకు ముందుగానే రూ.60 లక్షలు చెల్లింపు | 2) ఎమ్.ఎన్.ఎమ్.ఇ. సంస్థతో బి.సి., ఇ.డబ్ల్యూఎన్. డిపార్టుమెంటులలో గల కార్పొరేషన్లకు ఈ పథకంతో ఎటువంటి ఒప్పందం ఇంత వరకూ లేదని తెలియజేస్తూ వారికి రూ? 60 లక్షలు ముందు గానే చెల్లించడం అన్నది పూర్తిగా వాస్తవ విరుద్ధం. |
| 3) సి-డేప్ ద్వారా మాత్రమే శిక్షణ కార్యక్రమం చేయడం గురించి. | 3) సి-డేప్ ద్వారా మాత్రమే ఇటువంటి శిక్షణా కార్యక్రమములు చేయాలనే ప్రత్యేకమైన నియమ, నిబంధనలు ఏమియూ ఈ సంస్థకు లేకపోగా, ప్రభుత్వ ఆదేశాల మేరకు వివిధ వర్గాల మహిళలకు మేలు చేకూర్చే విధంగా ఈ శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించడమైనది. |
| 4) శిక్షణ కార్యక్రమం చేపట్టక ముందే 60కోట్లు చెల్లింపులకు రంగం సిద్ధం మరియు అదేవిధంగా, సి-డేప్ సంస్థ కూడా ఇటువంటి ట్రైనింగ్ కార్యక్రమాలను థర్డ్ పార్టీ ట్రైనింగ్ పార్టనర్ ద్వారానే శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. | 4) శిక్షణ కార్యక్రమం చేపట్టక ముందే 60 కోట్లు చెల్లింపులకు రంగం సిద్ధం అనే ఆరోపణ పూర్తిగా సత్యదూరం. ఇంతవరకు ఎటువంటి చెల్లింపులు జరుపబడలేదు. శిక్షణ మొదలైన తదుపరి మాత్రమే నియమ, నిబంధనలననుసరించి నిర్ధేశించిన షరతుల మేరకు తగు చెల్లింపులు జరుపబడును. ఇప్పటికే చెల్లింపులు జరుపబడ్డాయి అనునది పూర్తిగా అవాస్తవం. |

ప్రభుత్వం బి.సి, ఇ.బి.సి మరియు కాపు తరగతులకు చెందిన 1,02,832 మహిళలకు కుట్టు పనిలో శిక్షణ ఇచ్చి, కుట్టు మిషన్లు అందజేసి వారి జీవన ప్రమాణాలను పెంచాలనే సదుద్ధేశ్యంతో ఒక వినూత్న కార్యక్రమం అత్యంత పారదర్శకంగా ఆన్లైన్లో టెండర్లను ఆహ్వానించి నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్.ఎస్.డి.సి) వారి నార్మ్ / రేట్ల ప్రకారం ఒక వ్యక్తికి రూ.23,840/- (90 రోజుల శిక్షణ మరియు కుట్టు మిషన్ కలిపి) కంటే తక్కువగా, ఒక వ్యక్తికి రూ.21,798/- లు మాత్రమే చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా ప్రభుత్వ ఖజానాకి సుమారు రూ.20.00 కోట్ల మేర ఆదా అయ్యే విధంగా బి.సి. ఫైనాన్స్ కార్పొరేషన్ వారు తగు నియమ, నిబంధనల మేరకు ఈ పథకాన్ని అమలు చేయుటకు విధి. విధానాలు రూపొందించడం జరిగింది.

కావున, ఈ పథకం అమలులో ఎటువంటి అక్రమాలు, అవినీతికి తావు లేకుండా అత్యంత పారదర్శకంగా రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యాల మేరకు బి.సి. ఇ.బి.సి మరియు కాపు వర్గాల మహిళల అభ్యున్నతి కొరకు ఆయా కార్పొరేషన్లు పాటుపడుచున్నవని తెలియ జేస్తూ, ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా పూర్తి పారదర్శకతతో చేపట్టడమైనదని తెలియజేస్తూ... ది. 08-03-2025 న సాక్షి దిన పత్రికలో ప్రచురితమైన “ కుట్టు స్కీము.. గుట్టుగా స్కామ్..” పూర్తిగా అసత్యమని ఇందుమూలముగా ఖండించడమైనది.

# బాబే మా బ్రాండ్!

- పక్క రాష్ట్రాలకు బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాలుంటే ఏపీకి చంద్రబాబు ఉన్నారు
- ఆయన పేరే రాష్ట్రానికి అడ్వాంటేజ్
- యువగళం పాదయాత్ర ద్వారా చాలా నేర్చుకున్నా
- విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు ఖాయం
- ఆధునిక ప్రపంచంలో బహుళ భాషలు నేర్చుకోవడం అవసరం
- వైసీపీ హయాంలో చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు
- జగన్ రెడ్డి వైసీపీకి మాత్రమే నాయకుడు, చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష హెూదా ఇవ్వలేం
- ఇండియా టుడే కాంక్లేవ్‌లో మంత్రి నారా లోకేష్










న్యూఢిల్లీ (చైతన్యరథం): కర్ణాటకకు బెంగళూరు, తెలంగాణకు హైదరాబాద్ ఉంటే.. ఏపీకి చంద్రబాబు పెద్ద అడ్వాంటేజ్ అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఢిల్లీలో ఇండియా టుడే గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన కాంక్లేవ్‌లో శనివారం మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. యువగళం పాదయాత్ర ద్వారా చాలా నేర్చుకున్నాను. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, కష్టాలను స్వయంగా తెలుసుకుని పరిపూర్ణత సాధించాను. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో నా బాధ్యతలను విజయవంతంగా నెరవేరుస్తున్నాను. స్టాన్‌ఫోర్ట్ ఎంబీయే బిజినెస్‌కు మంచిది. రాజకీయాలకు పాదయాత్ర చాలా ముఖ్యం. పాదయాత్ర రాజకీయాల్లో ఎంబీయే వంటిది. పాదయాత్ర ద్వారా సమస్యలను మరింత బాగా అర్థం చేసుకోగలగుతున్నాను. నియోజకవర్గాలకు వెళ్లినప్పుడు ప్రజలతో మమేకం అవుతున్నానని మంత్రి లోకేష్ చెప్పారు.

## విశాఖపట్నంలో డేటా సెంటర్

విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటుచేస్తాం. ఇందులో మరో ఆలోచనకు తావులేదు. వైటూకే విప్లవంలో హైదరాబాద్, దేశం లబ్ధి పొందాయి. ఇప్పుడు ఏపీ వంతు. రాష్ట్రంలో నైపుణ్యం గలిగిన మానవ వనరులు ఉన్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో ముందుకువెళ్తున్నాం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్‌లో మార్పులు తీసుకువస్తున్నాం. వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలనే ఆలోచన పాదయాత్రలో వచ్చింది. ఈ నెలాఖరునాటికి 350 సేవలను మనమిత్ర ద్వారా ప్రజలకు అందించనున్నాం. కుల ధ్రువపత్రాలు, హాల్ టికెట్లు, ఇతర పత్రాలు, ల్యాండ్ రికార్డులను సులభంగా వాట్సాప్ సేవలో పొందవచ్చు. ఇది ప్రారంభం మాత్రమే. భవిష్యత్‌లో మరిన్ని సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వినియోగానికి అందరూ సిద్ధంగా ఉండాలని మంత్రి లోకేష్ అన్నారు.

## సవాల్‌గా నైపుణ్య గణన

కర్టాటకకు బెంగుళూరు, తమిళనాడుకు చెన్నై, తెలంగాణకు హైదరాబాద్ నగరాలు ఉన్నాయి. కానీ ఏపీకి మాత్రం చంద్రబాబునాయుడు ఉన్నారు. ఆయనే మాకు అడ్వాంటేజ్. ఈ శుక్రవారం టాటా పవర్‌తో 7 గిగా వాట్ల ఒప్పందం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. నైపుణ్యగణన కంటే కులగణన చాలా సులభం. రాష్ట్రంలో నైపుణ్య గణనను ఛాలెంజ్‌గా తీసుకుని పనిచేస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

## ఏపీలో తెలుగుభాషను ప్రమోట్ చేస్తున్నాం

త్రిభాషా విధానంతో మాతృభాషకు అన్యాయం జరుగుతుందని భావించడం లేదు. భారతదేశంలోని భాషా వైవిధ్యమే దానిని అడ్డుకుంటుంది. ఏపీలో తెలుగుభాషను ప్రమోట్ చేస్తున్నాం. స్థానిక భాష తెలుగు. మాతృభాషల బలోపేతానికి ఎన్డీయే ప్రభుత్వం కృషిచేస్తోంది. హిందీని బలవంతంగా రుద్దుతారని భావించడం లేదు. నర్సులు, హెూం కేర్‌ల కోసం జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో పలు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి. కాబట్టి ఆ భాషలను సైతం నేర్చుకోవాలి. ఆధునిక ప్రపంచంలో బహుళ భాషలు నేర్చుకోవడం అవసరం. ఎన్డీయేకు మేం బేషరతుగా మద్దతు ఇస్తున్నామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాపై అక్రమంగా 23 కేసులు నమోదు చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. వైసీపీ హయాంలో చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు. వైసీపీ హయాంలో నిరసన తెలిపేందుకు కూడా అవకాశం లేదు. మా ఇంటి గేట్లకు తాళ్లు కట్టారు. ఇప్పుడు జగన్ రెడ్డి ఎక్కడికైనా స్వేచ్ఛగా వెళ్తున్నారు. నేడు డిప్యూటీ సీఎం కంటే జగన్‌కు భద్రత ఎక్కువ ఉంది. వైసీపీ పాలనలో మద్యంలో అవినీతి, ఇసుక అక్రమ మైనింగ్ జరిగింది. సుప్రీంకోర్టులో కేసు కూడా నడుస్తోందని మంత్రి లోకేష్ తెలిపారు.

## సంఖ్యా బలం లేకుండా ప్రతిపక్ష హెూదా రాదు

90ల్లో అసెంబ్లీలో అర్థవంతమైన చర్చలు జరిగేవి. నేడు అలాంటి చర్చలు లేకపోవడం బాధాకరం. జగన్ రెడ్డి వైసీపీకి మాత్రమే నాయకుడు. శాసనసభలో ప్రతిపక్ష హెూదా ఉండాలంటే మొత్తం సభ సంఖ్యాబలంలో పదిశాతం ఉండాలి. చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష హెూదా ఇవ్వలేం. మేం చట్టాలను గౌరవిస్తాం. పార్లమెంట్, శాసనసభలో ఉండే నిబంధనలను ఎలా ఉల్లంఘిస్తామని మంత్రి లోకేష్ ప్రశ్నించారు.

## భారీ మెజార్టీతో గెలుపొందా

1985 నుంచి తెలుగుదేశం పార్టీ గెలుపొందని మంగళగిరి నుంచి పోటీచేసి 2019 ఎన్నికల్లో ఓటమి చవిచూశాను. 2024 ఎన్నికల్లో పోరాడి 91వేల భారీ మెజార్టీతో గెలిచాను. ఏపీలో ఇది మూడో అత్యధిక మెజార్టీ. గెలిచిన తరువాత సవాళ్లతో కూడిన హెచ్ఆర్డీ శాఖను ఎంచుకున్నానన్నారు.

## మహిళలనుంచి ఎంతో నేర్చుకోవాలి

మహిళల నుంచి మనం నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది. మహిళా దినోత్సవం పేరుతో ఒక్క రోజు కాదు. సంవత్సరంలో అన్ని రోజులూ జరుపుకోవాలి. నా భార్య బ్రాహ్మణి విషయానికి వస్తే అన్ని విషయాలూ ఎంతో సమర్థవంతంగా చేస్తుంది. 1990 దశకంలో నా తండ్రి చంద్రబాబు ప్రారంభించిన హెరిటేజ్ కంపెనీని ఆమె చూసుకుంటున్నారు. నా కుమారుడిని, నన్ను కూడా జాగ్రత్తగా చూసుకునేది ఆమే. నా క్రెడిట్ కార్డు బిల్లు కూడా నా భార్య బ్రాహ్మణి చెల్లిస్తుంది.మహిళల పట్ల మన దృక్పథం మారాలనే ఉద్దేశ్యంతో మానవ వనరుల శాఖ మంత్రిగా పాఠ్యాంశాలను కూడా మారుస్తున్నాను. మహిళా దినోత్సవం ఒక్క రోజు మాత్రమే కాదు ...ప్రతిరోజూ జరుపుకోవాలని మంత్రి లోకేష్ అన్నారు.







## మహిళా పారిశ్రామికవేత్తలు..

# అందరికీ స్ఫూర్తిదాయకంగా ఎదగాలి

- సుస్థిరాభివృద్ధిలో టెక్నాలజీ పాత్ర కీలకం
- అదే సమయంలో సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
- లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను ప్రోత్సహించడంలో అలీప్ పాత్ర ప్రశంసనీయం
- అలీప్ అంతర్జాతీయ సదస్సులో నారా భువనేశ్వరి






విజయవాడ (చైతన్యరథం): సుస్థిరాభివృద్ధిలో టెక్నాలజీ అత్యంత కీలకపాత్ర పోషిస్తుందని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. సహజవనరులను దుర్వినియోగం చేయరాదని, భవిష్యత్తు తరాలకు సహజవనరులను అందించాలని ఆమె ఉద్బోధించారు. డిజిటల్ నేరాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ALEAP-అలీప్) విజయవాడలోని నోవాటెల్ హొటల్‌లో మూడు రోజుల పాటు నిర్వహించే అలీప్ అంతర్జాతీయ సదస్సు తొలిరోజు శనివారం ముఖ్య అతిథిగా భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడంలో ~ చేస్తున్న కృషిని భువనేశ్వరి ప్రశంసించారు. విజయవంతమైన, పర్యావరణహిత వ్యాపార, పారిశ్రామిక సంస్థల నిర్వహణలో మహిళా పారిశ్రామిక వేత్తలకు కృత్రిమ మేధస్సు, బ్లాక్‌చెయిన్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో నూతన ఆవిష్కరణలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. ప్రస్తుతం వస్తున్న నూతన అవిష్కరణలు, స్మార్ట్ ఆటోమేషన్లతో పర్యావరణంపై పెద్దగా ప్రభావం లేకుండానే వ్యాపారాల వృద్ధి సాధ్యపడుతుందన్నారు. సామర్థ్యాల పెంపునకు, ఉద్యోగాల సృష్టికి, దీర్ఘకాలిక విజయాల సాధనకు నూతన ఆవిష్కరణలను స్వీకరించాలని మహిళా పారిశ్రామికవేత్తలకు ఉద్బోధించారు. మహిళల నూతన ఆవిష్కరణలతో ప్రపంచం ఉన్నత స్థితికి చేరుకుంటుందన్నారు. ఆయా రంగాలను ముందుండి నడిపించేలా, అందరికీ స్ఫూర్తిదాయకంగా మహిళా పారిశ్రామికవేత్తలు ఎదగాలని భువనేశ్వరి ఆకాంక్షించారు.

అదే సమయంలో సాంకేతిక విజ్ఞానానికి మరోవైపు ఉన్న చీకటికోణం సైబర్ క్రైమ్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పెరుగుతున్న సైబర్ నేరాల ప్రమాదంపై ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ నేరాలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వీటిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక నిపుణులు, చట్టాలను అమలు చేసే అధికారులు సహా ఎవరూ కూడా ఆన్‌లైన్ మోసాలకు అతీతులు కాదన్నారు. సైబర్ నేరస్థులను హృదయం లేని క్రూరమైన వ్యక్తులుగా అభివర్ణించారు. వీటిపై ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, డిజిటల్ లావాదేవీలు, సైబర్ సెక్యూరిటీపై మరింత అవగాహన పెంచుకోవాలన్నారు. నేటి ఈ డిజిటల్ ప్రపంచంలో ఆన్‌లైన్ బెదిరింపులు, మోసాల గురించి ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులకు తెలియజెప్పి నివారణ చర్యలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.














### మహిళలు మరిన్ని విజయాలు సాధించి

## అందరికీ స్ఫూర్తిగా నిలవాలి

**- మంత్రి లోకేష్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్యరథం): సృష్టికి మూలమైన స్త్రీమూర్తులందరికీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా శక్తి అపారం. సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే అద్భుతంగా రాణిస్తారు. టీడీపీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారతకు అన్ని విధాల అండగా నిలుస్తున్నాం.

మహిళా సంక్షేమం, భద్రత కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోంది. రాష్ట్రంలోని ప్రతి మహిళ సామాజిక, ఆర్థిక పురోగతి సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. తమతమ రంగాల్లో మహిళలు మరిన్ని విజయాలను సాధిస్తూ, అందరికీ స్ఫూర్తిగా నిలవాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రి లోకేష్‌ని కలిసిన మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు

# మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి



- చంద్రబాబు పాలనలోనే మహిళలకు మేలు
- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి రామానాయుడు
- ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం

పాలకొల్లు(చైతన్యరథం): మహిళా సాధికారత తోనే సమాజాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర జల వన రుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లైన్స్ కమ్యూనిటీ హాల్లో శనివారం అంతర్జాతీయ మహి ళా దినోత్సవం సందర్భంగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా ఫౌండేషన్ చైర్మన్, మంత్రి రామా నాయుడు కేక్ కోసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో వివిధరంగాల్లో రాణిస్తున్న కాకినాడ జిల్లా పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి రమణి, ఎలమంచిలి ఎంపీడీవో నందిపాటి ప్రేమాన్విత, మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మితో పాటు వందమందికి పైగా మహిళల ను సత్కరించి చీరలను అందజేశారు. ఈ సంద ర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 20 సంవ త్సరాలుగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహి స్తున్నామని తెలిపారు. సమాజంలో మహిళలకు చదువు,సమాన అవకాశాలు, స్వయం సంపాదన, ఆర్థిక పరిపుష్టి ఉన్ననాడే అసలైన అభ్యుదయం సాధించినట్లవుతుందన్నారు.

గతంతో పోలిస్తే అన్ని రంగాల్లోనూ నేడు మహిళా భాగస్వామ్యం పెరిగిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ విషయానికి వస్తే ఆడపడుచులను. గౌర వించిన ఘనత, కీర్తి తెలుగుదేశం పార్టీకే దక్కు తుందన్నారు. 80వ దశకంలో అన్న ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడపడుచులకు అగ్ర తాంబూలం ఇచ్చారన్నారు. అందులో భాగం గానే ఆడపడుచులకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని మంత్రి తెలిపారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పడ్డ ఎన్డీఏ ప్రభుత్వం మహిళా, శిశు సంక్షేమానికి రూ 4,332 కోట్లు కేటాయించిందన్నారు. విద్య, ఉద్యోగ అవకాశాలు, స్థానిక పదవుల్లో రిజర్వేషన్ కల్పించడం, చట్టసభల్లో తగురీతిలో ప్రాతినిధ్యం కల్పించి గౌరవించడం వంటి ఎన్నో గొప్ప కార్యక్రమాలు టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే జరిగాయన్నారు. స్వయం సహాయక సంఘాల ఏర్పాటు ద్వారా మహిళలకు స్వయం ఉపాధి కల్పించి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేటట్టు చేసిన ఘనత మన ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఆడపిల్లలకు విద్యా ఉద్యోగ అవకాశాలు అధిక శాతం కల్పించడం, ఔత్సాహిక యువతులకు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సాహం ఇవ్వటం వంటి ఎన్నో అవకాశాలు కూటమి ప్రభుత్వం కల్పిస్తోందని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ అవకాశాలన్నిటినీ అందిపుచ్చుకుని మహిళలు గొప్పగా ఎదగాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాట్లాడారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి వెలుగు 2.0



- మహిళా సాధికారతకు పెద్దపీట
- మంత్రి కొలుసు పార్థసారథి

నూజివీడు(చైతన్యరథం): ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడం, రాష్ట్రా న్ని మహిళా పారిశ్రామికవేత్తల హబ్‌గా తీర్చిదిద్ద డమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సమాచార పౌర సంబంధాలు, గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థ సారథి పేర్కొన్నారు. ఇందుకోసం వెలుగు 2.0 కార్యక్రమాన్ని రూపొందించినట్లు చెప్పారు. అంత ర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నూజివీడు మంత్రి క్యాంప్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వ హించగా మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం చేస్తున్న కృషిని మంత్రి వివరించారు. మహిళల భాగస్వామ్యం లేకుండా ప్రగతి అసాధ్యమని ముఖ్యమంత్రి చంద్ర బాబు గట్టిగానమ్ముతారు. పురుషులతో సమానంగా మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనేదే తమ ప్రభుత్వలక్ష్యమని తెలిపారు.మహిళలు ఇంట్లో కూర్చునే మగవాళ్ల కంటే ఎక్కువ సంపాదించే పరి స్థితికి తీసుకువస్తాం. చంద్రబాబు డ్వాక్రా సంఘా లను స్థాపించి దేశానికే ఆదర్శంగా నిలిపారు. వెలు గు పథకం ద్వారా 25ఏళ్లుగా మహిళలకు ఎన్నో అవకాశాలు కల్పించాం.. ష్యూరిటీలేని రుణాలు ఇచ్చాం.. వేధింపులపై ఫిర్యాదుకు మహిళా హెల్ప్ లైన్ 181నెంబర్ తెచ్చామని వివరించారు.సఖీ కేం ద్రం, వన్‌స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో మహిళలు, బాలికలు మానసిక, శారీరక హింసలకు గురైతే వెంటనే సంప్రదిస్తే సహకారం లభిస్తుందని చెప్పా రు.ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం కల్పించనున్నట్లు చెప్పారు. గృహిణులు తాము హౌస్ వైఫ్ కాదు హౌస్ మేకర్ అని గర్వంగా చెప్పు కోవాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ రంగా ల్లో ప్రతిభ కనబర్చిన మహిళలకు పురస్కారాలు, ప్రోత్సాహకాలు అందజేసి సన్మానించారు.

# ఏపీలో క్రీడల అభివృద్ధికి సహకరించండి

**- కేంద్రమంత్రి మాండవీయకు మంత్రి మండిపల్లి వినతి**



హైదరాబాద్ (చైతన్యరథం): రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి సహకారం అందించాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా శాఖల మంత్రి మన్‌సుఖ్ మాండవీయను ఏపీ రవాణా, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు. కేంద్ర మంత్రి మండవీయ సారథ్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కన్హా శాంతివనంలో ఏర్పాటు చేసిన చింతన్ శిబిర్‌లో మంత్రి మండిపల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాండవీయను మర్యాదపూర్వకంగా మంత్రి మండిపల్లి కలిశారు. అనంతరం మంత్రి మండిపల్లి మాట్లాడుతూ క్రీడల అభివృద్ధిపై చర్చించేందుకు ఈ సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఆధునీకరణకు రూ. 27.48 నిధులు కేటాయించాలని, ఖేలో ఇండియా పథకం ద్వారా పలు ప్రాజెక్టకు క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకోసం నిధులు విడుదల చేయాలని, రాయచోటిలో రూ. 42.62 కోట్ల రూపాయలతో తలపెట్టిన క్రీడా సముదాయ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరామని తెలిపారు. రాయచోటిలో జిల్లా స్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రం ఏర్పాటు చేయాలని అభ్యర్థించామన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే నూతన క్రీడా పాలసీ, క్రీడా యాప్ ఆవిష్కరించామన్నారు. ఇటీవల విశాఖలో దివ్యాంగుల స్పోర్ట్స్ సెంటర్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 200 కోట్లు కేటాయించినందుకు కేంద్రమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రీడాకారులకు, క్రీడా రంగానికి కేంద్రం సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉండాలని కోరారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్రీడా మౌలిక సదుపాయాల కోసం కార్పొరేట్‌లతో భాగస్వామ్యం వంటి అంశాలతో ముందుకు సాగుతున్నామన్నారు.

చైతన్యరథం

# 12 నుంచి రాజధాని నిర్మాణ పనులు

## మూడేళ్లలో పూర్తిచేస్తాం - మీడియాతో మంత్రి నారాయణ

రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాజధాని అమరావతి నిర్మాణపనులకు కాంట్రాక్ట్ సంస్థలను ఎంపిక చేస్తున్నామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా శనివారం రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. తొలుత అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రి నారాయణ శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి 15వ తేదీ లోపు అమరావతి నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఎత్తివేయడంతో టెండర్లను తెరిచి కాంట్రాక్ట్ సంస్థలను ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు. రెండు రోజుల్లో కాంట్రాక్ట్ ఏజెన్సీలకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ (ఎల్ఓఏ)లు ఇవ్వనున్నట్లు తెలిపారు. 2014 - 19 మధ్య ఖరారు చేసిన డిజైన్‌ల్లో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. న్యాయపరమైన సమస్యలు రాకుండా ముందుకెళ్ళేందుకు ఏడున్నర నెలలు సమయం పట్టిందన్నారు. అందుకే రాజధాని నిర్మాణ పనులు ఆలస్యం అయ్యాయని తెలిపారు. రైతులకు ఇచ్చే భూమి కాకుండా అమరావతిలో 4 వేల ఎకరాల భూమి ప్రభుత్వానికి మిగులుతుంది. రాజధానిలో మౌలిక వసతుల కల్పన పూర్తయితే భూముల ధరలు పెరుగుతాయి. భూములు అమ్మి మాత్రమే రాజధాని నిర్మాణం చేస్తాం. ప్రజల పన్నుల ఆదాయం నుంచి ఒక్క రూపాయి కూడా అమరావతికి ఖర్చు పెట్టేది లేదు. బడ్జెట్ లో కేటాయించిన రూ.6 వేల కోట్లు ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన ఆదాయం కాదు. రాజధాని పనులు ప్రారంభం అవుతుంటే కొంతమంది నాయకులకు ఏం చేయాలో, ఏం మాట్లాడాలో అర్థం కావడం లేదు. రూ.10 లక్షల కోట్లు అప్పు పెట్టి వెళ్తే రాజధాని ఎలా కడతారని గత పాలకులు అనుకున్నారు. వారి అంచనాలు తల్లకిందులు చేస్తూ ఖచ్చితంగా మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

### అసెంబ్లీ ముగిశాక పుష్కరాలపై సమావేశం

మున్సిపాలిటీలకు వచ్చే ఆదాయంవాటికే చెందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారన్నారు. ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఈ విధానం అమల్లోకి వస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు తెలిపారు. టీడీఆర్ బాండ్ల రూపంలో వెయ్యి కోట్ల మేర అవకతవకలు జరిగాయన్నారు.

గోదావరి పుష్కరాలకు సంబంధించి అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత స్థానిక మంత్రులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, సమగ్ర నివేదిక రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామని మంత్రి నారాయణ తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా మున్సిపాలిటీ పరిధిలో, రుడా పరిధిలో భవనాలు, లే అవుట్‌ల అనుమతులు త్వరితగతిన జారీ చేస్తామని తెలిపారు. 5 అంతస్తుల, 15మీటర్ల ఎత్తులో నిర్మించే



భవనాల ప్లాన్‌కు స్వీయ ధృవీకరణ (సెల్ఫ్ డిక్లరేషన్) ద్వారా అనుమతులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు.

రాజమండ్రి అర్బన్ శాసనసభ్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపాలిటీల ఆర్థిక పరిపుష్టికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ అడుగులు వేయడం, ఆ దిశలోనే క్షేత్రస్థాయిలో సమీక్షించడం శుభ పరిణామం అన్నారు. గతంలో ఏ మంత్రి ఈ విధంగా సమీక్ష చేసిన దాఖలాలు లేవన్నారు. 2027లో వచ్చే గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, ఇతర అధికారులు హాజరయ్యారు.

### వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు

కొత్తగా వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను ఏర్పాటుచేసి రాజమహేంద్రవరం, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌లతోపాటు చుట్టుపక్కల మున్సిపాలిటీల నుండి చెత్తను ఆ ప్లాంట్‌కు తరలించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. శనివారం అనపర్తి నియోజక వర్గంలో పర్యటించిన మంత్రి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా మున్సిపాలిటీల నుంచి వచ్చే చెత్త నుంచి ఆదాయం సమకూర్చే క్రమంలో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్లాంట్ ఏర్పాటు కోసం అనువైన ప్రాంతాన్ని గుర్తించేందుకు అనపర్తి నియోజకవర్గంలోని బలభద్రపురం, కాపవరం గ్రామాల్లో స్థలాలను పరిశీలించినట్లు తెలియచేశారు. ప్లాంట్ ఏర్పాటు చేసే క్రమంలో చుట్టుపక్కల మున్సిపాలిటీలకు అనుకూలంగా ఉండేలా స్థలాన్ని అన్వేషిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల మేరకు స్వచ్ఛ ఆంధ్ర సాధన దిశగా కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ ఏర్పాటు చేసే ప్లాంట్‌లో 20 మున్సిపాలిటీల నుంచి ససేకరించిన వ్యర్థాల నుంచి సంపద సృష్టి, విద్యుత్ ఉత్పత్తి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు కట్టుబడి ఉన్నాం



- టీడీపీతో ఆస్తిలో హక్కు స్థానికసంస్థల్లో రిజర్వేషన్లు
- చంద్రబాబు దార్శనికతతోనే డ్వాక్రా సంఘాల వృద్ధి
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- నరసరావుపేటలో మహిళా దినోత్సవ వేడుకలు

నరసరావుపేట(చైతన్యరథం): అన్నింటా సగం..అభివృద్ధిలో సగం అన్న విధంగా దూసుకుపోతున్న మహిళల ఆర్థిక స్వావలంబనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట కలెక్టరేట్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో గొట్టిపాటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మహిళలు ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్‌ను సందర్శించి వారితో ముచ్చటించారు. మహిళలకు అవసరమైన పూర్తి సహాయ, సహకారాలను అందించడానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని హామీ ఇచ్చారు. చంద్రబాబు దార్శనిక ఆలోచనలతో ఎంతోమంది మహిళలు స్వయం సహాయక సంఘాల చేయూతతో ఆర్థిక వృద్ధి సాధించారని గుర్తు చేశారు. అంబేద్కం రాజ్యాంగం మహిళలకు హక్కులను కల్పిస్తే... మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, స్థానిక సంస్థల్లో పోటీ చేసే అధికారం కల్పించడం ఎన్టీఆర్ ఘనతగా పేర్కొన్నారు. మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధి ప్రస్థానంలో ఎన్టీఆర్ తనదైన ముద్ర వేశారని గుర్తుచేశారు. పురుషులతో అన్ని రంగాల్లో పోటీ పడాలని భావిస్తున్న నేటితరం మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చిన ఐటీ విప్లవంతో మగవారితో సమానంగా సంపాదిస్తూ తాము కూడా దేనిలోనూ తక్కువ కాదని నిరూపించారని ప్రశంసించారు. బాల్య వివాహాలను, అత్యాచారాలు, దాడులను ఎదుర్కొంటూ వారు ఎదుగుతున్న తీరు అభినందనీయమన్నారు. అనంతరం పల్నాడు జిల్లాకు చెందిన పలువురు మహిళలకు మంత్రి గొట్టిపాటి ఎలక్ట్రిక్ ఆటోలు, కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.

ఆటోలు, కుట్టు మిషన్లతో ఆర్థిక చేయూత సాధించాలని సూచించారు. అదేవిధంగా విస్తరాకుల పరిశ్రమలు వంటివి గ్రామాల్లో మరిన్ని ఏర్పాటు చేస్తే అనేక కుటుంబాలకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందన్నారు. ఆ దిశగా ఆలోచించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

వేడుకలు, ఇతర కార్యక్రమాలు జరిగేప్పుడు మహిళలు నిర్వహించే పరిశ్రమల నుంచే కొనుగోళ్లు జరిగేలా తాము ప్రోత్సహిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవింద్‌బాబు, ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తితో పాటు పలువురు అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వల్లే మహిళలకు నిజమైన స్వాతంత్ర్యం



- బాబు డ్వాక్రా సంఘాలతో భరోసా నింపారు
- రుణాలు సద్వినియోగం చేసుకుని ఎదగాలి
- మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర

అనకాపల్లి (చైతన్యరథం): మహిళలకు నిజమైన స్వాతంత్ర్యం ఇచ్చింది ఎన్టీఆర్ హయాంలోనేనని మంత్రి కొల్లు రవీంద్ర గుర్తుచేశారు. అనకాపల్లి పెంటకోట కన్వెన్షన్ హాలులో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. సభా వేదికపై జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జాయింట్ కలెక్టర్ జాహ్నవిని సన్మానించారు.

ఈ సందర్భంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు నినాదంతో మహిళా దినోత్సవం జరుపుకుంటున్నందుకు ఆనందంగా ఉందన్నారు. మహిళలకు నిజమైన స్వాతంత్ర్యం ఇచ్చింది ఎన్టీఆర్ హయాం లోనేనని గుర్తుచేశారు. మహిళల కోసం పద్మావతి యూనివర్సిటీ, స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రారంభించిన డ్వాక్రా సంఘాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పునాదిగా మారాయని వివరిం చారు. కోటి మంది డ్వాక్రా మహిళలు ప్రతిరోజూ బ్యాంకుల్లో నగదు లావాదేవీలు నిర్వహిస్తున్నారంటే ఆ ఘనత చంద్రబాబుదే. డ్వాక్రా రుణాలతో ఎంఎస్ఎంఈ రంగంలోనూ మహిళలు కీలకంగా ఎదగాలని ఆకాంక్షించారు.

అనకాపల్లి కోడూరు దగ్గర 32 ఎకరాలు మహిళల కోసం కేటాయించడం అభినందనీయం. రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేసి మహిళలకు శిక్షణ ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించా రు. చంద్రబాబు పుల్లల గోపీచంద్‌కు స్థలం ఇచ్చి క్రీడలను ప్రోత్సహించడం మూలంగా మన గడ్డపై నుంచి వెళ్లి ప్రపంచ స్థాయిలో పి.వి.సింధు ప్రపంచ చాంపియన్‌గా నిలిచారని గుర్తుచేశారు. చంద్రబాబు అరెస్టు సమయంలో భువనేశ్వరి పోరాటం మహిళల్లో ఆత్మస్థైర్యం నింపిందన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి లక్షల మందికి అండగా నిలు స్తూ మహిళా శక్తిని నిరూపిస్తున్నారని ప్రశంసించారు. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు దీపం పథకం పెట్టి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తు న్నారు. మహిళల కోసం తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ లాంటి సేవలు అమలు చేశాం. రూ.25 లక్షల వరకు గ్రూప్ ఇన్సూరెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రాష్ట్ర అభివృద్ధి, మహిళా సంక్షేమం కోసం మహిళలు ఎలాంటి సలహాలు సూచనలు ఇచ్చినా స్వీకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

# టీడీపీతోనే మహిళా సాధికారత



- ఆస్తిలో హక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
- పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేలా ప్రణాళిక
- మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి నారాయణ
- స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవార్డులు

కాకినాడ(చైతన్యరథం): పురుషులతో సమానంగా మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే మహిళా సాధికారత సార్థకత అవుతుందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.కాకినాడలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రితోపాటు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్ షాన్‌మోహన్,ఎస్పీ బిందుమాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలోనే మహిళా సాధికారతకోసం అనేక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. మహిళలకు ఆస్తిలో సమాన వాటా, చట్టసభలు, విద్యాసంస్థల్లో రిజ ర్వేషన్‌లు కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించాలనే ఉద్దేశంతో 2014-19 మధ్య సీఎం చంద్రబాబు డ్వాక్రా మహిళలకు ఇసుక రీచ్‌లు అప్పగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తుందని వివరించారు.మహిళలను ఆర్థికంగాపైకి తీసుకురావాలనే పట్టుదలతో సీఎం చంద్రబాబు ఉన్నారు. ఎన్నికల హామీల్లో మహిళల కోసం అనేక పథకాలు పొం దుపరిచాం.. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లను పంపిణీ చేస్తున్నాం.. మహిళలకు త్వరలోనే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభం కానుంది.. తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి 15 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో మే లోగా జమ చేస్తామని చెప్పారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు వివిధరంగాల్లో శిక్షణ ఇచ్చి పారిశ్రా మికవేత్తలుగా తయారు చేస్తున్నాం.. సుమారు 73 లక్షల మంది మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

జిల్లాలో 558 ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు రూ.100కోట్ల రుణంఇచ్చినట్లు చెప్పారు. ఓఎన్‌డీసీ ద్వారా 78వేల మంది మహిళలకు 39 లక్షల మేర లబ్ధిచేకూర్చాం. పీఎం ఈజీపీ ద్వారా ముగ్గురు మహిళా పారిశ్రామికవేత్తలకు కోటి రుణాలు అందించినట్లు చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనకు 20మంది మహిళలకు 2.36కోట్ల ఆర్థిక సాయం, మెప్మాలో ఓఎన్‌డీసీ ద్వారా 4513 మందికి 7లక్షల ప్రోత్సాహకాలు అందజేసినట్లు వివరించారు. ర్యాపిడో సంస్థతో కలిసి మెప్మాలోని 25మంది మహిళలకు ఎలక్ట్రిక్ వాహనాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతిఇంటిలో ఒక మహిళ వ్యాపారవేత్త ఉండాలనే సీఎం ఆకాంక్షను నెరవేరుస్తారని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ప్రతి ఇంటా మహిళా పారిశ్రామిక వేత్త



- సీఎం చంద్రబాబు ఆకాంక్షను నెరవేర్చాలి
- మంత్రి కొలుసు పార్థసారథి పిలుపు
- బాపట్లలో మహిళా దినోత్సవ వేడుకలు
- స్వయం సహాయక సంఘాలకు రుణాలు

బాపట్ల(చైతన్యరథం): మహిళలు సమాజానికి వెన్నుముక.. ఇంటి పనులు, పొలం పనులు చేసుకునే స్థాయి నుంచి నేడు కార్పొరేట్ ఆఫీసులు నిర్వహించే స్థాయికి చేరడం వారు ఎదుగుతున్న విధానానికి నిదర్శనమని సమాచారపౌర సంబంధాలు, గృహనిర్మాణ మంత్రి,జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. శనివారం రేపల్లె ఎంసీఏ హాలులో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమెరికాలో 15 వేల మంది మహిళలు కొన్ని నెలల పాటు పోరాడిన ఫలితంగా మహిళలు మార్చి 8న మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిలో ఒక మహిళ వ్యాపారవేత్త ఉండాలనే సీఎం ఆకాంక్షను నెరవేర్చేలా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.నవంబర్ నుంచి 80లక్షల మంది మహిళలకు రూ.35 వేల కోట్లతో సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని చెప్పారు. దీపం-2 పథకాన్ని అమలు చేస్తున్నామని, రూ.9 వేలకోట్లతో తల్లికి వందనం అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన సమయంలో సతీమణి భువనేశ్వరి అధైర్య పడకుండా పోరాడిన తీరును గుర్తుచేశారు. రాష్ట్రంలో మహిళల అభివృద్ధికోసం చంద్రబాబు అనేక కార్యక్రమాలు చేపట్టారని వివరించారు.అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 592 స్వయం సహాయక సంఘాలకు రూ.13.6కోట్ల చెక్కును మంత్రులు మహిళలకు పంపిణీ చేశారు. పీఎం ఈజీపీ కార్యక్రమం కింద 75స్వయం సహాయక సంఘాలకు రూ.1.95 కోట్ల చెక్కును అందజేశారు.రేపల్లె మెప్మా ద్వారా 169 స్వయం సహాయక సంఘాలకు రూ.13.5 కోట్ల చెక్కును మంత్రులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 33 మంది మహిళలను మంత్రులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, నెడ్‌క్యాప్ ఛైర్మన్ మాణిక్యాలరావు, బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ రాజశేఖర్‌బాబు,జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ప్రకాష్‌జైన్, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్.రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి కట్టుబడిన ప్రభుత్వం

**- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి ఆనం**

కనిగిరి(చైతన్యరథం): ప్రకాశంజిల్లా కనిగిరిలో శనివారం జరిగిన అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకల్లో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి, ప్రకాశం జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ మంత్రి సవిత హాజరై మహిళాసాధికారతకు సంబంధించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ మహిళా దినోత్సవ సందర్భంగా తెలుగు మహిళలందరికీ శుభాకాంక్షలు తెలుపుతు న్నానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు..మార్కాపు రంలో మహిళా దినోత్సవం కార్యక్రమం ప్రారం భించి మహిళలకు పెద్దన్నగా నిలిచారన్నారు. ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చు కుంటూ వస్తోంది. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లేందుకు తగిన అవకాశాలు కల్పిస్తున్నట్లు మంత్రి ఆనం తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన, భద్రత, విద్యావకాశాలు పెంపొందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. త్వరలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రకాశం జిల్లా రైతన్నలకు కూటమి ప్రభుత్వం అండగా నిలబడు తుందన్నారు. కార్యక్రమంలో పలువురు మహిళా సంఘాలు, స్వయం సహాయ బృందాలు, ప్రజా ప్రతినిధులు, అధికార ప్రతి నిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతకు పెద్దపీట

**- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి డోలా**



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో మహిళా సాధికారతకు టీడీపీ ప్రభుత్వాలు తొలినుండీ పెద్దపీట వేస్తున్నాయని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి, విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. విశాఖలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డోలా మాట్లాడుతూ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత దివంగత ఎన్టీఆర్ దే అన్నారు. తరువాత చంద్రబాబు హయాంలో డ్వాక్రా సంఘాలు స్థాపించి మహిళల్ని ఆర్థికంగా బలోపేతం చేశారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో దీపం పథకం కింద 90 లక్షల మంది మహిళలకు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించామని తెలిపారు. మహిళల రక్షణ కోసం శక్తి యాప్ తీసుకొచ్చామన్నారు. మా ప్రభుత్వంలో మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే వారికి అదే ఆఖరి రోజు అవుతుందని హెచ్చరించారు. తల్లికి వందనం త్వరలో అమలు చేస్తామన్నారు. మహిళా, శిశు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.

కార్యక్రమం అనంతరం విశాఖ జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్‌తో మంత్రి డోలా సమావేశమై జిల్లాలో ప్రజా సమస్యలు, శాంతి భద్రతలపై సమీక్షించారు. కేజీహెచ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని విభాగాల డాక్టర్లు అందుబాటులో ఉండాలి, రోగులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. బీచ్‌లో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు పర్యాటకులకు భద్రత కల్పించాలన్నారు.

# వైసీపీ గొర్రెల దొంగలు

- పట్టించినా పోలీసులు విడిచిపెడుతున్నారు
- ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన పట్టాభి, కె.కె.చౌదరి

మంగళగిరి(చైతన్యరథం): తమ గొర్రెలను వైసీపీ పార్టీ వారు దొంగతనం చేస్తుండ గా తాము స్వయంగా పట్టించినా కేసు పెట్టకుండా పోలీసులు వారిని విడిచిపెడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలం కొలకల్లు గ్రామానికి చెందిన పి.జమ్మన్న ఆవేదన వ్యక్తం చేశాడు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ప్రజా వినతుల్లో దొంగలను అరెస్టు చేసి తనకు న్యాయం జరిగేలా చూడాలని వినతిపత్రం ఇచ్చారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, ఖాదీ గ్రామీణ పరి శ్రమల బోర్డు చైర్మన్ కేకే చౌదరి అర్జీలు స్వీకరించారు.

– తమ భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్నా పట్టించుకోవడం లేదని నంద్యాల జిల్లా సిరివెళ్ల మండలం వీరారె డ్డిపల్లె గ్రామానికి చెందిన తుమ్మూరు కోటిరెడ్డి ఫిర్యాదు చేశాడు. తమ వద్ద ఉన్న డాక్యు మెంట్లను పరిశీలించి భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

– యానాదులమైన తమకు భూమి అమ్ముతానని తమ వద్ద డబ్బులు తీసుకుని మోహన్‌రావు అనే వ్యక్తి మోసగించాడని చిత్తూరు జిల్లా వి.కోట మండలం రామనాథపు రం గ్రామానికి చెందిన పి.కె.సరస్వతి ఫిర్యాదు చేశారు.



– తమ భూమిని సర్వే చేసి రాళ్లు పాతాలని ఎన్నిసార్లు అధికారులకు అర్జీ పెట్టుకు న్నా సర్వేయర్లు అసలు పట్టించుకోవడం లేదని అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లి గ్రామానికి చెందిన రంగయ్య ఫిర్యాదు చేశాడు. తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

– గత వందేళ్లకు పైగా తాము వారసత్వంగా అనుభవిస్తున్న భూమికి పాస్ పుస్తకా లు ఇచ్చి తమ పేరుపై ఆన్‌లైన్ చేయాలని అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ఇమ్మ పాలెం గ్రామానికి చెందిన దుల్ల శంకరరావు వినతిపత్రం ఇచ్చాడు.

– తనకు గుంటూరు జిల్లా పెదనందిపాడులో 2.16 ఎకరాల భూమి ఉండగా రెవెన్యూ రికార్డుల్లో తగ్గించి చూపుతున్నారని ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన విద్యా ధరరావు తెలిపాడు. సరిచేయాలని ఎన్నిసార్లు అధికారులకు అర్జీ ఇచ్చినా పట్టించు కోవడం లేదని ఫిర్యాదు చేశాడు.

– మంగళగిరి పరిధిలో తమకు 1.76 ఎకరాల భూమి ఉండగా 1.40 ఎకరాలుగా తగ్గించి చూపుతున్నారని గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన రాయపాటి రాఘవమ్మ తెలిపింది. తప్పును సరిచేసి తమ భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించాలని విజ్ఞప్తి చేశారు.





# టీడీపీతోనే మహిళలకు గౌరవం



మంగళగిరి(చైతన్యరథం): ఆస్తిలో హక్కు కల్పించి నాడు అన్న ఎన్టీఆర్ మహిళలకు అండగా ఉంటే... నేడు వారికి సరైన ప్రోత్సాహం ఇచ్చి సీఎం చంద్రబాబు అన్ని విధాలా పెద్దన్నలా ఉన్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా వర్ల రామయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ పాల్గొ ని మహిళా నాయకుల చేత కేక్ కట్ చేయించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలకు గౌరవం కల్పించి అన్ని విధాలా ప్రోత్సహించి వారి అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించేలా పార్టీ కృషి చేస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీలో అనేక మంది రాజకీయంగా ఎదిగేలా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రోత్సహిం చారన్నారు. అసెంబ్లీ తొలి స్పీకర్‌గా మహిళకు స్థానం కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని తెలిపారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో ఉన్న మహిళా సిబ్బందికి వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాతర్ల రమేష్, సయ్యు ద్ రఫీ, మహిళా నాయకులు కృష్ణవేణి, రాధిక, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.



- వారికి అన్నివిధాలా రాణించేలా గుర్తింపు తెచ్చాం
- ఎన్టీఆర్ వారికి ఆస్తిలో సమాన హక్కు కల్పించారు
- పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, పట్టాభిరామ్
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో దుస్తుల పంపిణీ





# మహిళల సాధికారతే దేశ పురోగతి

• జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్



విశాఖపట్నం(చైతన్యరథం): గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో గిరిజన సహకార సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కల్పన కుమారీ ఐఏఎస్ అధ్యక్షతన జరిగిన మహిళా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అథితిగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం. ప్రతి రంగంలో మహిళలు ముందుకు వస్తూ, విజయాలను సాధిస్తున్న తీరు గర్వించదగినది. మహిళా సాధికారత కోసం ప్రభుత్వాలు అనేక విధానాలు అమలు చేస్తున్నాయి.
మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లి, సమాజ మార్పుకు దారి చూపాలి. యువతకు ఆదర్శంగా నిలవాలి" అని తెలిపారు. ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళల భద్రత, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మహిళా సాధికారతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని, యువతకు మంచి మార్గదర్శనం ఇవ్వాలని ఆయన సూచించారు. "స్త్రీ శక్తి ఎదిగితే సమాజం ఎదుగుతుంది" అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కరమే లక్ష్యం : కోళ్ల లలితకుమారి



శృంగవరపుకోట (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కరమే లక్ష్యంగా ప్రతి శనివారం ప్రజాధర్బార్ నిర్వహిస్తున్నామని నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి వ్యాఖ్యానించారు. తమ సమస్యలను విన్నపించుకోవడానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఐదు మండలాల ప్రజలు పాల్గొన్నారు. ఎస్.కోట, వేపాడ, ఎల్.కోట, కొత్తవలస, జామి మండలాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని... ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని ప్రజలు తమ సమస్యలను నేరుగా... ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి... దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి తక్షణమే వారి సమస్యల కోసం పరిష్కారం చూపించామని తెలిపారు. ప్రజా దర్బార్‌లో భాగంగా పెద్ద ఎత్తున హాజరై భూ పిర్యాదులు, కొత్త రేషన్ కార్డులు మరియు హౌసింగ్ స్కీం, ఇళ్ల స్థలాలు, రోడ్డు నిర్మాణాలు, ఎలక్ట్రికల్ మరియు ఇతరితర లాంటి సమస్యలను 25కి పైగా వినతిపత్రం రూపంలో ఎమ్మెల్యేకి స్వయంగా ప్రజలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



పార్వతీపురం (చైతన్యరథం): తమ గ్రామానికి సీసీ రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరికి గుమ్మలక్ష్మీపురం మండలం, డుమ్మంగి పంచాయతీ చెందిన కొరడగూడ గ్రామస్తులు విన్నవించారు. గ్రామంలో సీసీ రోడ్డు లేక వర్షాకాలంలో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. తమకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

# నారీ శక్తిని కీర్తించిన నేతలు... రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా మహిళా దినోత్సవం



స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకుంటే గమనం లేదు. స్త్రీ లేకుంటే అసలు సృష్టే లేదు. తల్లిగా, చెల్లిగా, భార్యగా కుటుంబ భారాన్ని మోస్తూ సర్వం త్యాగం చేస్తారు మహిళలు. అంతటి గొప్ప మహిళలకు మనసారా ధన్యవాదాలు చెప్పుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన మహిళలను సత్కరించారు. నారీ శక్తికి వందనం అంటూ కీర్తించారు. విజయనగరంలో ప్రభుత్వం నిర్వహించిన మహిళా దినోత్సవంలో హోంమంత్రి అనిత, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఆడపిల్లలే ముఖ్యమని నేటి సమాజం భావిస్తోందన్న హోంమంత్రి, మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయురాలిగా ఉన్న తనను చంద్రబాబు హోం మినిస్టర్ చేశారని అన్నారు. తన పార్లమెంట్ పరిధిలో ఎవరికైనా మూడో ఆడబిడ్డ పుడితే రూ.50వేలు డిపాజిట్ చేస్తానని ఎంపీ అప్పలనాయుడు హామీ ఇచ్చారు. అనకాపల్లిలో మహిళా అధికారులను స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ రమేశ్ సత్కరించారు. మహిళలు సమాజానికి మూలాధారమని మంత్రి డీవీబీ స్వామి అన్నారు. విశాఖ జిల్లా సిరిపురంలో మహిళా దినోత్సవంలో ఎమ్మెల్యే గంటాతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఆర్కే బీచ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ సీపీ మహిళలు అని రంగాల్లోనూ సత్తాచాటుతున్నారన్నారు. ఎమ్మెల్యే గణబాబు గోపాలపట్నంలో మహిళా పోలీసులను, నర్సులను, చిరు వ్యాపారులను సత్కరించారు. అమలాపురంలో మంత్రి అచ్చెన్న స్వయం సహాయక బృందాలకు చెక్కులు అందించారు. ఏలూరు సీఆర్‌రెడ్డి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్ మహిళల భద్రతే తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని తెలిపారు. మహిళలు, యువతుల భద్రతకు అభయ యాప్ తెచ్చినట్లు ఏలూరు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. భీమవరంలో 2కే రన్ నిర్వహించారు. కాస్మోటిక్ క్లబ్‌లో మహిళలను సత్కరించారు. విజయవాడలో 2 వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. సిద్దార్థ మహిళా కళాశాల విద్యార్థినుల నృత్యాలు, మహిళా పోలీస్ డ్రోన్ పైలెట్స్ చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. విజయవాడ జనసేన పార్టీ కార్యాలయంలో మహిళలను సత్కరించారు. నందిగామలో వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన మహిళలను ఘనంగా సన్మానించారు. గుడివాడలో సాంస్కృతిక, క్రీడా పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బహుమతులు అందజేశారు. మహిళల ఆరోగ్యానికి పెద్దపీట వేయటం ద్వారా సమాజం ఆరోగ్యంగా ఉండేలా చూస్తున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆమె ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు బాపట్ల జిల్లా కూచిపూడిలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఉమెన్స్ డే వేడుకల్లో పాల్గొన్నారు. చీరాలలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మహిళలను సన్మానించారు. నెల్లూరులో కస్తూర్బా కళాక్షేత్రంలో జరిగిన వేడుకల్లో మంత్రి ఫరూక్ పాల్గొన్నారు. అనంతపురంలో అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాలలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. మహిళ హక్కుల గురించి వక్తలు వివరించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. ఉరవకొండలో ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. రాయదుర్గంలో మెప్మా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కర్నూలులో మహిళలను ఎంపీ బస్తిపాటి నాగరాజు సన్మానించారు. కర్నూలు కలెక్టరేట్‌లో మహిళా ఉద్యోగుల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన షీ బాక్స్‌ను కలెక్టర్ రంజిత్ బాషా ప్రారంభించారు.

# మహిళా హోంగార్డు ఇంటికి వెళ్లిన హోంమంత్రి అనిత



విజయనగరం (చైతన్యరథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత అనుకోని అతిథిలా ఓ మహిళా హోంగార్డు ఇంటికి వెళ్లారు. విజయనగరం జిల్లా పోలీసు క్వార్టర్స్లో నివాసం ఉంటున్న సీనియర్ మహిళా హోంగార్డు ప్రమీల ఇంటికి వెళ్లి.. ఆమెకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్రమీల, ఆమె కుటుంబసభ్యులతో కాసేపు ముచ్చటించిన హోంమంత్రి అనిత.. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా హోంగార్డుకు చీర, పండ్లు అందజేశారు. మంత్రి వెంట ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు ఉన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఠారెత్తిస్తున్న ఎండలు



అమరావతి (చైతన్యరథం): ఈ ఏడాది వేసవి ప్రారంభంలోనే ఎండలు ఠారెత్తిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు రికార్డ్ స్థాయిలో నమోదు అవుతుండగా.. కొన్నిప్రాంతాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. ఉదయం నుంచే ఎండ ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ ఏడాది వేసవి ప్రారంభంలోనే ఎండలు ఠారెత్తిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు రికార్డ్ స్థాయిలో నమోదు అవుతుండగా.. కొన్ని ప్రాంతాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. ఉదయం నుంచే ఎండ ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రతీ రోజు ఉష్ణోగ్రతలు పెరిగిపోతూనే ఉన్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. 36 నుంచి 40 డిగ్రీల మధ్య పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది. శనివారం, ఆదివారం, సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు సాధారణము కంటే 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. శనివారం, ఆదివారం, సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు సాధారణము కంటే 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. శనివారం, ఆదివారం, సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు సాధారణము కంటే 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. అని.. అమరావతి వాతావరణ కేంద్రం సంచాలకులు ప్రకటనలో తెలిపారు.

# సర్వం మహిళా మూర్తులే... పలువురు మహిళలను సన్మానించిన ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం) : సర్వం మహిళా మూర్తులేనని వారులేనిదే సృష్టి లేదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట పంచాయితీ కార్యాలయంలో ఎమ్మెల్యే సత్యానందరావు మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యత్ర నార్యస్తు పూజ్యంతే రమన్తే తత్ర దేవతా అంటే స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలు ఉంటారు అని తెలిపారు. అలాంటి స్త్రీలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. అమ్మగా, సోదరిగా, భార్యగా మగవారి జీవితానికి తోడుగా ఉండే స్త్రీకి ఈ రోజు ఒక్కరోజే కాదు ప్రతి రోజూ మహిళా దినోత్సవమే అని తెలియజేస్తున్నానని తెలిపారు. మహిళలకు తగిన గౌరవం, మర్యాద, గుర్తింపు ఇవ్వమడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యం, విద్యకు మూలమైన సరస్వతీ అమ్మవారు కూడా మహిళే అని వివరించారు. మహిళల అభివృద్ధి కోసం ఎన్నికలకు ముందు మహాశక్తి పథకాలు ప్రవేశపెట్టామని తెలిపారు. మహిళలు ఉద్యోగం చేస్తారని, కుటుంబాన్ని చూసుకుంటారని చెప్పారు. మన దేశానికి మూలమైన రాష్ట్రపతి కూడా మహిళే అని, మన రాష్ట్ర శాంతి భద్రతలను కాపాడే బాధ్యత కూడా ఒక మహిళా మంత్రి హెూమ్ మంత్రి వంగలపూడి అనిత, దేశ ఆర్థిక వ్యవస్థను నడిపే నిర్మలా సీతారామన్ మహిళ అని గుర్తు చేశారు. మహత్తరమైన శక్తి ఉన్న మహిళా లోకానికి నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గంలో పలు ప్రభుత్వ మరియు ఇతర కార్యాలయాల్లో సేవలు అందిస్తున్న మహిళలకు సత్యానందరావు,ఆకుల రామకృష్ణ లు కలసి దుశ్శాలువాలతో సత్కరించారు. అలాగే మేమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుటుంబ సాధికార సారథుల ఎంపికపై నాయకులకు జీవీ దిశానిర్దేశం



వినుకొండ (చైతన్యరథం): నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రేణులంతా కుటుంబ సాధికార సారథుల కార్యక్రమాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని, పార్టీలో, ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులకు అదే గీటురాయిగా ఉంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. తెలుగుదేశంపార్టీలో కొత్తగా శ్రీకారం చుడుతున్న ఆ వ్యవస్థలో ప్రతి 60 ఓటర్లకు సాధికార సారథులు ఇన్‌ఛార్జులుగా ఉంటారని తెలిపారు. ఆదివారం నుంచి ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంపై శనివారం వినుకొండలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పలువురు నాయకులతో సమావేశం నిర్వహించారు. కుటుంబ సాధికార సారథుల ఎంపికపై వారందరికీ దిశానిర్దేశం చేశారు. సాధికార సారథులుగా మహిళలకూ సమ ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. ప్రతి 60 మంది ఓటర్లకు ఒక పురుషుడు, ఒక మహిళ ఇన్‌ఛార్జులుగా ఉండాలని అన్నారు. తనతో సహా రాష్ట్రంలోని ముఖ్యమైన నాయకులంతా కేఎస్ఎస్ సభ్యులుగా.. క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల్లో ఏదో ఒక దానికి కన్వీనర్‌గా ఉండాల్సిందేనని ఇప్పటికే చంద్రబాబు స్పష్టంచేశారని తెలిపారు. కేఎస్ఎస్‌లుగా ఎంపికైన వారు... వారికి కేటాయించిన 60 మంది యోగక్షేమాలు పట్టించుకుంటూ, వారంతా పార్టీ కోసం పనిచేసేలా చూడాలన్నారు. అలా చేసిన వారే తర్వాత పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల్లో పొందేందుకు అర్హులవుతారని పేర్కొన్నారు. అలానే కేఎస్ఎస్‌లుగా ఎంపిక చేసే వారు తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఆదివారం నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని ఈనెల 20వ తేదీ లోపు పూర్తి చేసి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయానికి పంపించాల్సి ఉంటుందన్నారు.

# మున్సిపాలిటీల ఆర్థిక పరిపుష్టికి ప్రభుత్వం చర్యలు : ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం (చైతన్యరథం): తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర పురపాలక , పట్టాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరయ్యారు. తొలుత మంత్రి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మార్చి 12 నుంచి 15వ తేదీ లోపు అమరావతి నిర్మాణ పనులు ప్రారంభం చెయ్యడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికల కమిషన్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఎత్తివేయడంతో టెండర్లను తెరిచి కాంట్రాక్ట్ సంస్థలను ఎంపిక ప్రక్రియకి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రెండు రోజుల్లో అథారిటీ అనుమతితో కాంట్రాక్ట్ ఏజెన్సీలకు జారీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. మున్సిపాలిటీల వొచ్చే ఆదాయాన్ని వాటికే చెందేలా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడం జరిగిందని, 2025 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఏ మున్సిపాలిటీ ద్వారా సమకూర్చుకునే ఆదాయం వాటికే చెందేలా నిర్ణయం తీసుకోవడంపై రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు తెలిపారు.

# మహిళల భాగస్వామ్యం లేనిదే మనుగడ సాధ్యం కాదు : వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): అన్ని రంగాల్లో 60% భాగస్వామ్యం ఇవ్వడమే కాక.... మహిలమ్మ తల్లుల ప్రగతికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. పట్టణంలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం పాల్గొన్నారు. ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ మరియు రైల్వే స్టేషన్ రోడ్డులోని ఎస్కేపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే రాము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... మహిళల ఎదుగుదలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందన్నారు. ఆడపిల్లల ఉన్నతికి చేసే కార్యక్రమాలలో తాను భాగస్వామ్యం అవుతాననీ పేర్కొన్నారు. తల్లి మాదిరిగానే కుటుంబంలోని సమాజంలోని మహిళలను గౌరవించడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే రాము అన్నారు. ముఖ్యంగా కుటుంబంలోని మహిళలకు స్వతంత్రం ఇచ్చి వారికి ఆసక్తి ఉన్న రంగంలో ఎదగడానికి మనం ఆసరా ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రధానంగా ఆడపిల్లల చదువులు ప్రతి తల్లిదండ్రులు తప్పకుండా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలో అనేక అంతర్జాతీయ గుర్తింపు పొందిన కంపెనీలు మహిళల సారథ్యంలో నడుస్తున్నాయి అంటే వారి ప్రతిభ ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రపంచం ఇంత ముందుకు పోతున్న దురదృష్టవశాత్తు ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఇంటర్ విద్య తర్వాత పెళ్లిళ్లు చేయడం, అనాగరికం.. దురాచారంతో సమానమని ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు.

# అభివృద్ధిలో ఆదర్శంగా నిలపడమే లక్ష్యం..

● ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి



ఏలూరు (చైతన్యరథం): జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపడమే లఖ్యంగా తాను పనిచేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు పట్టణ పరిధిలో జన్మభూమి పార్క్ సమీపంలో రూ.20.50 లక్షలు ఎంపీ నిధులతో చేపడుతున్న బీసీ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నూతన నిర్మాణానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శనివారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ నూర్జహాన్ పెదబాబు, జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీ మహేష్ కుమార్ మీడియా సమావేశంలో ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం ప్రతి ఏటా ఎంపీ కోటా కింద మంజూరు చేసే రూ.5 కోట్లను దీర్ఘకాలిక అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయిస్తున్నట్లు ఎంపీ మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఐదేళ్లలో దాదాపు రూ.25 కోట్లు ఎంపీ నిధులతో అభివృద్ధి చేపట్టేందుకు వీలుందని ఎంపీ తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి నిధులు కేటాయించినట్లు ఎంపీ మహేష్ కుమార్ వెల్లడించారు. అనంతరం యాదవ సంఘం నాయకులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. అడిగిన వెంటనే కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణానికి నిధులు కేటాయించిన ఎంపీ మహేష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

●గోరంట్ల నివాసంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ తమ ఉనికిని, ప్రతిభను చాటుకోవడంతో పాటు వివిధ రంగాలను శాసిస్తున్నారని రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్ పేర్కొన్నారు. రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశానుసారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గోరంట్ల నివాసం నందు రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి హాజరైన డాక్టర్ రవిరామ్ కిరణ్, మండల టీడీపీ అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు మార్ని వాసుదేవ్ మాట్లాడుతూ... మహిళలు కుటుంబ వ్యవహారాలను చక్క బెట్టడమే కాకుండా, ఉద్యోగాలు చేస్తూ తమ శక్తిని నిరూపించుకుంటూ మహిళలు అబలలు కాదు సబలలు అని చాటిచెబుతున్నారని పేర్కొన్నారు. సంఘంలో ఎన్నో ఆటుపోట్లు, అవాంతరాలను ఎదుర్కొంటూ, కుటుంబ భారాన్ని తమ మీద వేసుకొని, పిల్లల్ని ఉన్నత చదువులు చదివించి, వారిని ఉన్నత స్థానాల్లో నిలబెట్టి పదిమందికి ఆదర్శంగా ఉంటున్నారని ప్రశంసించారు. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి మాట్లాడుతూ స్త్రీ తల్లిగా లాలిస్తుంది. సోదరిగా తోడుంటుంది. భార్యగా బాగోగులు చూస్తూ దాసిలా పనిచేస్తూ కుటుంబ భారాన్ని మోస్తూ సర్వం త్యాగం చేస్తుందని, స్త్రీమూర్తి లేకపోతే జననం, గమనం, జీవమే లేదన్నారు. స్త్రీ ఎక్కడ గౌరవించ బడుతుందో అక్కడ దేవతలు ఉంటారని స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదని తెలియజేస్తూ, కంటిపాపలా కాపాడే స్త్రీమూర్తులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత



గోపాలపురం (చైతన్యరథం): మహిళా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యతనిస్తుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా శనివారం ద్వారకాతిరుమల మండలం పంగిడి గూడెం గ్రామంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అమోఘమని, వారి సంక్షేమం కోసం మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మహిళలు మరింత ఎదిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా నేతలు పాల్గొన్నారు.

చైతన్యరథం

## మహిళల ఆర్థిక స్వావలంబనే సీఎం చంద్రబాబు లక్ష్యం

**●ఎంటర్ ప్రెన్యుర్‌గా నారా భువనేశ్వరి మాకు ఆదర్శం : కేశినేని జానకీ**



విజయవాడ (చైతన్యరథం): మహిళలు ఆర్థికంగా ఎదగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయి. ప్రతి కుటుంబంలో ఒకర్ని ఎంటర్ ప్రెన్యూర్‌గా తయారు చేయాలనే ఆశయంతో సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకిలక్ష్మీ తెలిపారు. మహిళలను ప్రోత్సహించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎమ్.ఎస్.ఎమ్.ఈ రంగంలో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు లోన్స్ తీసుకునే మహిళలకు 45 శాతం సబ్సీడీ అందిస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం బ్రాహ్మణ వీధిలోని ఎస్.ఆర్. కన్వెన్షన్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. సభ అనంతరం కేశినేని జానకి లక్ష్మీని తెలుగు మహిళా నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా కేశినేని జానకీ లక్ష్మీ మాట్లాడుతూ... మహిళలుసాధికారతను సాధించే దిశగా అడుగువేయాలన్నారు. మహిళల శక్తి అనంతం. స్త్రీ తల్చుకుంటే ఏమైనా సాధించగలదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం కష్టపడుతుంటే..ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఎంటర్ ప్రెన్యుర్ గా మారి కుటుంబంతో పాటు వ్యాపారాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. నారా భువనేశ్వరిని ఆదర్శం తీసుకుని మహిళలందరూ ఎంటర్‌ప్రెన్యూర్‌గా మారాలన్నారు. మహిళలకు ఎమ్.ఎస్.ఎమ్.ఈ రంగంలో లోన్స్ అందించే అంశం గురించి అవగాహన పెంచేందుకు ఎంపి కేశినేని శివనాథ్ నగర పరిధిలోని అన్ని డివిజన్స్‌లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయించారని తెలిపారు. డ్వాక్రా, మెప్మా మహిళా సంఘం సభ్యులతో పాటు మహిళలందరూ ఆర్థికాభివృద్ధి సాదించేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ అందించే సహాయ సహకారులను అందుకోవాలని పిలుపునిచ్చారు.

## మంగళగిరి పట్టణంలో రూ.80 వేల ఎల్వోసీ చెక్కు అందజేత

**●మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో అందజేసిన స్థానిక నాయకులు**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి పట్టణం ఇస్లాంపేటకు చెందిన షేక్ జానియా బేగం అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరులోని విజయశ్రీ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 80 వేల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌వోసీ) మంజూరైంది. శనివారం టీడీపీ నాయకులు బాధితురాలి ఇంటికి వెళ్లి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, 13వ వార్డు అధ్యక్షులు షేక్ అమీర్, షేక్ జిలాని, షేక్ రజాక్, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రీడలతోపాటు శరీర దృఢత్వం కూడా ముఖ్యం

**● ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్**



పెనమలూరు (చైతన్యరథం): యువతకు క్రీడలతోపాటు శరీర దృఢత్వం కూడా ముఖ్యమేనని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు. శనివారం పెనమలూరు నియోజకవర్గం, గంగూరు గ్రామంలో సిద్దు వగలగని, సమతా వగలగని వార్ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ అండ్ ఫిట్నెస్ క్లబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో యువతకు క్రీడలతోపాటు శరీర దృఢత్వం కూడా చాలా ముఖ్యమని, మనం ఆరోగ్యంగా ఉంటేనే ఏ పనినైనా సాధించడానికి అవకాశం ఉంటుందని, దానిలో భాగంగానే స్పోర్ట్స్ సెంటర్లు మరియు జిమ్ లు ఏర్పాటు చేయడం మంచి పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి అబ్దుల్ సగిర్, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి కుప్పాల వెంకటసుబ్బయ్య (కడప), అబ్దుల్ జహీర్, అబ్దుల్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల్ని పురుషులతో సమానంగా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబుదే

**● డ్వాక్రా గ్రూపులు దేశానికే ఆదర్శంగా నిలిచాయి : ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): మున్సిపల్ కౌన్సిలర్స్‌లో ఎక్కువ మంది మహిళలు ఉండటం గర్వించాల్సిన విషయమని, సృష్టికి మూలమైన స్త్రీమూర్తులందరికీ హృదయపూర్వక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు, పేరుపేరునా మహిళలకు అభినందనలు తెలియచేస్తున్నానని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. చిలకలూరిపేట మున్సిపల్ కౌన్సిలర్స్‌గా గతంలో 8 మంది గెలిస్తే, వారిలో 7 గురు మహిళలే ఉన్నారని, అందరూ కూడా గొప్ప పోరాట పటిమ ప్రదర్శించేవారే కావడం సంతోషించాల్సిన విషయమన్నారు. పురుషులతో సమానంగా అన్ని సాధించాలనే సత్సంకల్పంతో రాష్ట్ర మహిళలు అన్నిరంగాల్లో ముందుకు సాగుతున్నారని, వారిని అమితంగా గౌరవించే నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని పుల్లారావు తెలిపారు. ఆయన ముందుచూపుతో ఆలోచించి డ్వాక్రాసంఘాలు ఏర్పాటుచేసి, కుటుంబాలే మహిళలపై ఆధారపడే పరిస్థితి తీసుకొచ్చారని మాజీమంత్రి చెప్పారు. దేశం గర్వించే స్థాయిలో ఆంధ్రప్రదేశ్ డ్వాక్రా మహిళలు తమ పనితీరుతో ముందుకు సాగుతున్నారన్నారు. మహిళల్ని ఆర్థికంగా, సామాజికంగా అగ్రస్థానంలో నిలిపేలా, పారిశ్రామికవేత్తులగా వారు ఎదిగేలా చంద్రబాబు ఎంతో చొరవ తీసుకున్నారన్నారు. తెలుగు యువతులు ఐటీ సహా, అన్ని రంగాల్లో ప్రపంచస్థాయిలో రాణించడానికి కారణం చంద్రబాబు దూరదృష్టేనన్నారు. డ్వాక్రా మహిళలు తమ ఉత్పత్తుల్ని ఆన్ లైన్లో విక్రయించే కార్యక్రమాన్ని నేడు ముఖ్యమంత్రి ప్రారంభించడం అభినందించాల్సిన విషయమన్నారు. చంద్రబాబు ఆలోచనలే రాష్ట్రానికి పెద్ద పెట్టుబడి అని, ఆయన పాలనకు మోదీ సహాయసహకారాలు లభించడం, పవన్ కల్యాణ్ చేదోడుగా నిలవడం రాష్ట్రానికి శుభసూచకమన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా డ్వాక్రా గ్రూపుల్ని ప్రోత్సహిస్తున్నామని, డ్వాక్రామహిళలు కూడా రాష్ట్రాభివృద్ధికి తగిన సహాయ సహకారాలు అందించాలని ప్రత్తిపాటి సూచించారు.

## మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

పెడన (చైతన్యరథం): మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, సంపూర్ణ మహిళా సాధికారత సాధించే దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. శనివారం నియోజకవర్గం గూడూరు మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దేనని, చంద్రబాబునాయుడు డ్వాక్రా సంఘాలు స్థాపించి మహిళల్ని ఆర్థికంగా బలోపేతం చేశారని అన్నారు. దీపం పథకం కింద 90 లక్షల మంది మహిళలకు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడం జరిగిందని, మహిళల రక్షణ కోసం శక్తి యాప్ తీసుకొచ్చామన్నారు. తల్లికి వందనం త్వరలో అమలు చేస్తామని, మహిళా శిశు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు.



## లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేస్తాం : తంగిరాల సౌమ్య

నందిగామ (చైతన్యరథం): ఆడబిడ్డలు అభివృద్ధిలో భాగస్వామ్యం కాకపోతే చులకనగా చూసే అవకాశం ఉంటుందని.. ఆర్థికంగా సమాజంలోపైకి వచ్చేందుకు, ఆడబిడ్డల గౌరవం పెంచేందుకు డ్వాక్రా సంఘాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకొచ్చినట్లు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. నందిగామ పట్టణం బాబు జగజీవన్‌రావ్ కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమి నేతలు మరియు అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలతో తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... మహిళలు తమ ఊర్లోనే కూర్చుని డబ్బులు సంపాదించే విధానానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుడుతుందన్నారు. డ్వాక్రా సంఘాలు, మెప్మా సంఘాల వారికి మెరుగైన జీవన ప్రమాణాలు ఇచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తారని తెలిపారు. ఆడబిడ్డల కష్టం తీర్చేందుకు దీపం పథకం తీసుకొచ్చామన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తామన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తామని చెప్పారు. ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా మహిళలు ఎదగాలన్నారు. ఆడబిడ్డలుసంపాదించేందుకు డ్వాక్రా ప్లాట్ ఫామ్ సృష్టించారని, మహిళల గౌరవాన్ని పెంచుతామని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలకు ఈగల్ వ్యవస్థ తీసుకువచ్చారని, ఆడబిడ్డలపై వేధింపుల కట్టడికి శక్తి యాప్ తీసుకవచ్చామని శక్తి యాప్‌లో మెసేజ్ పెడితే 8 నిమిషాల్లో వెదుక్కుంటూ వస్తారని తెలిపారు. అనంతరం స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.



## ట్రాఫిక్ ఫ్రీ సిటీగా నగరాన్ని నిలుపుతాం : పెమ్మసాని చంద్రశేఖర్



గుంటూరు (చైతన్యరథం): నగరంలో రోజు రోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్‌ను తగ్గిచేందుకు వీలుగా రోడ్లను, బ్రిడ్జిలను వెడల్పు చేస్తున్నామని, అభివృద్ధి పనులకు ప్రతిఒక్కరూ సహకరించాలని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. శనివారం శ్రీనివాస్ నగర్, డొంక రోడ్డులో గల మూడు రైల్వే వంతెనల పనులు పూర్తి అయిన సందర్భంగా ఆ రహదారిని ప్రారంభించారు. ప్రస్తుతం రెండు వరుసలుగా ఉన్న రైల్వే లైనును నాలుగు లైన్లుగా మార్చబోతున్నారని, అందులో భాగంగానే ఈ మూడు వంతెనలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ మూడు వంతెనలను అభివృద్ధి చేయడం వల్ల రైల్వే ప్లాట్ ఫామ్‌లు పెరిగి సరైన సమయానికి రైలు రాకపోకలకు సాగించేందుకు వీలుగా ఉంటుందన్నారు. శంకర్ విలాస్ వంతెన వచ్చే నెల ఏప్రిల్‌లో ప్రారంభించినప్పుడు ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాల్సి ఉంటుంది కనుక... ఈ మూడు వంతెనల రోడ్డు కూడా గుంటూరు ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. పనులు చేపట్టిన సమయంలో అనుకోకుండా డ్రెయిన్లు పగిలి పనులు కొంత ఆలస్యం అయ్యాయని... సమన్వయంతో పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. రూ.5.80 కోట్ల నిధులతో పూర్తి చేసిన ఈ పనులను రైల్వే అధికారులకు మున్సిపల్ కమిషనర్‌కి, ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, గల్లా మాధవికి పార్టీ నాయకులకు పెమ్మసాని చంద్రశేఖర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం



చంద్రగిరి, (చైతన్యరథం): మండలంలో జరిగిన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు అధికారులు, మహిళలు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 710 స్వయం సహాయక సంఘాలకు పావలా వడ్డీ ద్వారా సుమారు 4 కోట్ల 35 లక్షల 91 వేల రూపాయలు మంజూరు చేశారు. మండలంలోని సంఘ మిత్రలందరికీ ఎమ్మెల్యే పులివర్తి సభా వేదికపై సన్మానం చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వయం సహాయకసంఘ సభ్యులకు చెక్కును అందించారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు పాలనలో మహిళలకు గౌరవ, మర్యాదలతో పాటుగా వారి ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు దక్కుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మహిళలపై అఘాయిత్యాలు, దౌర్జన్యాలు ఎలా జరిగాయో ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు.



## కావలిలో...

కావలి, (చైతన్యరథం): – కావలి బృందావన కళ్యాణ మండపంలో టీడీపీ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డికి మెప్మా, ఐసీడీఎస్ తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు ఘన స్వాగతం పలికారు. సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి పరిశీలించారు. వృత్తిలో నిబద్ధత ప్రతిభ కనబరిచిన మహిళలను సత్కరించారు. మహిళా మణులుతో కలిసి కేక్ కట్ చేశారు. 120 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజ్ చేయబడిన స్త్రీనిధి రూ..60,65,00,000/– లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. మహిళా సంఘాలకు త్వరలో రెండు ఎకరాల స్థలం కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. – మహిళా ఆర్థిక స్వావలంబనకు స్టాల్స్ ఏర్పాటు చేసి వారి ఉత్పత్తులు విక్రయానికి కృషి చేస్తామన్నారు. నమ్మకంతో వేసిన ఓటును వృధా కానివ్వనన్నారు. కావలిని పారిశ్రామికంగా అభివృద్ధి చెందించడమే తన లక్ష్యం అన్నారు.

## నెల్లూరు టీడీపీ కార్యాలయంలో...



నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు పనబాకలక్ష్మి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

సభకు అధ్యక్షత వహించిన నెల్లూరు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి కోమరి విజయ, ముఖ్య అతిథులుగా విచ్చేసిన నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు మరియు వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్ షేక్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నూడా ఛైర్మెన్, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ శ్రీమతి తాళ్లపాక అనురాధ, నగర మహిళా అధ్యక్షురాలు రేవతి..పులిమి శైలేజారెడ్డి బీవీ లక్ష్మి ,గోడ పద్మ,శ్రీదేవి, మంగమ్మ, ప్రమీలమ్మ, నెల్లూరు రూరల్ మహిళా అధ్యక్షురాలు వనజ రెడ్డి, కందుకూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దివి సౌభాగ్యం, ఆత్మకూరు మహిళా అధ్యక్షురాలు మంజుల, ప్రమీలమ్మ,శ్రీలక్ష్మి, అంగన్వాడి మహిళా ప్రెసిడెంట్ స్వాతి, తదితరులు పాల్గొన్నారు. కోవూరు నియోజకవర్గం శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ నియోజకవరర్గాల నుండి విచ్చేసిన మహిళా నాయకులు పాల్గొన్నారు.

## చిత్తూరులో,,



చిత్తూరు, (చైతన్యరథం): మహిళా దినోత్సవం రోజే కాకుండా ప్రతిరోజు మహిళా దినోత్సవంగా జరుపుకోవాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో ఐసీడీఎస్, మెప్మా, జిల్లా మహిళా సమాఖ్య సంయుక్తంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ మహిళలందరూ ప్రతి రోజున మహిళా దినోత్సవం గా జరుపుకునే విధంగా గౌరవంగా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని తెలిపారు. నగర మేయర్ అముద మాట్లాడుతూ... ఆడపిల్లలు పుడితే భాధ పడే స్థాయి నుంచి ఆడపిల్లలు పుడితే గర్వించే స్థాయికి వచ్చామన్నారు. పూతల పట్టు శాసనసభ్యులు కె.మురళీమోహన్ మాట్లాడుతూ మహిళలు మనోధైర్యంతో బతకాలని కనికరంతో కాదని, ఆనాడు గౌరవ స్వర్గీయ నందమూరి తారక రామారావు మహిళలకు పురుషులతో పాటు సమానంగా ఆస్తి హక్కు కల్పించారనన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. చుడా చైర్మన్ కటారి హేమలత మాట్లాడుతూ, ప్రతి పురుషుడికి మహిళ ఒక తల్లిగా, ఒక చెల్లిగా, ఒక భార్యగా, ఒక అక్కగా ప్రత్యేక స్థానంలో ఉంటుందని తెలిపారు. జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ భారతి మాట్లాడుతూ మహిళ ఆత్మవిశ్వాసం, మనోధర్యంతో కష్టపడుతూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. డిసిహెచ్ ఎస్ వరలక్ష్మి మాట్లాడుతూ మహిళలు చదువులో రాణించాలన్నారు. డిఎంహెచ్ ఓ సుధారాణి మాట్లాడుతూ.... ఆడపిల్లలకు వారి తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే ఆత్మరక్షణ చేసుకునే విధంగా మార్షల్ ఆర్ట్స్ వంటి శిక్షణలు నేర్పించాలనాన్నరు. టీడీపీ రాష్ట్ర మహిళా విభాగం వైస్ చైర్మన్ వై వి రాజేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి పదంలో ముందడుగు వేసేలా చర్యలు తీసుకుంటుందన్నారు. ఉత్తమ పని తీరు కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డి ఆర్ డి ఏ ద్వారా 576 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రూ.97 కోట్ల 72 లక్షలు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా 3740 మంది పట్టణ స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ. 28.93 కోట్లు చెందిన మెగా చెక్కును జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలోమెప్మా పీడీ రవీంద్రబాబు,సమగ్ర శిక్ష ఏపిసి వెంకటరమణ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య, సంబంధిత శాఖల అధికారులు పెద్ద ఎత్తున స్వయం సహాయక సంఘ మహిళలు పాల్గొన్నారు.

## కనిగిరిలో



కనిగిరి, (చైతన్యరథం): ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేకంగా హాజరయ్యారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి, సీనియర్ తెలుగు మహిళలను సన్మానించారు. మహిళా సాధికారత, స్వావలంబన దిశగా ప్రభుత్వ కార్యక్రమాలపై ఎమ్మెల్యే గారు ప్రాముఖ్యతను తెలియజేశారు. మహిళల భవిష్యత్తు అభివృద్ధికి తగిన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు సహాయాన్ని అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు, టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

## మనుబోలులో....



మనుబోలు, (చైతన్యరథం): ఎస్సీ హాస్టల్ విద్యార్థినులకు టిడిపి నాయకులు సానే వెంకటరమణయ్య, శివుడు రాజా గౌడ్, సహకారంతో ఆట వస్తువులను శనివారం హాస్టల్ వార్డెన్‌కు అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రామకృష్ణయ్య, మనుబోలు ఎస్సై రాకేష్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలనే ఉద్దేశంతో ఆట వస్తువులను పంపిణీ చేసిన టిడిపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. అదేవిధంగా ఆటవిడుపు కొరకు చెస్, క్యారమ్స్ వాలీబాల్, వంటి ఆట వస్తువులు టెన్త్ క్లాస్ ఎగ్జామ్‌కు సంబంధించి కిటు అందించారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల రామిరెడ్డి. పచ్చిపాల చెంద్రశేఖర్ రెడ్డి, రాయపాటి కిరణ్ కుమార్ సూరిశెట్టి నాగేశ్వరరావు,చల్ల గిరి ప్రసాద్ పద్మనాభ రెడ్డి, ఉడతా విజయ్. బండికట్టు రవి, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరులో....



పలమనేరు, (చైతన్యరథం): మహిళలు మరింత చైతన్యవంతులుగా రాణించాలని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. మొట్ట మొదట మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలను తెలియజేశారు. ప్రతి ఇంటిలో ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని సరళమైన విధానాలతో అన్ని రకాల ప్రోత్సాహకాలు, సబ్సిడీ రుణాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. తల్లికి వందనం పేరుతో ప్రతిబిడ్డకు చదువుకోవడానికి 15000/– రూపాయలు త్వరలో చెల్లిస్తుందని పేర్కొన్నారు...

ప్రభుత్వ పథకాలన్నీ మహిళలకు అందేలా తెలుగుదేశం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇలా అన్ని ప్రభుత్వ పథకాలల్లో మహిళలకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని అన్ని అవకాశాలను అందిపుచ్చుకొని మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా రాణించాలని కోరారు. అనంతరం పట్టణ స్వయం సహాయక సంఘలకు రూ. 10.58 కోట్ల మెగా చెక్ ను అందజేశారు. తదనంతరం పలువురు వివిధ రంగాలల్లో రాణించిన మహిళలను ఆయన సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమాల్లో పలమనేరు బాలాజీ కో ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి, మెప్మా మేనేజర్ బాబా లతో పాటు కౌన్సిలర్లు సునీతా నాగరాజు, కిరణ్, కుమార్ మరియు టీడీపీ నాయకులు కుట్టి, గిరిబాబు, సురేష్, ఖాజాపీర్,చాంద్ భాషా, మదన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పొదలకూరులో....



పొదలకూరు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పొదలకూరు గ్రామంలోని గోసు శ్యామలమ్మ గారిని మాజీ సర్పంచ్ , గత 30 సంవత్సరాలుగా ఆధ్యాత్మికంగా పులి శేషమ్మ గారు రామ మందిరంలో సేవ చేస్తున్నారు, అలాగే గంగమ్మ గుడిలో 6సంవత్సరాలుగా ఆధ్యాత్మికంగా కండే పద్మమ్మ గారు సేవ చేస్తున్నారు, వీరందరినీ ఈ రోజు శాలువాలతో సత్కరించి స్వీట్స్ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు, అమర్తలూరు చెంచయ్య, పిన్నెల ప్రభాకర్, కొప్పురావూరి మణిస్వామి, అకులూరు విజయ, చిట్లూరీ సుబ్రహ్మణ్య స్వామి, ఫైడా కామేష్ , గుజ్జం మీరా మధు పాల్గొన్నారు,

## మదనపల్లెలో...



మదనపల్లె, (చైతన్యరథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో వికలాంగులైన మహిళలను గౌరవిస్తూ శాలువా కప్పి పూలమాలవేసి శుభాకాంక్షలు తెలిపారు.. అన్నమయ్య జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రెడ్డి ఆధ్వర్యంలో మదనపల్లి నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగుల ఇళ్ల పట్టాల ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే షాజహాన్‌కు నియోజకవర్గ దివ్యాంగుల కమిటీ సభ్యులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటరమణా నాయుడు. టౌన్ అధ్యక్షుడు రెడ్డి బాబు. రూరల్ అధ్యక్షుడు నరసింహులు. రెడ్డమ్మ. సుజాత. రమణమ్మ. పెదరెడ్డప్ప. రామసముద్రం మండల అధ్యక్షుడు శ్రీనివాసులు. నిమ్మలపల్లి మండల అధ్యక్షుడు విశ్వనాథ్. విజయ్ కుమార్. నాగరాజా. సునీల్. చంద్రశేఖర్. మా తోటి దివ్యాంగులు పాల్గొన్నారు.

# మహిళా మూర్తికి అఖండ నీరాజనాలు









అనంతపురం, (చైతన్యరథం): కేన్సర్ తో ఇక ఏ మహిళ కూడా మరణించకూడదని.. ఈవిషయంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం జేఎన్టీయూ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ వినోద్ కుమార్, శిక్షణా కలెక్టర్ వినూత్న, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఆర్టీసీ ఛైర్మెన్ పూల నాగరాజుతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా ఆడిటోరియం ఆవరణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఆమె పరిశీలించారు. కొన్ని స్టాల్స్ ను సునీత ప్రారంభించారు. ఆ తర్వాత నిర్వహించిన కార్యక్రమంలో ఆమె జిల్లాతో పాటు రాష్ట్రంలోని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఒక మహిళ ఎన్నో కష్టాలు తట్టుకుని జీవితంలో ముందుకెళ్తుందన్నారు. అయితే కొన్ని సార్లు ఎదురయ్యే పరిస్థితులతో కుంగిపోతుంటారన్నారు. ఇందుకు నా జీవితం ఒక ఉదాహరణ అన్నారు. ఒకప్పుడు పరిటాల రవి భార్యగా వంటింటికి మాత్రమే పరిమితమయ్యానన్నారు. ఆ రోజు రవి హత్య తరువాత అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అప్పట్లో నాకు కనీసం ఏ విషయమూ తెలిసేది కాదని.. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు, పెనుకొండ, రాప్తాడు నియోజకవర్గ ప్రజలు వెన్ను తట్టి ప్రోత్సహించారన్నారు. నామినేషన్ వేసే సమయంలో కూడా ఏడు గురిని చంపారని ఆ శవాల మధ్యనే తాను ముందుకెళ్లాల్సి వచ్చిందన్నారు. అప్పటి నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని.. మంత్రిగా కూడా పని చేశానన్నారు. నమ్ముకున్న ప్రజల కోసం అన్నీ భరించి ముందుకెళ్తున్నానన్నారు. మీరు కూడా జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా ముందుకే వెళ్లాలన్నారు. మహిళలకు సమాన అవకాశాలు ఉండాలని ఆ రోజు ఎన్టీఆర్ పరితపించారని.. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళాభ్యున్నతి కోసం మరింత కృషి చేశారన్నారు. ఇటీవల జిల్లాలో చాలా మంది మహిళలు క్యాన్సర్ బారిన పడి చనిపోతున్న సంఘటనలు బాధ కల్గిస్తున్నాయన్నారు. గతంలో వీటిపై అవగాహన లేక ఇలాంటివి చూసేవారమన్నారు. కానీ వైద్యం ఇంత ఆధునికంగా ఉన్నా క్యాన్సర్ ను ఎదుర్కోలేకపోవడం బాధాకరమన్నారు. ఎక్కువ మంది మహిళలకు వివిధ రకాల క్యాన్సర్లు మూడు, నాలుగు స్టేజిల్లో బయటపడుతున్నాయన్నారు. అందుకే క్యాన్సర్లను ముందుగా గుర్తించేందుకు రెండు జిల్లాల కలెక్టర్లు చొరవ తీసుకొని మహిళలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. నియోజకవర్గానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

### పుట్టపర్తిలో..

పుట్టపర్తి, (చైతన్యరథం): మహిళ సాధికారతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి శ్రీనివాస కళ్యాణ మండపంలో డిఆర్ డి ఏ వెలుగు, ఐసిడిఎస్ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ చేతన్, ఎస్పీ రత్నాతో కలిసి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, మహిళా సాధికారికతోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రతి ఇంట మహిళ ఆనందంగా ఉంటే ఆ ఇంట్లో అందరూ ఆనందంగా ఉంటారని పేర్కొన్నారు. అమ్మ త్యాగం మరువలేనిదని ప్రతి మనిషి అమ్మ రుణం తీర్చుకోలేందన్నారు. మహిళలను గౌరవించినప్పుడే ఆ ఇల్లు, గ్రామం, రాష్ట్రం, దేశం బాగుంటుందని అన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావుకు ప్రతి మహిళా రుణపడి ఉండాలని అన్నారు. అందుకు కారణం మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ బిల్లు అమలు అవుతుందంటే ఎన్టీఆర్ ప్రత్యేక కృషే అన్నారు. అదే విధంగా మహిళలకు ఆస్తి హక్కు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. డి ఆర్ డి ఎ వెలుగు ఆధ్వర్యంలో 222 మహిళా సంఘాలకు 18.92 కోట్లు, 15 వేల881 మహిళలకు రూ.130.65 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ శ్రీనిధి సి ఎస్ ఎస్ బ్యాంకు రుణాలను కలెక్టర్ ఎస్పీ మాజీ మంత్రి డాక్టర్ మీదుగా మహిళా సంఘాలకు అందజేశారు. విశిష్ట సేవలు అందుకున్న మహిళలకు పురస్కారం అందజేశారు. అనంతరం ఆవరణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్డిఏ వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వరలక్ష్మి ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మావతి, డి ఎంహెచ్ఓ ఫైరోజ్ బేగం, డిపిఓ సమత పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ పట్టణ సీఐ సునీత మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, జిల్లా సమైక్య సంఘం అధ్యక్షురాలు రాజేశ్వరి, పట్టణ సంఘం అధ్యక్షురాలు పద్మావతి, శ్రీనిధి , ఏజీఎం సత్యనారాయణ రామ్మోహన్, ఈశ్వరయ్య ,వేణుగోపాల్ ఏపిఎం గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి సవిత కార్యాలయంలో..

పెనుకొండ, (చైతన్యరథం): పెనుకొండ పట్టణంలో బీసీ సంక్షేమ ఈడబ్ల్యూఎస్ చేనేత జౌలి శాఖ మంత్రి సవిత క్యాంప్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాతమ్మ, గర్ల్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతిలతా, మహిళా నాయకురాలు రమణమ్మ చంద్రకాంతమ్మ అనసూయమ్మ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ఎన్టీఆర్ విగ్రహానికి, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి సభను ప్రారంభించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళలు అందరికీ సమాన హక్కులు సమాన వేతనాలు కల్పించాలని చేసిన పోరాటాల వల్లే మహిళలు స్వేచ్ఛగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాటు చేసుకుని మహిళల్లో అన్ని రంగాల్లో రాణించడం జరుగుతుందని పేర్కొన్నారు, ప్రతి ఇంట్లో మహిళలకు సమచితస్థానం కల్పించి వారికి ఆర్థికంగా వెసులుబాటు సంక్షేమ పథకాలు ,ఆర్థిక పురోగతికి దోహదం చేస్తున్న ప్రభుత్వం NDA2 కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు, ఆనాడు ఎన్టీ రామారావు గారు మహిళలకు ఆస్తివాటలో సమానాక్కులు కల్పించి సామాజిక పెన్షన్లను 35 రూపాయలతో ప్రారంభిస్తే అనంతరం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత 200 రూపాయల పెన్షన్ నుంచి 4 వేల రూపాయలు పెన్షన్ దాకా తీసుకెళ్ళిన ఘనత చంద్రబాబు నాయుడుది, ఎన్డీఏ ప్రభుత్వానిది అన్నారు. మహిళలకు దీపం 2 పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనము పథకం ద్వారా ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు ఇచ్చే విధంగా 2025 రాష్ట్ర బడ్జెట్లో కేటాయించడం కూడా జరిగింది, ఒకేరోజు మహిళా సంఘాల ద్వారా ఐదు కోట్ల రూపాయల వ్యాపారం చేసి ప్రపంచ రికార్డు పొందడం ఆంధ్రప్రదేశ్‌లోని మహిళా సంఘాల గ్రూపులకు దక్కిందన్నారు. మంత్రి సవిత పెనుకొండ శాసనసభ సభ్యులుగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా, కడప జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఒక మహిళ ఆ స్థాయికి వెళ్లడం పెనుకొండ నియోజకవర్గం ప్రజల అదృష్టమని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు రమణమ్మ అనసూయమ్మ చంద్రకాంతమ్మ అరుణ హేమలత సుజాత శ్రీదేవి జనసేన సరన్న జనసేన జయమ్మ ఎక్స్ ఎంపీపీ అంజనమ్మ లక్ష్మీదేవి కుమారమ్మ ,రత్నమ్మ, ముత్యాలమ్మ, సువర్ణమ్మ తెదేపా కూటమి నాయకులు తెదేపా కన్వీనర్లు శ్రీరాములు, సిద్దయ్య, సిద్దలింగప్ప, నరహరి, మాధవనాయుడు, మాజీ ఎంపీపీలు కేశవయ్య, వెంకట్రాముడు, మాజీ జెడ్పిటిసి లు నారాయణస్వామి, శ్రీనివాసులు, రంగేపల్లి రమణ , డ్వాక్రా రామాంజనేయులు , సమతా ఆదినారాయణ రెడ్డి,సమతా వెంకటేశు లు,త్రివేద, బాబుల్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ అశ్వర్థ నారాయణ, నారాయణ నాయక్,కమీషనర్ సతీష్ కుమార్, మెప్మా సిఇఓ లు మురళీ కృష్ణ,సాధికాభాను, మెప్మా ఆర్పీ లు, యానిమేటర్స్, సీఐ శేఖర్ ఎస్ఐ వెంకటేశులు మహిళా కానిస్టేబుళ్లు అంగనవా టీచర్లు ఆశా వర్కర్లు డ్వాక్రా మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

### ఎమ్మిగనూరులో...

ఎమ్మిగనూరు, (చైతన్యరథం): పట్టణంలోని స్థానిక కుర్ని కళ్యాణ మండపంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి, జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జి శ్రీ రేఖ గౌడ్ పాల్గొన్నారు. ముందుగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. మహిళల ఆర్థికంగా, అన్ని రంగాల్లో ముందుండేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా తూచా తప్పకుండా అమలు చేసి తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ, మెప్మా అధికారులు, పొదుపు సంఘాల మహిళలు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అనంతపురం అర్బన్‌లో..

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మహిళా పక్షపాతిగా ఉన్నారని అనంతపురం జిల్లా మహిళా నేతలు అన్నారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన మేరకు పెద్ద ఎత్తున ఈ వేడుకల్ని ఏర్పాటు చేశారు. తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల మహిళా నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఫోన్ ద్వారా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ మహిళా నేతలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే మహిళా సాధికారత సాధ్యమన్నారు. ఎన్టీఆర్ ఆ రోజుల్లోనే ఆస్తిలో మహిళలకు సమాన వాట.. చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించారన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చి మహిళల్ని ఆర్థికంగా ఎదిగేలా చేశారన్నారు. మహిళలకు ఓ విధంగా ఆర్థిక స్వాతంత్రం తెచ్చింది చంద్రబాబేనన్నారు. మరోవైపు దగ్గుపాటి ప్రసాద్ తొలిసారే భారీ మెజార్టీతో విజయం సాధించారన్నారు. ఆయనకు అర్బన్ లో మహిళలంతా జై కొట్టారన్నారు. ఎమ్మెల్యే అయిన తర్వాత మహిళా పక్షపాతిగా ఆయన ఉన్నారన్నారు. ఎప్పుడు ఏ కష్టం ఉందన్నా అన్నలా ఆదుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో అన్ని అంశాల్లో మహిళలకు ప్రాధాన్యమిచ్చేలా చూస్తున్నారని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల కోసం ప్రత్యేక వేదిక ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి మహిళలందరూ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా కార్యకర్తలను, కూటమి మహిళా నాయకులను తెలుగు మహిళలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, మాజీ కార్పొరేటర్లు సరళ, భూలక్ష్మి, తెలుగు మహిళ నాయకులు వడ్డే భవాని, చరిత, అలివేలమ్మ, నాయుడమ్మ, మహేశ్వరి, కంఠదేవి, సుమలత, మాధవి, హసీనాబాను, దలవాయి రమాదేవి, అయేషా, బిజెపి రాష్ట్ర మహిళా నాయకులు చంద్రకళ, ప్రత్యూష, స్వాతి, జనసేన మహిళా నాయకులు మహాలక్ష్మి, శరణ్య, మంజుల, ఎమ్మార్పీఎస్ మహిళ విభాగ జిల్లా అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి, కూటమి మహిళా నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### కదిరిలో

కదిరి, (చైతన్యరథ,): పట్టణం మదనపల్లి రోడ్డు లో గల పీ.వీ.ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కదిరి ఎమ్మెల్యే గౌ శ్రీ కందికుంట వెంకట ప్రసాద్ గారు మరియు ఆర్డీవో వీవీఎస్ శర్మ, మున్సిపల్ కమీషనర్ కిరణ్ కుమార్,పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్,కౌన్సిలర్ సావిత్రమ్మ,ఆల్ఫా ముస్తఫా,టీడీపి నాయకులు బహుద్దిన్ ,మహిళా సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పెద్దయెత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ఈ స్థాయిలో భారీ విజయం సాధించిందంటే మహిళలు పెద్ద ఎత్తున ఆశీర్వదించడం వలనేనని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ పాల్గొని నియోజకవర్గ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఉండేలా చేసింది తెలుగుదేశం పార్టీనేనన్నారు. ఆ రోజు ఎన్టీఆర్ వద్ద నుంచి నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వరకు అంతా మహిళాభ్యున్నతి కోసం పాటుపడుతున్నారన్నారు. చట్ట సభల్లో, స్థానిక సంస్థల్లో మహిళలకు అవకాశం కల్పించారన్నారు. ఇంకా ఈ రిజర్వేషన్ పెంచేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ఈరోజు టైలరింగ్ లో ఉచితంగా శిక్షణ ఇచ్చి.. కుట్టుమిషన్లు పంపిణీ కూడా చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుందన్నారు. మహిళా భద్రత విషయంలో కూడా ఈ ప్రభుత్వం సీరియస్ గా ఉందన్నారు. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాల్ని సద్వినియోగం చేసుకుని.. రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళా శక్తి ముందు ఏది నిలబడదని శ్రీరామ్ వ్యాఖ్యానించారు.

# ప్రపంచలో నేనే అత్యంత ధనవంతుడిని: మోదీ



గత పదేళ్లుగా మహిళ భద్రత కోసం తమ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్ష విధించేలా చట్టాలను సవరించామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్‌లోని నవసారిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడిన ఆయన.. మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు.

"ఒక అమ్మాయి ఆలస్యంగా ఇంటికి వస్తే.. తల్లిదండ్రులు ఆమెను ప్రశ్నిస్తారు. కానీ, అబ్బాయిల విషయంలో మాత్రం అలా జరగదు. కానీ, వారిని కూడా ప్రశ్నించాలి. గడిచిన దశాబ్దంలో మహిళల భద్రత, మహిళలపై జరుగుతోన్న నేరాలను అరికట్టేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చాం. నిబంధనలు, చట్టాలు కూడా మార్చాం. అత్యాచారం వంటి తీవ్రమైన నేరాల్లో మరణశిక్ష విధించేలా చట్టాలు సవరించాం" అని ప్రధాని పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంత మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. దేశ ఆత్మ గ్రామాల్లో ఉందని గాంధీజీ చెప్పిన మాటను గుర్తు చేసిన ఆయన.. మహిళలు మన గ్రామీణ ప్రాంతాలకు ఆత్మగా దానికి జత చేయాలనుకుంటున్నానని చెప్పారు. ట్రిపుల్ తలాకకు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చి లక్షల మంది ముస్లిం మహిళల జీవితాలు నాశనం కాకుండా కాపాడామన్నారు. మహిళల సారథ్యంలోని ఎన్నో సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీర్వాదం కలిగిన తాను ప్రపంచంలోనే అత్యంత ధనికుడినని కార్యక్రమ ఆరంభంలో ప్రధాని మోదీ చెప్పారు.

# త్వరలో మహిళా సమృద్ధి యోజన అమలు చేస్తాం

**- ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం మహిళా సమృద్ధి యోజనను త్వరలోనే అమలు చేస్తామని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా పేర్కొన్నారు. ఇందులో భాగంగా అర్హులైన మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ఇందుకు సంబంధించి రూ.5100 కోట్లను కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు.

"ఎన్నికల మేనిఫెస్టో హామీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీలో పేద మహిళలకు ఆర్థిక సాయం పథకాన్ని ఆమోదించింది. ఈ పథకం అమలును పర్యవేక్షించేందుకు తన నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పాటు చేశాం" అని ముఖ్యమంత్రి రేఖా గుప్తా పేర్కొన్నారు.



ఇందులో అశీష్ సూద్, పర్వేశ్ వర్మ, కపిల్ మిశ్రా వంటి సీనియర్ మంత్రులు కూడా ఉన్నారని చెప్పారు. ఈ పథకం కింద పేర్ల నమోదు కోసం ప్రత్యేకంగా వెబ్ పోర్టల్ను అందుబాటులోకి తెస్తామన్నారు. ఢిల్లీ మహిళలకు ఆర్థిక సాయం పథకం ఆమోదం పొందిన విషయాన్ని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా వెల్లడించారు.

ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం అందజేస్తామని భాజపా ప్రచారం చేసింది. ఆమ్మ్ పార్టీ నెలకు రూ.2100 ఇస్తామని చెప్పగా.. భాజపా మాత్రం మరో నాలుగు వందలు పెంచింది. దీంతోపాటు పలు వ్యూహాలతో ముందుకెళ్లిన కాషాయ పార్టీ.. 70 అసెంబ్లీ స్థానాలకు గాను 48చోట్ల విజయం సాధించి అధికారం చేపట్టిన సంగతి తెలిసిందే.

# నావికా దళంలో దూసుకెళ్తున్న మహిళలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లెఫ్టినెంట్ కమాండర్ దిల్నా, లెఫ్టినెంట్ కమాండర్ ఎ.రూప సాగిస్తున్న సముద్రయానంపై భారత నేవీ వీడియో విడుదల చేసింది. 'నావికా సాగర పరిక్రమ-2' పేరిట 'ఐఎన్ఎస్వి తరణి'లో ఇద్దరు అధికారిణులు సముద్ర యాత్ర చేపట్టారు. వీరికి సంబంధించిన వీడియోను నేవీ అధికారులు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేస్తూ.. మహిళల ధైర్యాన్ని నిరూపిస్తూ వారు ముందుకుసాగిపోతున్నారని ప్రశంసించారు.

"లెఫ్టినెంట్ కమాండర్ దిల్నా.. లెఫ్టినెంట్ కమాండర్ రూప 2024 అక్టోబర్‌లో 'ఐఎన్ఎస్వీ తరణి'లో తమ యాత్రను ప్రారంభించారు. సముద్రంలోని ఆటుపోట్ల పరీక్షను తట్టుకొని, తుఫానుల గుండా ప్రయాణిస్తున్నారు. తమ ధైర్యానికి పరిమితులు లేవని ప్రపంచంతో పాటు మహాసముద్రాలకు కూడా తెలియజేస్తున్నారు. అటువంటి స్త్రీలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు" అని భారత నేవీ



పేర్కొంది. చరిత్రలో వారు వేస్తున్న ముద్ర వేలాది మంది మహిళలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని అధికారులు విశ్వాసం వ్యక్తంచేశారు.

**భారత్‌పై కుమ్మక్కై..**

# చైనా-పాక్ కుట్ర సంబంధాలపై ఆర్మీ చీఫ్



చైనా, పాకిస్థాన్‌ను ఉద్దేశించి ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ రెండింటి మధ్య ఉన్న కుట్ర పూరిత సంబంధాలను భారత్ తప్పక అంగీకరించాలన్నారు. ఈమేరకు ఒక జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. "వర్చువల్ డొమైన్‌లో ఆ రెండు దేశాల మధ్య బంధం వందశాతంగా ఉంది. భౌతికంగా పరిశీలిస్తే.. చైనాలో తయారైన మిలిటరీ ఉత్పత్తులను పాక్ వినియోగిస్తోంది. రెండువైపుల నుంచి యుద్ధ ముప్పు ఉందనేది వాస్తవం. అలాగే వేసవి సమీపిస్తున్నకొద్దీ జమ్మూకశ్మీర్‌లో చొరబాట్లు పెరిగే అవకాశం ఉంది. సరిహద్దుల వెంబడి చొరబాట్లు తగ్గే సూచనలు కనిపించడం లేదు. ఉగ్రవాదుల కదలికలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది" అని ద్వివేది వెల్లడించారు.

ఇక, ఉగ్రవాద కట్టడికి భారత సైన్యం గట్టి చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈవిషయంలో గణనీయమైన పురోగతి సాధించినట్లు తెలిపారు. 2018 నుంచి ఉగ్రవాద ఘటనల సంఖ్య 83 శాతం తగ్గాయన్నారు. కేవలం 45 మంది మాత్రమే ఉగ్ర కార్యకలాపాల వైపు ఆకర్షితులయ్యారని చెప్పారు. సైన్యం చర్యలతో పర్యటకం పెరిగిందన్నారు.

**ఒక హత్య చేసేందుకు మహిళలకు రక్షణ కల్పించండి..**

# రాష్ట్రపతికి ఎన్సీపీ నేత వింత విజ్ఞప్తి



ఢిల్లీ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్) మహిళా విభాగం అధ్యక్షురాలు రోహిణి ఏక్నాథ్రావు ఖడ్సే రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఓ అనూహ్యమైన అభ్యర్థన చేశారు. మహిళలపై పెరుగుతున్న నేరాల అణచివేతకు ఎలాంటి శిక్షా పడకుండా ఒక హత్యకు మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ మేరకు రాష్ట్రపతికి రాసిన లేఖలో అందుకు గల కారణాలను పేర్కొన్నారు.

"ముందుగా మీకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. బుద్ధుడు, మహాత్మా గాంధీ వంటి వాళ్లు నడయాడిన దేశం మనది. శాంతికి, అహింసకు నిలయం. అలాంటి దేశంలో మహిళలకు రక్షణ కరవైంది. మహిళలపై హింసా ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. రెండ్రోజుల క్రితం ముంబయిలో 12 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. ఆమె పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించండి. అందుకే మానవమృగాల్లో ఉన్న ఇటువంటి దుర్మార్గమైన ఆలోచనా విధానాన్ని అంతమొందించేందుకు మాకు అనుమతినివ్వండి అని లేఖలో కోరారు. ఇటీవల విడుదలైన ఓ సర్వే మన దేశంలోని మహిళలకు రక్షణ లేదని చెబుతోంది. ఆసియాలోనే మన దేశం అసురక్షిత దేశంగా పేర్కొంది. మహిళల కిడ్నాప్లు, మహిళల అదృశ్యం కేసులు, గృహ హింస వంటి తీవ్రమైన ఘోరాలు మహిళలపై జరుగుతున్నాయి. కాబట్టి మేం చేసే ఒక్క తప్పును క్షమించాలని మహిళ తరపున కోరుతున్నా" అని రోహిణి ఖడ్సే తన లేఖలో ప్రస్తావించారు. దేశాన్ని రక్షించుకునేందుకు మహారాణి తారా రాణి, పుణ్య శ్లోక అహల్యా దేవి హొల్కర్ వంటి వారు కత్తి బయటకు తీశారని, కాబట్టి మెరుగైన సమాజం కోసం తమ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని రోహిణి ఖడ్సే కోరారు.



# కర్ణాటకలో దారుణం

**- ఇజ్రాయెల్ టూరిస్ట్‌పై గ్యాంగ్ రేప్**
**- మరో మహిళను కూడా!**

ఇజ్రాయెల్‌కు చెందిన 27 ఏళ్ల యువతితో పాటు ఆమెతో ఉన్న హోమ్‌స్టే యజమానిపై ముగ్గురు దుండగులు సామూహిక అత్యాచారం చేశారు. వారితో పాటు వచ్చిన మరో ముగ్గురు పర్యటకులను కాలువలోకి నెట్టేశారు. అందులో ఒకరు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటికే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు మూడో వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ ఘటన కర్ణాటకలోని కొప్పళ జిల్లా గంగావతిలో జరిగింది.

ఫిర్యాదులో హోం స్టే ఆపరేటర్? తెలిపిన వివరాల ప్రకారం- ఇజ్రాయెల్ యువతి, అమెరికాకు చెందిన డేనియల్, నాసిక్‌కు చెందిన పంకజ్, ఒడిశాకు చెందిన డిబాస్ ఆనెగుందిలోని అంబికా నాయక్ హోంస్టేలో బసచేశారు. గురువారం రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో వీరంతా సణాపుర చెరువు సమీపంలోని రంగాపుర గంగమ్మ గుడివద్ద సంగీత కార్యక్రమం నిర్వహించారు. ఆ సమయంలో ముగ్గురు దుండగులు మోటార్ సైకిల్‌పై వచ్చి పెట్రోల్ ఎక్కడ దొరుకుతుందని హోం స్టే ఆపరేటర్‌ను అడిగారు. దగ్గర్లో ఎక్కడా పెట్రోల్ పంప్ లేదని ఆమె సమాధానం చెప్పింది. సనాపుర్? నుంచి తెచ్చుకోవచ్చని తెలిపింది. అనంతరం నిందితులు ఆమెను రూ.100 అడిగారు.

వారెవరరో హోం స్టే ఆపరేటర్‌కు తెలియనందున తన వద్ద డబ్బులు లేవని చెప్పింది. అయినా వినని దండుగులు డబ్బులు ఇవ్వమని పట్టుబట్టారు. ఇంతలో ఒడిశాకు చెందిన టూరిస్ట్ నిందితులకు రూ.20 ఇచ్చాడు. ఆ తర్వాత కూడా నిందితులు టూరిస్టులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం రాళ్లతో తల పగులగొడతామని బెదిరించారు.

డబ్బులు ఇవ్వడానికి టూరిస్ట్ బృందం నిరాకరించేసరికి, కన్నడ-తెలుగు మాట్లాడే ఓ నిందితుడు దుర్భాషలాడాడు. అనంతరం హోం స్టే ఆపరేటర్, ఇజ్రాయెలీ టూరిస్ట్‌పై నిందితులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ముగ్గురు పురుష టూరిస్ట్‌లను కాలువలోకి తోసేశారు. ఘటన జరిగిన తర్వాత నిందితులు మోటార్ సైకిల్‌పై పరారయ్యారు.

### తీవ్రంగా కొట్టి అత్యాచారం!

తనను ఒక నిందితుడు పక్కకు లాగి, దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడని ఎఫ్ఐఆర్‌లో బాధితురాలు హోం స్టే ఆపరేటర్ పేర్కొంది. మరో ఇద్దరు అత్యాచారం చేశారని చెప్పింది. అంతేకాకుండా తన బ్యాగు, రెండు మొబైల్ ఫోన్‌లు, రూ.9500 నగదు దొంగిలించారని తెలిపింది. ఇజ్రాయెలీ టూరిస్ట్‌పై కూడా అలాగే అత్యాచారానికి పాల్పడినట్లు చెప్పింది.

డాగ్ స్క్వాడ్ సహా ఫోరెన్సిక్ నిపుణులు ఘటనా స్థలాన్ని పరిశీలించాయి. అక్కడ ఓ బైక్, హ్యాండ్ బ్యాగ్, కెమెరా, పవర్‌బ్యాంక్, పెన్, విరిగిన గిటార్, గ్లోవ్స్, సిగరెట్స్, రక్తంతో తడిచిన వస్త్రాలు దొరికినట్లు పోలీసులు తెలిపారు.

### నిందితుల కోసం గాలింపు!

కాలువలో పడిన పంకజ్, డేనియల్ ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారు. కానీ డిబాస్ నీటి ఉద్ధృతికి గల్లంతయ్యారు. అక్కడి నుంచి ఎలాగోలా తప్పించుకున్న ఓ మహిళ హోమ్‌స్టేకు చేరుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడ్డవారిని గంగావతి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గల్లంతైన వ్యక్తి కోసం శుక్రవారం గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం గల్లంతైన బిబాష్ మృతదేహం లభ్యమైంది.

### ఇద్దరు నిందితులు అరెస్ట్

నిందితులను పట్టుకునేందుకు ఆరు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటికే ఇద్దరిని రెస్ట్ చేసినట్ను తెలిపారు. నిందితులను మల్లేశ్, చేతన్ సాయిగా గుర్తించారు. 21 సంవత్సరాల వయస్సు గల ఇద్దరూ గంగావతి పట్టణంలోని సాయి నగరానికి చెందినవారని, మేస్త్రీలుగా పనిచేస్తున్నారని పోలీసులు వెల్లడించారు.

# సుంకాలు తగ్గించడానికి భారత్ ఓకే

## - యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

అమెరికాపై సుంకాల తగ్గింపునకు భారత్ అంగీకరించిందని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. భారత్ అత్యధికంగా సుంకాలు వసూలు చేస్తోందని.. ఆ దేశంలో ఏవీ విక్రయించడానికి వీల్లేనంత భారంగా అవి ఉన్నాయన్నారు. ఈ అంశాన్ని లేవనెత్తడం.. భారత్ చర్యలను తాము బహిరంగ పరచడం వల్ల సుంకాలను తగ్గించడానికి ఆ దేశం అంగీకరించిందని తెలిపారు. వైట్ హౌస్‌లో జరిగిన సమావేశంలో అమెరికా అధ్యక్షుడు మరోసారి సుంకాల అంశాన్ని ప్రస్తావించారు. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా త్వరలో భారత్‌లో అడుగుపెట్టనుంది. ప్రస్తుతం భారత్ కార్ల దిగుమతిపై 110శాతం సుంకాలు విధిస్తోంది. ఈ విషయంపై ఎలాన్ మస్క్ ఇప్పటికే పలుమార్లు భారత్‌పై బహిరంగానే విమర్శలు చేశాడు. ప్రపంచంలోనే కార్లపై అత్యధిక సుంకాలు విధించే దేశంగా అభివర్ణించాడు. తన సంస్థను సుంకాలు లేకుండా భారత్‌లో ప్రవేశపెట్టడానికి మస్క్ అనేక ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. ఈక్రమంలోనే అమెరికా నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలను పూర్తిగా తొలగించేలా ఆ దేశంతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. అయితే భారత్ మాత్రం తక్షణమే సుంకాలను పూర్తిగా తొలగించే విషయంలో ఆచితూచి స్పందిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్



వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

***రష్యావి వద్దు.. భారత్ మా ఆయుధాలు కొనాలి..***

భారత్ ఆయుధాల కోసం రష్యాపై ఆధారపడడాన్ని మానుకోవాలని యూఎస్ వాణిజ్యమంత్రి హొవార్డ్ లుట్నిక్ అన్నారు. అప్పుడే భారత్, అమెరికా సంబంధాలు బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయంగా అధునాతన అమెరికన్ రక్షణ వ్యవస్థలను అందించడానికి తమ దేశం సిద్ధంగా ఉందన్నారు. యూఎస్ డాలర్‌ను భర్తీ చేయడానికి కొత్త కరెన్సీ కోసం బ్రిక్స్ యత్నిస్తే ఇరుదేశాల సంబంధాలు దెబ్బతింటాయని వ్యాఖ్యానించారు. ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలు న్యాయంగా ఉండాలని తాము కోరుకుంటున్నట్టు వెల్లడించారు. అలాగే తమతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి అమెరికన్ దిగుమతులపై సుంకాలను తగ్గించాలని న్యూఢిల్లీని కోరారు.

భారత్, చైనా సహా పలు దేశాలపై భారీ సుంకాలు విధిస్తామని ట్రంప్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. భారత్‌ను అధిక సుంకాల దేశంగా అభివర్ణిస్తూ.. తమ వస్తువులపై భారీగా సుంకాలు విధిస్తోందని ఆరోపించారు. ఏప్రిల్ 2న భారత్ చైనాలపై విధించే సుంకాలు.. అమెరికా దశను మార్చనున్నాయని అన్నారు. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలపై భాతర విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. సుంకాలు, సుంకాలేతర అడ్డంకులను అధిగమించడానికి బహుళరంగ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ) కింద అమెరికాతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటామని పేర్కొంది.

# కాలిఫోర్నియా గవర్నర్ రేసులో కమలా హారిస్

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అప్పటి ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఓడిపోయిన విషయం తెలిసిందే. తాజాగా ఆమె కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈమేరకు పలు వార్తా పత్రికల కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల జరిగిన పలు కార్యక్రమాల్లో కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీకి సిద్ధమైనట్లు సూచనప్రాయంగా తెలిపారు. మరికొన్ని రోజుల్లో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం గావిన్ న్యూసమ్ కాలిఫోర్నియా గవర్నర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇక, ఆమె 2028 అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దశాబ్దాలుగా కాలిఫోర్నియా వాసులు డెమొక్రట్లకే మొగ్గుచూపుతున్నారు. దీంతో ఆమె ఈ ఎన్నికల్లో పోటీకి దిగితే.. తప్పక



విజయం సాధిస్తారని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై డెమొక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ పోటీ చేసి ఓడిపోయారు. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రాలను సొంతం చేసుకుంటూ ట్రంప్ 312 ఎలక్టోరల్ ఓట్లతో విజయం సాధించగా, హారిస్ 226 ఎలక్టోరల్ ఓట్లను కైవసం చేసుకున్నారు. ఓటమి అనంతరం హారిస్ మాట్లాడుతూ... కొన్నిసార్లు సానుకూల ఫలితాలకు సమయం పడుతుందని.. అంతేకాని గెలవలేమని కాదని పేర్కొన్నారు. స్వేచ్ఛ, న్యాయం, భవిష్యత్తు కోసం మళ్లీ నిలబడాల్సిన, నిమగ్నం కావాల్సిన సమయం ఇదేనని తన మద్దతుదారులకు పిలుపునిచ్చారు.

# మస్క్, రూబియోల వాగ్వాదం

## - ట్రంప్ కేబినెట్ భేటీలో ఘటన

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమక్షంలో నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో.. ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ప్రపంచ కుబేరుడు ఎలాన్



మస్క్‌లు గొడవ పడినట్లు తెలుస్తోంది. ఈమేరకు పలు వార్తా సంస్థలు కథనాలు వెల్లడిస్తున్నాయి. అమెరికాలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ శాఖను ట్రంప్ ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. ఈ శాఖ వృథా ఖర్చులను తగ్గించేందుకు, ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా భారీగా ఉద్యోగులను తొలగిస్తుంది. దీనిపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విమర్శలపై చర్చించేందుకు ట్రంప్ అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం జరిగింది. అందులో డోజ్ బాధ్యతలు నిర్వహిస్తున్న మస్క్, విదేశాంగ మంత్రి రూబియోలు సైతం పాల్గొన్నారు. ఆ సమయంలో మస్క్ మాట్లాడుతూ.. రూబియో ఎవరినీ ఉద్యోగాల నుంచి తొలగించలేదని, తానుమాత్రం పనిచేయని వారిని తొలగిస్తున్నానన్నారు. దీనిపై రూబియో మాట్లాడుతూ.. “ఇప్పటికే 1500మంది ఉద్యోగులు ముందే పదవీ విరమణ చేశారు. నేను తొలగించాలంటే వారిని మళ్లీ విధుల్లోకి తీసుకొని తొలగించాల్సి వస్తుంది” అని వ్యంగ్యంగా సమాధానమిచ్చినట్లు సమాచారం.

**స్పందించిన ట్రంప్..**

ఇక, ఈ కథనాలపై ఓవల్ ఆఫీసులో జరిగిన విలేకరుల సమావేశంలో ట్రంప్ స్పందించారు. ‘ఘర్షణలాంటిది ఏం లేదు. నేను అక్కడే ఉన్నా. మస్క్ రూబియోతో కలిసిపోయాడు. వారిద్దరూ అద్భుతంగా పని చేస్తున్నారు’ అని ట్రంప్ బదులిచ్చారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వ వ్యయాలను కట్టడి చేయడం కోసం డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీని ఏర్పాటుచేశారు. దీని పగ్గాలను మస్క్‌కు అప్పగించారు. ఇందులోభాగంగా వేలమంది ఫెడరల్, ఇతర ప్రభుత్వ ఉద్యోగులను తొలగించేందుకు మస్క్ సిఫార్సు చేస్తున్నారు. తాను సిబ్బందిని తగ్గించడంతోపాటు.. బాగా పని చేసేవారిని ఉన్నత స్థానాలకు తీసుకొస్తానని చెప్పారు. పలువురు నిపుణులు, డెమొక్రాట్లు మస్క్ చర్యలు సరైనవి కావని విమర్శలు గుప్పిస్తుండగా ట్రంప్ వాటిని ఖండిస్తూ వస్తున్నారు.

# ఆయనవి ద్వంద్వ ప్రమాణాలు

## - బందీల విడుదలపై ట్రంప్‌కు హమాస్ కౌంటర్

బందీల విడుదల వ్యవహారంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీరును హమాస్ తప్పుపట్టింది. ఆయన ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని ఆరోపించింది. తాము చర్చలకు సిద్ధంగా ఉన్నప్పటికీ తమపై ఒత్తిడి తెచ్చేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని హమాస్ ప్రతినిధి ముషిర్ అల్ మస్రీ వ్యాఖ్యానించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అమెరికా అధికారులు హమాస్‌తో నేరుగా చర్చలు జరుపుతున్నట్టు శ్వేతసౌధం ధ్రువీకరించినవేళ ముషిర్ అల్ మస్రీ ఈ వ్యాఖ్యలు చేశారు. “గాజాలో స్థిరత్వం సాధించేందుకే అమెరికాతో హమాస్ చర్చలు జరుపుతోంది. కానీ, గాజాలో కాల్పుల విరమణ అంశం ప్రమాదకరంగానే ఉంది. చర్చలకు సిద్ధంగా ఉన్నా కూడా మాపై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ సంధిని పొడిగించి గాజాకు అందాల్సిన కీలక సహాయాన్ని అడ్డుకునేందుకు ఇజ్రాయెల్ కుట్ర పన్నుతోంది. హమాస్ మాత్రం బందీల సమస్యను



పరిష్కరించాలనుకుంటోంది” అని పేర్కొన్నారు.

**ట్రంప్ తటస్థంగా ఉండాలి..**

“ఈ యుద్ధాన్ని ముగించడంతోపాటు బందీలను పూర్తిగా విడుదల చేయాలని భావిస్తున్నాం. పాలస్తీనియన్ ఖైదీలను విస్మరిస్తూ.. ఇజ్రాయెల్ బందీల విడుదలపై ట్రంప్ దృష్టి పెడుతున్నారు. అమెరికాతో చర్చలు జరిగినప్పుడల్లా హమాస్‌పై బెదిరింపులకు పాల్పడుతున్నారు. వారి డిమాండ్లను పాటించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని చెబుతున్నారు. అమెరికా పక్షపాతంగా వ్యవహరిస్తోంది. జోబైడెన్ పాలన మాదిరి కాకుండా ట్రంప్ తటస్థంగా ఉండాలని కోరుతున్నా. బెదిరింపుల ద్వారా ఎలాంటి ప్రయోజనం ఉండదు” అని ముషిర్ పేర్కొన్నారు.

కాగా.. తమ సంస్థ చెరలో ఉన్న మిగిలిన బందీలను విడుదల చేయకుంటే గాజాను మరింత నాశనం చేస్తానని హమాస్‌కు ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. తాను చెప్పినట్లు చేయకపోతే హమాస్క్‌కు చెందిన ఒక్క వ్యక్తి కూడా సురక్షితంగా ఉండడంటూ హెచ్చరించారు. ఆయన మాటలను హమాస్ పట్టించుకోలేదు. శాశ్వత కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పుడే మిగిలిన బందీలను విడుదల చేస్తామని వెల్లడించింది. అయితే.. అమెరికా అధికారులు హమాస్‌తో నేరుగా చర్చలు జరుపుతున్నట్లు ప్రకటించిన వేళలో హమాస్ మరోసారి ట్రంప్‌ను ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది.



# లలిత్ మోదీకి వనువాటు పౌరసత్వం

## ఏమిటి ఆ దేశం ప్రత్యేకత?

పసిఫిక్ ద్వీప దేశం వనువాటు గురించి ఇప్పుడంతా వెతుకుతున్నారు. సుమారు 80 ద్వీపాల సమూహమైన ఆ దేశ ప్రత్యేకతలను ఆరా తీస్తున్నారు. దీనంతటికి కారణం ఐపీఎల్ వ్యవస్థాపకుడు, మాజీ చైర్మన్ లలిత్ మోదీ ఆ దేశ పౌరసత్వం తీసుకోవడమే. ఐపీఎల్‌కు బాస్‌గా ఉన్న సమయంలో కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశాడని అతడిపై ఆరోపణలున్న సంగతి తెలిసిందే.

తన పాస్‌పోర్టును లండన్‌లోని భారత హై కమిషన్ కార్యాలయంలో అప్పగిస్తానని ఇటీవల లలిత్ దరఖాస్తు చేసుకున్నాడు. దానికి ముందు సంపన్నులు తీసుకునే వనువాటు ‘గోల్డెన్ పాస్‌పోర్టు’ కార్యక్రమం కింద పౌరసత్వం పొందాడు. స్వదేశంలో దర్యాప్తును తప్పించుకునేందుకే దానిని తీసుకున్నాడని తెలుస్తోంది. ఆస్ట్రియన్ ఇమిగ్రెంట్ ఇన్వెస్ట్ కార్యాలయ అధిపతి జ్ఞాటా ఎర్లాచ్.. ఈ పౌరసత్వ ప్రయోజనాలను వెల్లడించారు. “స్థానికంగా, అంతర్జాతీయంగా వచ్చే ఆదాయంతో సంబంధం లేకుండా దేనిపైనా అక్కడ ఆదాయపన్ను ఉండదు. దీర్ఘకాలిక లాభాలపై పన్ను కూడా ఉండదు. ముఖ్యంగా స్టాక్స్, రియల్ ఎస్టేట్ వంటి వ్యాపారాలు చేసేవారికి ప్రయోజనకరం. ఆ దేశంలో వారసత్వ లేక కార్పొరేట్ పన్ను లేదు. వనువాటులో వ్యాపార సంస్థను రిజిస్టర్ చేసుకొని.. దేశం బయటి నుంచి ఆదాయాన్ని పొందినా, ఎలాంటి ఇబ్బందీ ఉండదు. అలాగే గిఫ్ట్ ఎస్టేట్ ట్యాక్స్‌లు లేవు. అంతేగాకుండా ఆ దేశం క్రిప్టో హబ్‌గా వృద్ధి చెందుతోంది. ఇంకా చెప్పాలంటే 2024లో విడుదలైన హ్యాపీ ప్లానెట్ ఇండెక్స్‌లో వనువాటు తొలిస్థానంలో నిలిచింది” అని తెలిపారు.

# నేడే ఛాంపియన్స్ ఫైనల్ పోరు

## - న్యూజిల్యాండ్ లెక్కసరిచేసేందుకు టీమిండియా సిద్ధం

ఛాంపియన్స్ ట్రోఫీ ముగింపునకు చేరుకుంది. టీమిండియా, న్యూజిలాండ్ మధ్య నేడు జరగనున్న ఫైనల్ పోరులో విజేత ఎవరో తేలనుంది. టోర్నీలో ఆడిన నాలుగు మ్యాచుల్లోనూ విజయాలు సాధించి భారత్ ఫైనల్ చేరుకుంది. మరోవైపు 50 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించి న్యూజిలాండ్ ఫైనల్ పోరుకు సిద్ధమైంది.

ఇంతకు ముందు గ్రూప్ దశలో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 44 పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లకు 249 పరుగులు చేసింది. తర్వాత ఛేదనకు దిగిన న్యూజిలాండ్ 45.3 ఓవర్లలో 205 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం సెమీస్‌లో 49.3 ఓవర్లకు 264 పరుగులకు ఆస్ట్రేలియా ఆలౌటైంది. టీమిండియా 48.1 ఓవర్లకు 6 వికెట్లు నష్టపోయి 267 పరుగులు చేసి ఆసీస్ మీద విజయం సాధించి... ఫైనల్‌కు దూసుకుపోయింది.



### టీమిండియా కొత్త వ్యూహం

భారత్ గ్రూప్ దశలో కివీస్‌పై విభిన్నమైన బౌలింగ్ ప్లాన్‌తో బరిలోకి దిగి విజయం సాధించింది. తొలి రెండు మ్యాచుల్లో ముగ్గురు పేసర్లు, ముగ్గురు స్పిన్నర్లతో ప్రత్యర్థి మీద బౌలింగ్ అటాక్ చేసింది. న్యూజిలాండ్, సెమీస్ (ఆస్ట్రేలియాతో) మ్యాచుల్లో ఇద్దరు పేసర్లు, నలుగురు స్పిన్నర్లతో వ్యూహరచన మార్చింది. కివీస్ మ్యాచ్‌కు ముందు వరకు క్రికెట్ విశ్లేషకులు ఈ నిర్ణయంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే తమ ప్లానింగ్ పక్కా హిట్ అని నమ్మిన రోహిత్ అండ్ టీమ్.. రెండు మ్యాచుల్లోనూ అదే ఆచరణలో పెట్టి అదరగొట్టింది. ఇప్పుడు ఫైనల్ మ్యాచ్‌లోనూ నలుగురు స్పిన్నర్ల వ్యూహమే అనుసరించనుంది.

### భారత్ దారిలో కివీస్?

ఫైనల్ మ్యాచ్ లో కివీస్ కూడా ఆసీస్ మాదిరే భారత్ వ్యూహాన్ని అనుసరిస్తుందా? అనే చర్చ జరుగుతోంది. తుది పోరు కోసం న్యూజిలాండ్ కూడా నలుగురు స్పిన్నర్లను ఆడించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం జట్టులో ఫుల్ టైమ్ స్పిన్నర్లుగా శాంట్నర్, బ్రేస్‌వెల్ మాత్రమే ఉన్నారు. రచిన్ రవీంద్ర, గ్లెన్ ఫిలిప్స్ ఉన్నా వాళ్లు పార్ట్ టైమర్లు మాత్రమే. ఈ నేపథ్యంలో మార్క్ చాప్‌మన్‌ను తీసుకునే అవకాశం ఉంది. ఇదే జరిగితే భారత్‌కు కాస్త ఇబ్బందులు తప్పవు. ఎందుకంటే ఇటీవల కాలంలో మన బ్యాటర్లు స్పిన్ విషయంలో ఇబ్బంది పడుతున్నారు. అయితే పిచ్ బట్టి తుది నిర్ణయం ఉంటుంది.

### 'పేస్' చేయగలమా!

గాయం తర్వాత టీంలోకి వచ్చిన షమీ ఇంకా పూర్తి రిథమ్‌లో కనిపించడం లేదు. ఇప్పటికీ మైదానంలో అప్పుడప్పుడు కాస్త ఇబ్బందిగానే కదులుతున్నాడు. టోర్నీలో ఇప్పటివరకు 8 వికెట్లు తీసినా తన స్థాయి బౌలింగ్ ప్రదర్శన ఇంకా రాలేదు. హార్దిక్ పాండ్య ఒక మ్యాచులోనే తన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. దానికితోడు వరుసగా చిన్నపాటి గాయాలపాలవుతున్నాడు. నలుగురు స్పిన్నర్ల కాంబినేషన్‌లో వెళ్లాల్సి వస్తే ఈ ఇద్దరూ పేస్ భారాన్ని మోయాలి. అంటే ఇద్దరూ తమ బెస్ట్ బయటకు తీసుకురావాలి. తిప్పితేనే తిప్పలు తప్పేది! న్యూజిలాండ్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో స్పిన్నర్లు బ్యాటర్లను ముప్పు తిప్పలు పెట్టారు. వరుణ్ చక్రవర్తి 5 వికెట్ల పీట్ కూడా సాధించాడు. కానీ సెమీస్‌లో స్పిన్నర్లు ఆ స్థాయిలో రాణించలేదు. పిచ్ సహకారం కూడా ఓ కారణమైనా.. ప్రభావం అయితే పెద్దగా కనిపించలేదు. ఫైనల్‌లో టీమిండియా గెలవాలంటే స్పిన్నర్లు మరోసారి మాయ చేయక తప్పదు. మంచి ఫామ్‌లో కనిపిస్తున్న కివీస్ సెంచరీ వీరులు రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్స్‌ను వేగంగా చుట్టేయాలి. లేదంటే వాళ్ల బ్యాటింగ్ బీభత్సం రెండో సెమీస్‌లో ఇప్పటికే మనం చూశాం కూడా. రో-కో ఏం చేస్తారు? రోహిత్ శర్మ రిథమ్‌లోనే కనిపిస్తున్నాడు కానీ ఓ మోస్తారు ఇన్నింగ్స్ కూడా అతని నుంచి రావడం లేదు. టోర్నీలో నాలుగు మ్యాచుల్లో అతని హయ్యెస్ట్ స్కోరు 41 అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. బాకీ పడ్డ ఆ భారీ ఇన్నింగ్స్ ఫైనల్ అయితే టీమిండియాకు కప్ గ్యారెంటీ. అలాగే ఈ టోర్నీ తర్వాత వన్డేలకు రిటైర్‌మెంట్ ఇస్తాడనే వార్తలు వినవస్తున్న వేళ ఘనమైన ముగింపు రావాలి అని ఇండియన్ క్రికెట్ ఫ్యాన్స్ కోరిక. ఇక విరాట్ ఫామ్‌లోకి వచ్చేశాడు. పిచ్ల ప్రభావమో ఏమో.. మునపటి వేగం కనిపించడం లేదు. మోటివేషన్ బలంగా ఉంటే విరాట్ విశ్వరూపం మనం చూడొచ్చు అని గత అనుభవాలు చెబుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కి మించిన మోటివేషన్ ఏముంటుంది. కాబట్టి కోహ్లి నుంచి ఆ ఫాస్ట్ ఇన్నింగ్స్ ఇదే అవ్వాలి. ఇక శుభ్మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్ బ్యాటింగ్‌లో మంచి టచ్‌లో ఉన్నారు. 2000లో కెన్యా వేదికగా నిర్వహించిన చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియాను కివీస్ ఓడించి ట్రోఫీని కైవసం చేసుకుంది. మళ్లీ 25 సంవత్సరాల తర్వాత చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఇరు జట్లు తలపడుతున్నాయి. ఆ ప్రతీకారం ఎలానూ ఉంటుం ది. కాబట్టి ఈ ఫైనల్ చాలా లెక్కలు తేల్చాల్సి ఉంది.

## టీమిండియా వీరిద్దరితో జాగ్రత్తగా ఉండాలి: దినేష్ కార్తిక్



ఆసక్తికరంగా సాగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ సమరం తుది అంకానికి చేరింది. నేడు ఫైనల్ మ్యాచ్ జరగనుంది. దుబాయ్ వేదికగా జరిగే ఈ హైవోల్టేజీ మ్యాచ్‌లో భారత్, న్యూజిలాండ్ తలపడనున్నాయి. వరుసగా మూడోసారి ఫైనల్కు చేరిన టీమిండియా ఈసారి ఎలాగైనా టైటిల్‌ను దక్కించుకోవాలనే పట్టుదలతో ఉంది. మరోవైపు, న్యూజిలాండ్ జట్టు స్టార్ ఆటగాళ్లతో బలంగా కనిపిస్తోంది. దీంతో మ్యాచ్ హెూరాహెూరీగా సాగడం ఖాయం! ఈ నేపథ్యంలో టీమిండియాకు భారత మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తిక్ కీలక సూచన చేశాడు. కివీస్ జట్టులోని కేన్ విలియమ్సన్, మిచెల్ శాంట్నర్లతో భారత్ జాగ్రత్తగా ఉండాలన్నాడు. టోర్నీలో ఇప్పటివరకు టీమిండియా ఆధిపత్యాన్ని కొనసాగించిందని, అయితే న్యూజిలాండ్ టాప్ ఆర్డర్ను.. ముఖ్యంగా విలియమ్సన్ను తక్కువ అంచనా వేయవద్దని హెచ్చరించాడు. స్పిన్‌కు అనుకూలించే దుబాయ్ పిచ్పై శాంట్నర్ ప్రభావం చూపిస్తాడని, అతని బౌలింగ్‌లో భారత బ్యాటర్లు జాగ్రత్తగా ఆడాలని డీకే సూచించాడు. 'నేను కేన్ విలియమ్సన్ విషయంలో ఆందోళన చెందుతున్నా. ఎందుకంటే అతను క్రీజులో పాతుకుపోయి మిడిల్ ఓవర్లలో చక్కగా బ్యాటింగ్ చేయగలడు. శాంట్నర్ నుంచి కూడా ముప్పు పొంచి ఉంది. దుబాయ్ పిచ్లు స్పిన్‌కు అనుకూలిస్తాయి. శాంట్నర్ తన స్పిన్‌తో బ్యాటర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వడు. బ్యాటర్లను చాలా తెలివిగా బోల్తా కొట్టిస్తాడు. శాంట్నర్ మంచి కెప్టెన్ కూడా. విలియమ్సన్, టామ్ లేథమ్ వంటి కొంతమంది ప్లేయర్లపై నమ్మకం ఉంచాడు. న్యూజిలాండ్ టీమ్ బాగుంది. ఈ టోర్నమెంట్‌లో ఉత్తమ జట్టు ఇదే. భారత్ గెలవాలంటే అత్యుత్తమ జట్టయిన న్యూజిలాండ్‌ను ఓడించాలి' అని దినేశ్ కార్తిక్ వివరించాడు. ఒత్తిడి అధికంగా ఉండే నాకౌట్ మ్యాచ్‌లో కివీస్‌కు మంచి రికార్డు ఉందని డీకే గుర్తుచేశాడు. ఇదే ఛాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్ దశలో న్యూజిలాండ్‌ను ఓడించడం భారత్‌కు కలిసొచ్చే అంశం.

## జడేజా భారత్ క్రికెట్‌కు ఎంతో కీలకం: గంభీర్

భారత ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసలు కురిపించాడు. జడేజాను తక్కువ అంచనా వేస్తున్నారని, కానీ అతను ప్రపంచంలోని బెస్ట్ ఆల్రౌండర్లలో ఒకడని కొనియడాడు. అయితే జడేజా విలువ భారత డ్రెస్సింగ్ రూమ్‌కు తెలుసని గంభీర్ పేర్కొన్నాడు. 'రవీంద్ర జడేజా గురించి మనం ఎప్పుడూ పెద్దగా మాట్లాడమని నేను అనుకుంటున్నాను. అతను మూడు ఫార్మాట్లలో భారత క్రికెట్‌కు ఎంతో సేవ చేశాడు. జడేజా భారత క్రికెట్‌కు ఎంతో కీలకం. బ్యాటర్, బౌలర్ మాత్రమే కాదు ఫీల్డర్ గానూ అదరగొడుతున్నాడు. ప్రస్తుతం ప్రపంచంలోని టాప్ ఆల్ రౌండర్ల జడేజా ఒకడు. అతని విలువ డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న మాకు తెలుసు. జడేజా డ్రెస్సింగ్ రూమ్‌లో ఉండటం ఎంత ముఖ్యమో మాకు తెలుసు' అని గంభీర్ వివరించాడు. ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీలో జడేజా అదరగొడుతున్నాడు. మిడిల్ ఓవర్లలో అతను కీలకంగా మారుతున్నాడు. ఎక్కువగా వికెట్లు పడగొట్టకున్నా పరుగులు కట్టడి చేస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లో 4.78 ఎకానమీతో నాలుగు వికెట్లు పడగొట్టాడు.



### అవన్నీ పట్టించుకోం

ఆల్రౌండర్ అక్షర్ పటేల్‌ను గత కొన్ని మ్యాచ్‌లుగా ఐదో స్థానంలో ఆడిస్తు న్నారు. అతను కీలకమైన పరుగులు చేస్తూ వచ్చిన అవకాశాలను సద్విని యోగం చేసుకుంటున్నాడు. అక్షర్ను ఐదో స్థానంలో పంపడాన్ని కొంతమంది మాజీలు తప్పుబడుతున్నారు. దీనిపై గంభీర్ స్పందించాడు. 'ఎవరేం చెప్పినా మేం పట్టించుకోమని ఇంతకు ముందే సమాధానమిచ్చాము. అక్షర్ పటేల్ నాణ్యమైన ఆటగాడని నేను భావిస్తున్నాను. క్రికెట్ అంటే ఇలాగే ఆడాలి. ఈ విధంగానే ముందుకు వెళ్తాం.అక్షర్‌లో ఉన్న సత్తా మాకు తెలుసు. అతడిని ఐదో స్థానంలోనే కొనసాగిస్తాం. తద్వారా అతడు మరింత రాణిస్తాడు' అని గంభీర్ పేర్కొన్నాడు. కేఎల్ రాహుల్‌ను ఆరో స్థానంలో పంపడంపై కూడా భారత కోచ్ మాట్లాడాడు. ఏ స్థానంలో ఆడుతున్నామనేది ముఖ్యం కాదని, ఏ మేరకు ప్రభావం చూపతున్నామనేది ముఖ్యమని తెలిపాడు.తుది జట్టులో ఉండటం గు రించి మాత్రమే ఆలోచించాలని, జట్టు అవసరాలకు తగ్గట్టుగా నడుచు కోవాలి. కేఎల్ రాహుల్ ఆ పనిని చాలా సంతోషంగా చేస్తున్నాడు' అని గౌతీ అన్నాడు.

ఐసీసీ ఫైనల్స్..

## సెంచరీ బాదిన ఏకైక భారత బ్యాటర్ ఎవరంటే?

అంచనాలకు తగ్గట్టుగా ఈ సారి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 హోరాహోరీగా సాగుతోంది. కొన్ని జట్లు పేలవ ప్రదర్శన చేసిన ఆటగాళ్లు మాత్రం అదరగొడుతున్నారు. ఈ ఎడిషన్లో ఇప్పటివరకు ఏకంగా 14 సెంచరీలు నమోదయ్యాయి. ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో ఒక సీజన్‌లో ఇదే అత్యధికం. విల్ యంగ్, టామ్ లేథమ్, తౌహిద్ హృదోయ్, శుభమన్ గిల్, రికెల్టన్, బెన్ డకెట్, జోష్ ఇంగ్లిస్, విరాట్ కోహ్లి, రచిన్ రవీంద్ర, ఇబ్రహీం జద్రాన్, జో రూట్, కేన్ విలియమ్సన్, డేవిడ్ మిల్లర్ సెంచరీలు బాదారు. న్యూజిలాండ్ ఆటగాడు రచిన్ రవీంద్ర రెండు శతకాలు సాధించాడు. నేడు భారత్-న్యూజిలాండ్ మధ్య జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్‌లోనూ శతకాలు నమోదయ్యే ఛాన్స్ ఉంది. సూపర్ ఫామ్‌లో ఉన్న విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, శుభమన్ గిల్ సెంచరీ చేసే ఛాన్స్ ఉంది. న్యూజిలాండ్ బ్యాటర్లు కేన్ విలియమ్సన్, రచిన్ రవీంద్ర మరోసారి శతక్కొట్టే అవకాశాలున్నాయి. మరో ఆసక్తికర విషయం ఏంటంటే ఐసీసీ టోర్నమెంట్ ఫైనల్స్‌లో టీమిండియా తరఫున ఒక్కడే సెంచరీ బాదాడు. ఆ ఒకే ఒక్కడు ఎవరంటే మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ. భారత్ తరఫున దాదా మినహా ఎవరూ ఐసీసీ టోర్నీల్లో మూడంకెల స్కోరు అందుకోలేదు.

### దాదా ఎప్పుడు చేశాడంటే?

2000 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ నైరోబీ వేదికగా జరిగింది. ఈ టైటిల్ పోరులో భారత్ చివరి వరకు పోరాడి ఓడింది. కెప్టెన్ సౌరభ్ గంగూలీ (117, 130 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్స్‌లు) శతకం బాదాడు. ఐసీసీ టోర్నీల్లో భారత్ తరఫున నమోదైన ఏకైక సెంచరీ ఇదే. ఆ మ్యాచ్‌లో సచిన్ (69) కూడా రాణించడంతో భారత్ 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. క్రిస్ కెయిర్న్స్ (102) శతకానికితోడు క్రిస్ హారిస్ (46), నాథన్ ఆస్లే (37) పరుగులు చేయడంతో కివీస్ రెండు బంతులు మిగిలుండగానే విజయాన్ని అందుకుంది.

### ఆ అవార్డూ ఒక్కడికే

భారత్ ఇప్పటివరకు ఛాంపియన్స్ ట్రోఫీ ఐదుసార్లు ఫైనల్‌కు చేరింది. 2002లో భారత్, శ్రీలంక సంయుక్త విజేతలుగా నిలవగా.. 2013లో ఇంగ్లాండ్‌ను ఓడించి టీమిండియా ఛాంపియన్ అవతరించింది.

### ఐసీసీ టోర్నీ ఫైనల్‌లో భారత్ తరఫున అత్యధిక స్కోర్లు చేసిన బ్యాటర్లు

- *సౌరభ్ గంగూలీ - 117, 130 బంతుల్లో (న్యూజిలాండ్‌పై, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2000 ఫైనల్)*
- *గౌతమ్ గంభీర్ - 97, 122 బంతుల్లో (శ్రీలంకపై, 2011 వన్డే వరల్డ్ కప్ ఫైనల్)*
- *మహేంద్ర సింగ్ ధోనీ - 91, 79 బంతుల్లో (శ్రీలంకపై, 2011 వన్డే వరల్డ్ కప్ ఫైనల్)*
- *అజింక్య రహానె - 89, 129 బంతుల్లో (ఆస్ట్రేలియాపై, 2023 డబ్ల్యూటీసీ ఫైనల్, తొలి ఇన్నింగ్స్)*
- *వీరేంద్ర సెహ్వాగ్ - 82, 81 బంతుల్లో (ఆస్ట్రేలియాపై, 2003 వన్డే ప్రపంచ కప్ ఫైనల్*



## ఇంకా చాలా ఉంది..!

“అప్పుడే ఏమీ అయిపోలేదు.. చేయాల్సిన ప్రయాణం.. పోరాటం ఇంకా చాలా ఉంది” అంటోంది నటి సమంత. వెండి తెరపై 15వసంతాల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న ఆమె.. ఇక్కడి దాకా వేసిన ప్రతి అడుగులోనూ ఒక పాఠాన్ని.. దాని నుంచి ఓ పోరాటాన్ని అలవర్చుకున్నట్లు తెలిపింది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఎదురైన విజయాలు.. పరాజయాలు రెండూ పోరాట తత్వాన్నే నేర్పించాయంది. “ఓసారి ఆకాశమంత విజయం దక్కిందంటే చాలు.. చాలా మంది ఓ సంతృప్తితో విశ్రమిస్తుంటారు. కానీ, నేను దాన్ని ఓ సవాల్ తీసుకుంటా. దానికి మించిన విజయాన్ని సాధించాలన్న లక్ష్యంతో నటిగా అక్కడి నుంచి మరోకొత్త పోరాటాన్ని ప్రారంభిస్తా. అదే పరాజయం పలకరిస్తే దాన్నొక మచ్చగా భావిస్తా. ఒకరకంగా విజయం, పరాజయం ఈ రెండూ నేర్పిన పోరాటతత్వమే నా ఈ సుదీర్ఘ ప్రయాణానికి విజయసూత్రమని నమ్ముతా” అని చెప్పుకొచ్చింది సమంత.



## అతని ముద్దులోవున్న మ్యాజిక్ ఏంటో?

సుశాంత్, జాన్యా జోషి, విధి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ‘పింటూ కీ పప్పి. శివ హారే దర్శకుడు. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై విధి ఆచార్య దీనిని నిర్మించారు. మార్చి 21న విడుల కానుంది. తెలుగు, తమిళం, మలయాళంలో ‘కిస్ కిస్ కిస్సిక్’ పేరుతో సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం తాజాగా ‘కిస్ కిస్ కిస్సిక్ ట్రైలర్‌ను విడుదల చేసింది. సుశాంత్, జాన్యా జోషి యాక్టింగ్ ఆకట్టుకునేలా ఉంది. ఈ సినిమాలో కీలక పాత్రలో నటించారు కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య. హీరో ముద్దు పెట్టిన అమ్మాయిలందరికీ వేరే అబ్బాయిలతో పెళ్లి కావడం, తర్వాత అతడు ఏం చేశాడు? తాను ఎంతగానో ఇష్టపడిన అమ్మాయిని అతడు ముద్దు పెట్టుకున్నాడా? వంటి అంశాలతో ఈ సినిమా సిద్ధమైనట్లు ట్రైలర్ చూస్తే తెలుస్తోంది.

## ఇదొక.. సల్మాన్ సినిమా

సల్మాన్‌ఖాన్ కథానాయకుడిగా ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ ‘సికిందర్’. మూవీకి సంబంధించి ఫస్ట్‌లుక్, టీజర్ వచ్చినప్పటి నుంచి సామాజిక మాధ్యమాల వేదికగా పలు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. విజయ్ కథానాయకుడిగా నటించిన ‘సర్కార్’ మూవీకి రీమేక్ అని, ప్రశాంత్‌నీల్– ప్రభాస్ కాంబోలో వచ్చిన ‘సలార్’నుంచి స్ఫూర్తి పొంది సల్మాన్ బాడీ లాంగ్వేజ్‌కు సరిపోయేలా మార్పులు చేశారని మరికొన్ని వార్తలు వైరల్ అయ్యాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మురుగదాస్ ఈ వార్తలపై స్పష్టత ఇచ్చారు. ఇది పూర్తిగా కొత్త కథతో తీస్తున్న చిత్రమని స్పష్టం చేశారు.

“ఇది పూర్తిగా కొత్త కథ. సికిందర్‌కు సంబంధించి ప్రతి సీన్, ఫ్రేంను ప్రత్యేకంగా తీర్చిదిద్దాం. అలాగే సినిమా మేకింగ్‌లో కొన్ని ప్రమాణాలను పాటించాం. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించేలా మూవీని రూపొందించాం. ఇది ఏ చిత్రానికీ రీమేక్ కాదు. స్ఫూర్తి పొంది తీసిన మూవీ అంతకన్నా కాదు” అని అన్నారు. ఈ సినిమాకు కథ ఎంత ముఖ్యమో నేపథ్య సంగీతం కూడా అంతే కీలక పాత్ర పోషిస్తుందని మురుగదాస్ చెప్పారు. సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ అద్భుతమైన సంగీతం ఇచ్చారన్నారు. అది సన్నివేశాలను తెరపై మరింత ఎలివేట్ చేయడంతో పాటు, భావోద్వేగాల గాఢతను కూడా పెంచుతుందని తెలిపారు.



## రీ రిలీజ్‌లో వస్తున్న ‘ఢీ’

ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో రి–రిలీజ్‌ల హవా నడుస్తోంది. ఇటీవల ‘సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు’ ప్రేక్షకులను పలకరించింది. మంచు విష్ణు కథానాయకుడిగా నటించిన హిట్టు మూవీ ‘ఢీ’ కూడా మళ్లీ విడుదలకు సిద్ధమైంది. శ్రీనువైట్ల దర్శకత్వంలో విష్ణు, జెనీలియా జంటగా నటించిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ ‘ఢీ’. శ్రీహరి, జయప్రకాశ్ రెడ్డి, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషించారు. 2007లో వచ్చిన మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, మంచు విష్ణు కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ మూవీని మార్చి 28 రి–రిలీజ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ‘హుర్రే’ అంటూ విష్ణు పోస్టర్ను పంచుకున్నారు.

## ‘కోర్ట్’ నచ్చకపోతే.. హిట్-3 చూడకండి

“ఈ రోజుల్లో సినిమాల్లోకి దూరిపోయి.. అందులోని పాత్రల ఎమోషన్‌తో కనెక్టైపోయి.. వాటితోపాటు నవ్వి, ఏడ్చి.. ఆ చిత్ర ప్రపంచాల్లోకి తీసుకెళ్లే కథలు బాగా తగ్గిపోయాయి. కానీ, అలాంటి అనుభూతిని ‘కోర్ట్’తో పొందగలిగా. ఇప్పుడా అనుభూతినే ప్రేక్షకులు పొందాలన్నది నా తాపత్రయం. అందుకే ఈనెల 14న ‘దయచేసి థియేటర్‌కు వెళ్లండని అడుగుతున్నా. ఇది కచ్చితంగా తెలుగులో ఓ గొప్ప కోర్ట్ రూం డ్రామాగా నిలిచిపోతుంది” అన్నారు కథానాయకుడు, నిర్మాత నాని. నాని సమర్పణలో ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ‘కోర్ట్: స్టేట్ వర్సెస్ ఎ నోబడీ’. రామ్ జగదీశ్ తెరకెక్కించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. శివాజీ, సాయికుమార్, రోహిణి, హర్షవర్ధన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 14న థియేటర్లలోకి రానుంది. హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ వేడుకలో ట్రైలర్‌ను నాని విడుదల చేశారు. ‘కోర్టు..’ సినిమా మీ అంచనాల్ని అందు కోలేదనిపిస్తే మరో రెండు నెలల్లో విడుదల కానున్న నా ‘హిట్ 3’ని ఎవరూ చూడొద్దు. ఇంతకంటే బలంగా నేనేమీ చెప్పలేను’ అన్నారు నాని.



## టాలీవుడ్‌కు బాలీవుడ్ బ్యూటీ

తెలుగు చిత్రాల్లో నటించేందుకు వివిధ పరిశ్రమలకు చెందిన తారలు ఆసక్తి చూపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే బాలీవుడ్‌కు చెందిన దీపికా పదుకొణె,జాన్వీకపూర్, అనన్యపాండేవంటి తారలు ఇప్పటికే తెలుగు సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు. వీరి జాబితాలోకి ఇప్పుడు సోనాక్షిసిన్హా వచ్చి చేరారు. విభిన్నమైన చిత్రాలతో బీటౌన్‌లో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు సోనాక్షి సిన్హా. ఇటీవల ‘హీరామండి’తో అలరించిన ఆమె టాలీవుడ్ ఎంట్రీకి రంగంసిద్ధమైంది. సుధీర్‌బాబు హీరోగా నటిస్తోన్న ‘జటాధర’తో నటిగా ఆమె తెలుగులోకి అడుగుపెడుతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం శనివారం స్పెషల్ పోస్టర్ షేర్ చేసింది. ప్రస్తుతం ఇది సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా మూవీగా ఇది సిద్ధమవుతోంది. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్ బాబు ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమవుతోంది. ‘శాస్త్రీయ, పౌరాణిక అంశాల మేళవింపుతో ఈ కథను రాశారు. రెండు జానర్లకు చెందిన ప్రపంచాల్ని వెండితెరపై చూస్తున్నప్పుడు ప్రేక్షకులు ఓ సరికొత్త అనుభూతిని పొందుతారు’ అని గతంలో ఈ ప్రాజెక్టును ఉద్దేశించి సుధీర్‌బాబు చెప్పారు.

## అర్జున్.. సన్ ఆఫ్ వైజయంతి

నందమూరి కళ్యాణ్‌రామ్ లేటెస్ట్ చితం ఎన్‌కెఆర్ –21. దర్శకుడు ప్రదీప్ చిలుకూరి తెరకెక్కిస్తున్న పూర్తి యాక్షన్ థ్రిల్లర్ మూవీకి.. అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి టైటిల్‌ను మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. సినిమాలో లేడీ సూపర్ స్టార్ విజయశాంతి పవర్‌ఫుల్ లేడీ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుండటంతో.. మూవీపై భారీ అంచనాలే ఉన్నాయి. గతంలో లేడీ పోలీస్ ఆఫీసర్స్ పాత్రలతో ఆకట్టుకున్న విజయశాంతి.. చాలాకాలం తరువాత మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ పాత్ర చేస్తుండటంతో.. ఈసారి ఎలాంటి పర్ఫార్మెన్స్ ఇస్తారా? అన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఇక ఆమె కొడుకు అర్జున్ పాత్రలో కళ్యాణ్‌రామ్ నటిస్తున్నాడు. స్టైలిష్ లుక్‌తో, తన తల్లితో కలిసి పవర్‌ఫుల్ ఎంట్రీ ఇస్తున్నట్టు తాజాగా టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను మేకర్స్ తీర్చిదిద్దారు. సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సోహైల్‌ఖాన్ విలన్ పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తుంటే.. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు. చిత్రాన్ని త్వరలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.

